RNI No.TELTEL/2005/16755

ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ సంపుటి : 25 సంచిక : 149 శుక్రవారం, నవంబర్ 20, 2026 , పేజీలు - 12 వెల : 2/-

ఇండియన్ రోడ్ నెట్‌వర్క్ ప్రపంచంలోనే నంబర్‌వన్

- తెలంగాణను 3 రీజియన్లగా అభివృద్ధి: సీఎం రేవంత్‌రెడ్డిహైదరాబాద్ హైటెక్స్‌లో ఘనంగా ప్రారంభమైన 85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ సదస్సు
- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి 9 కీలక ప్రాజెక్టుల జాబితా సమర్పించిన కోమటిరెడ్డి
- వేదికపై ఆత్మీయ వ్యాఖ్యలతో నవ్వులు పూయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్‌లోని హైటెక్స్ వేదికగా 85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ వార్షిక సదస్సు కొనసాగుతోంది. ఈ ప్రారంభోత్సవ వేదికపై కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మధ్య ఆసక్తికరమైన, ఆత్మీయ వాతావరణం కనిపించింది. కార్యక్రమంలో భాగంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలంగాణ రహదారుల నెట్‌వర్క్ విస్తరణకు సంబంధించి కీలక ప్రాజెక్టుల జాబితాను కేంద్ర మంత్రికి సమర్పించారు. హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు, హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిని ఆరు వరుసలుగా విస్తరించడం, హైదరాబాద్–శ్రీశైలం 61 కిలోమీటర్ల ఎలివేటెడ్ కారిడార్‌తో పాటు మొత్తం 9

మిగతా 2లో...

భారత మాజీ ప్రధాని, ఉక్కు మహిళ దివంగత శ్రీమతి

ఇందిరా గాంధీ జయంతి



న్యూ ఢిల్లీ :భారత మాజీ ప్రధాని, ఉక్కు మహిళ దివంగత శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులోని ఆమె విగ్రహానికి టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ మంత్రులు దానం నాగేందర్, గీతారెడ్డి పాల్గొన్నారు.

మిగతా 2లో...

భారత ప్రజాస్వామ్యం 'పవిత్రమైనది'



న్యూ ఢిల్లీ :భారత ప్రజాస్వామ్యంపై నమ్మకం కోల్పోకుండా, ఎన్నికల్లో ఎదురయ్యే సవాళ్లను ధరిస్తూ పోరాటం కొనసాగిస్తామని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఎన్నికల వ్యవస్థలో లోపాలు ఉన్నా యంటూ ప్రతిపక్షాలు పోటీకి దూరమైతే ప్రజాస్వామ్యానికి ముగింపు పలికినట్లేనని చెప్పారు. రెండు రోజుల పర్యట నలో భాగంగా అమెరికాకు వెళ్లిన రాహుల్ గాంధీ, అమెరికాలోని చికాగో విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మేరకు

మిగతా 2లో...

సాగు బాగుతోనే సుభిక్షమైన తెలంగాణ

- ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి
- పలువురు ప్రముఖులకు ఇందిరా గాంధీ కృషి రత్న పురస్కారాల ప్రదానం..
- మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ హయాంలో వ్యవసాయాభివృద్ధిపై పుస్తకావిష్కరణ



హైదరాబాద్: సాగు బాగుంటేనే సుభిక్షమైన తెలంగాణ సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగు నీరు అందించాలనేదే తమ లక్ష్యమన్నారు. వ్యవసాయ రంగంలో బహుముఖ సేవలు అందించిన ప్రముఖులకు ఇందిరా గాంధీ కృషి రత్న పురస్కారా లను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తన నివాసంలో గురువారం అందజేశారు. వ్యవసాయ రంగానికి సేవలు అందించిన శాస్త్రవేత్తలు, పాత్రికేయు లు, రైతులను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ఈ అవార్డులకు ఎంపిక చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా డాక్టర్ ఎం.సుగుణాకర్ రెడ్డి, డాక్టర్

మిగతా 2లో...

నా పేరు వాడితే మైలేజ్.. అందుకే కొందరు నాపై విమర్శలు చేస్తున్నారు

- తెలంగాణ అగ్నిమాపక శాఖ, ఎస్‌పీఎఫ్ డీజీగా బాధ్యతలు చేపట్టిన వీసీ సజ్జనార్
- హైదరాబాద్ నానక్‌రామ్‌గూడలోని ప్రధాన కార్యాలయంలో బాధ్యతల స్వీకరణ
- ఆధారాలు లేకుండా మాట్లాడేవారు చట్టాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిక




హైదరాబాద్:సీనియర్ ఐపీఎస్ అధికారి వీసీ సజ్జనార్ గురువారం తెలంగాణ అగ్ని మాపక, విపత్తు స్పందన, అత్యవసర సేవల విభాగం డైరె క్టర్ జనరల్ (డీజీ)గా బాధ్యతలు స్వీకరించారు. దీనితో పాటు స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్పీఎఫ్) డీజీగా కూడా ఆయనకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. హైదరాబాద్

మిగతా 2లో...

మూడు ప్రాంతాల ప్రణాళికలే రాష్ట్రాభివృద్ధికి బ్లూప్రింట్

- విశాఖ, అమరావతి, తిరుపతి రీజియన్లపై సీఎం చంద్రబాబు సమీక్ష
- సైబరాబాద్ తరహాలో విశాఖ బే-టెక్ సిటీ అభివృద్ధి
- గ్లోబల్ సెమీకండక్టర్ డిజైన్ క్యాపిటల్‌గా తిరుపతి
- క్వాంటం టెక్నాలజీ కేంద్రంగా అమరావతి రాజధాని
- సూర్యలంక, గండికోట ప్రాంతాలకు టూరిజం మాస్టర్ ప్లాన్



అమరావతి:ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి కోసం ప్రభుత్వం రూపొందించిన విశాఖపట్నం, అమరావతి, తిరుపతి ఆర్థిక ప్రాంతాల (ఎకనామిక్ రీజియన్స్) ప్రణాళికలే రాష్ట్రాభివృద్ధికి అసలైన బ్లూప్రింట్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. క్యాంప్ కార్యాలయంలో ఈ మూడు ఆర్థిక ప్రాంతాల అభివృద్ధి బ్లూప్రింట్లపై సీఎం ఉన్నతస్థాయి

మిగతా 2లో...

హుస్నాబాద్‌ను మళ్లీ కరీంనగర్ జిల్లాలో కలపండి



సిద్దిపేట, నవంబర్19: హుస్నాబాద్‌ను మళ్లీ కరీంనగర్ జిల్లాలో కలపాలని సీఎం రేవంత్ రెడ్డికి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. గతంలో హుస్నాబాద్‌ను బలవంతంగా సిద్దిపేట జిల్లాలో కలిపారని పేర్కొన్నారు. గురువారం సిద్దిపేట పర్యటనకు వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి ఆయన ఈ అంశాన్ని తీసుకెళ్లారు. హుస్నాబాద్‌ను సిద్దిపేట జిల్లాలో బలవంతంగా కలిపారని విమర్శించారు. బలవంతపు పెళ్లి ఎక్కువ కాలం నిలువదని ఈ సందర్భంగా మంత్రి పొన్నం వ్యాఖ్యానించారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు సీఎం రేవంత్ రెడ్డి నిధులు కేటాయించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రంగనాయక సాగర్, కొండపోచమ్మ సాగర్ సమస్యలు పరిష్కరిస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు.

మిగతా 2లో...

రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదు.. రెన్యువల్ సీఎం



హైదరాబాద్, నవంబర్ 19: బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని ప్రజల ఆకాంక్ష అని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. (గురువారం) భూపాలపల్లి నియోజకవర్గం నుంచి కేటీఆర్ సమక్షంలో పలువురు నేతలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనపై కేసీఆర్ మాటలే నిజమవుతున్నాయన్నారు. ఓట్ల కోసం తామెప్పుడూ అబద్ధాలు చెప్పలేదన్నారు. కాంగ్రెస్‌ను వాళ్ల ఎమ్మెల్యేలే తిడుతున్నారని.. అవినీతి ప్రభుత్వమని వాళ్లే చెప్తున్నారని తెలిపారు. తెలం గాణ వచ్చినప్పుడు ఐదు మెడికల్ కాలేజీలు ఉండేవని.. కేసీఆర్ హయాంలో 32 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసినట్లు చెప్పుకొచ్చారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క యాక్టింగ్‌లో కమలహాసన్‌ను మించిపోయారంటూ మాజీ మంత్రి ఎద్దేవా చేశారు. ఆరు గ్యారంటీలు అమలు చేస్తానంటూ భట్టి విక్రమార్క అఫిడవిట్‌తో హనుమాన్ గుడిలో ప్రమాణం చేశారన్నారు. క్రెడిట్ కార్డు లాంటిది భద్రంగా పెట్టుకోవాలని.. వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామన్నారని గుర్తుచేశారు. మూడేళ్లు గడిచినా ఆరు గ్యారంటీలను అమలు చేయలేదని విమర్శించారు. రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదని.. రెన్యువల్ సీఎం అంటూ వ్యాఖ్యానించారు. ఢిల్లీ పార్టీకి కాంగ్రెస్, బీజేపీ బానిసలంటూ దుయ్యబట్టారు. 'ఢిల్లీ వాళ్లు రాగానే సీఎం గజగజ

మిగతా 2లో...

అర్హులైన పేదలకు సామాజిక భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

హైదరాబాద్, నవంబర్19:



రాష్ట్రంలో అర్హులైన పేదలకు సామాజిక భద్రత కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్య మని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణా భివృద్ధి శాఖ మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఫైలేరియా, ఎయిడ్స్, దయాలసిస్ బాధి తులకు కొత్తగా చేయూత పథకం కింద 11,275 మందికి పించన్లు మంజూరు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో అందుకు సంబంధించిన ఫైల్‌పై గురువారం మంత్రి సీతక్క సంతకం చేశారు.

మిగతా 2లో...

హరీశ్ రావు అవినీతిపై చర్యలేవి?:

సిద్దిపేటలో సీఎం పర్యటన వేళ కల్వకుంట్ల కవిత ట్వీట్

హైదరాబాద్, నవంబర్ 19:



హరీశ్ అవినీతిపై ఆధారాలు ఉన్నాయి చర్యలు ఎప్పుడు తీసుకుంటారని కవిత ప్రశ్నహరీశ్ రావును టార్గెట్ చేసిన తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేట పర్యటన వేళ, తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావుపై సంచలన ఆరోపణలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో హరీశ్ రావు భారీగా అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారంటూ ముఖ్యమంత్రి కార్యాలయానికి (సీఎంఓ) తాను అందజేసిన

మిగతా 2లో...

సంపాదకీయం

చైనా ఆధిపత్యంపై క్వాడ్ ఆందోళన

● ఇండో-పసిఫిక్‌లో వ్యూహాత్మక సమతుల్యతకు ప్రాధాన్యం.. పరస్పర సహకారమే కీలకం



ప్రపంచ రాజకీయ, ఆర్థిక వ్యవస్థల్లో చైనా తన ప్రభావాన్ని విస్తరిస్తున్న నేపథ్యంలో భారత్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా దేశాలతో కూడిన క్వాడ్ కూటమి ఆందోళన చెందుతోంది. వాణిజ్యం, సాంకేతిక రంగం, సముద్ర మార్గాలు, కీలక ఖనిజాలు, సరఫరా వ్యవస్థలపై చైనా పెంచుకుంటున్న ఆధిపత్యం ఇతర దేశాలకు సవాలుగా మారుతోంది. ఈ నేపథ్యంలో ఇండో-పసిఫిక్ ప్రాంతంలో స్వేచ్ఛ, భద్రత, స్థిరత్వాన్ని కాపాడటం క్వాడ్ దేశాల ప్రధాన లక్ష్యంగా మారింది. చైనా ఆర్థిక బలం, సైనిక సామర్థ్యం, సాంకేతిక పురోగతితో అంతర్జాతీయ వ్యవహారాల్లో కీలక పాత్ర పోషిస్తోంది. ముఖ్యంగా సముద్ర వాణిజ్య మార్గాలపై ప్రభావం పెంచుకోవడం, అరుదైన ఖనిజాల సరఫరాపై నియంత్రణ, సాంకేతిక రంగాల్లో ఆధిపత్యం సాధించడం వంటి అంశాలు ప్రపంచ దేశాల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. ఒక్క దేశంపై అధికంగా ఆధారపడే పరిస్థితులు ఏర్పడితే ఆర్థిక, వ్యూహాత్మక పరంగా ఇతర దేశాలకు ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉంది. అందుకే ప్రత్యామ్నాయ సరఫరా వ్యవస్థల ఏర్పాటుపై క్వాడ్ దేశాలు దృష్టి సారిస్తున్నాయి. భారత్‌కు ఈ పరిణామాలు అత్యంత కీలకమైనవి. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో చైనా ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో సముద్ర భద్రత, వాణిజ్య ప్రయోజనాలు, సరిహద్దు భద్రత వంటి అంశాల్లో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. క్వాడ్ భాగస్వామ్యం ద్వారా భారత్ తన వ్యూహాత్మక సంబంధాలను విస్తరించుకోవడంతో పాటు సాంకేతిక పరిజ్ఞానం, రక్షణ రంగం, పెట్టుబడులు, కీలక వనరుల సరఫరాలో సహకారాన్ని పెంపొందించుకోవచ్చు. అయితే ఏ ఒక్క కూటమిపై పూర్తిగా ఆధారపడకుండా స్వతంత్ర విదేశాంగ విధానాన్ని కొనసాగించడం కూడా భారత్‌కు అవసరం. క్వాడ్ కూటమి కేవలం చైనాను అడ్డుకోవడానికే పరిమితం కాకుండా, ప్రాంతీయ దేశాల అభివృద్ధికి ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టాలి. మౌలిక సదుపాయాల కల్పన, సముద్ర వాణిజ్య భద్రత, విపత్తుల నిర్వహణ, సాంకేతిక సహకారం, ఆరోగ్య రంగం, ఇంధన భద్రత వంటి అంశాల్లో భాగస్వామ్యం పెంచుకోవాలి. చిన్న, అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఆర్థిక, సాంకేతిక సహకారం అందించడం ద్వారా ఇండో-పసిఫిక్ ప్రాంతంలో విశ్వసనీయతను పెంచుకోవచ్చు. అదే సమయంలో చైనాతో సంబంధాలను పూర్తిగా దెబ్బతీసుకునే విధంగా వ్యవహరించడం కూడా ప్రయోజనకరం కాదు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో చైనా కీలక భాగస్వామిగా ఉన్నందున పోటీతో పాటు దౌత్య సంబంధాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలి. ఘర్షణలు పెరిగితే వాణిజ్యం, పెట్టుబడులు, ప్రపంచ సరఫరా వ్యవస్థలు దెబ్బతినే ప్రమాదం ఉంది. అందువల్ల క్వాడ్ దేశాలు వ్యూహాత్మక అప్రమత్తతతో పాటు సంయమనం పాటించాలి. చైనా ఆధిపత్యంపై ఆందోళన వ్యక్తం చేయడం మాత్రమే కాకుండా, ఆ ఆధిపత్యానికి ప్రత్యామ్నాయంగా బలమైన ఆర్థిక, సాంకేతిక, వాణిజ్య వ్యవస్థలను నిర్మించుకోవడం క్వాడ్ దేశాల ముందున్న అసలు సవాలు. పరస్పర విశ్వాసం, సమన్వయం, దీర్ఘకాలిక కార్యాచరణతో ముందుకు సాగితేనే ఇండో-పసిఫిక్ ప్రాంతంలో సమతుల్యత సాధ్యమవుతుంది. కూటమి ఐక్యత, ఆచరణాత్మక నిర్ణయాలే భవిష్యత్తులో దాని ప్రభావాన్ని నిర్ణయిస్తాయి.

ఆదివాసీ హక్కుల పోరాట యోధుడు బిర్సా ముండా

- జల్, జంగల్, జమీన్ కోసం జీవితాంతం పోరాటం.. గిరిజన ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహనీయుడు

భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో గిరిజన వీరుల త్యాగాలు, పోరాటాలు చిరస్మరణీయమైనవి. బ్రిటిష్ పాలకుల దోపిడీ, అణచివేత, భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా గిరిజన సమాజాన్ని ఏకతాటిపైకి తీసుకొచ్చి పోరాటానికి స్ఫూర్తినిచ్చిన మహనీయుడు భగవాన్ బిర్సా ముండా. స్వల్ప జీవితకాలంలోనే అసాధారణమైన పోరాట పటిమను ప్రదర్శించి, గిరిజన హక్కులు, ఆత్మగౌరవం, స్వయం పాలన కోసం ఉద్యమించిన ఆయన చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. నవంబర్ 15న ఆయన జయంతిని జనజాతీయ గౌరవ దివస్‌గా నిర్వహించడం గిరిజన వీరుల త్యాగాలను స్మరించుకోవడానికి గొప్ప అవకాశం. 1875 నవంబర్ 15న ప్రస్తుత జార్ఖండ్ రాష్ట్రంలోని ఉలిహాతు గ్రామంలో బిర్సా ముండా జన్మించారు. చిన్నతనం నుంచే గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దగ్గరగా గమనించారు. అడవులపై ఆధారపడి జీవించే గిరిజనుల సంప్రదాయ హక్కులను బ్రిటిష్ పాలకులు, స్థానిక భూస్వాములు, వడ్డీ వ్యాపారులు కాలరాస్తున్న పరిస్థితులు ఆయనను కలచివేశాయి. తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూముల నుంచి గిరిజనులను వెళ్లగొట్టడం, అడవులపై ఆంక్షలు విధించడం, వెట్టిచాకిరీ చేయించడం వంటి దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా ఆయన గళమెత్తారు. గిరిజనుల జీవనాధారమైన భూమి, అడవి, నీటి వనరులను కాపాడుకోవడమే తన జీవిత లక్ష్యంగా చేసుకున్నారు. బిర్సా ముండా పోరాటం కేవలం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమం మాత్రమే కాదు. అది గిరిజన సమాజ ఉనికి, సంస్కృతి, సంప్రదాయాలు, ఆత్మగౌరవాన్ని కాపాడుకునేందుకు జరిగిన మహత్తర పోరాటం. గిరిజన ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ ఐక్యత, సంఘటిత శక్తి ప్రాధాన్యతను వివరించారు. మూఢనమ్మకాలు, సామాజిక దురాచారాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. తమ హక్కుల కోసం తామే పోరాడాలని ప్రజల్లో ధైర్యాన్ని నింపారు. ఆయన పిలుపుతో గిరిజన ప్రాంతాల్లో కొత్త చైతన్యం వెల్లివిరిసింది. 1899లో బిర్సా ముండా నాయకత్వంలో ప్రారంభమైన ఉల్గులాన్ ఉద్యమం బ్రిటిష్ పాలకులకు గట్టి సవాలుగా మారింది. ఉల్గులాన్ అంటే మహా తిరుగుబాటు. ఈ ఉద్యమం ద్వారా గిరిజనుల భూములను ఆక్రమించుకున్న దోపిడీ శక్తులకు, బ్రిటిష్ పాలనా వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం సాగించారు. గిరిజనుల సంప్రదాయ భూ హక్కులను పునరుద్ధరించాలని, అన్యాయపు పన్నులు, వెట్టిచాకిరీ విధానాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

(మొదటి పేజీ తరువాయి)

ఇండియన్ రోడ్

ప్రతిపాదనలను ఆయన కేంద్రం ముందు ఉంచారు.అనంతరం మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... మంత్రి కోమటిరెడ్డి అందించిన ప్రాజెక్టుల జాబితాను ప్రస్తావిస్తూ సరదాగా చేసిన వ్యాఖ్యలు సభలో నవ్వులు పూయించాయి. సీఎం మాట్లాడుతూ.. "నా సహచర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు మన రాష్ట్ర అవసరాల పెద్ద జాబితానే మీకు ఇచ్చారు. నేను వాటిని మళ్లీ రిపీట్ చేయాల్సిన అవసరం లేదు. ఎందుకంటే కోమటిరెడ్డి గారు మీ శ్రేయోభిలాషి, మీ అనుచరుడు, మీ వీరాభిమాని. ఆయనే అన్నీ చూసుకుంటారు. వాటి గురించి నేను పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరమే లేదు" అని వ్యాఖ్యానించారు. దీంతో గద్దరీతో సహా సభలోని వారంతా నవ్వుల్లో మునిగిపోయారు.రహదారుల అభివృద్ధి ద్వారానే ప్రాంతీయ ప్రగతి సాధ్యమవుతుందని, రాజకీయాలకు అతీతంగా ప్రజా సంక్షేమం, మౌలిక వసతుల కల్పనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ముందుకు సాగాలని సీఎం ఈ సందర్భంగా స్పష్టం చేశారు. నాలుగు రోజుల పాటు సాగే ఈ సదస్సు నవంబర్ 22 వరకు కొనసాగనుంది.హైదరాబాద్, నవంబరు 19 : ఇండియన్ రోడ్ నెట్‌వర్క్ ప్రపంచంలోనే నంబర్‌వన్ అని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వ్యాఖ్యానించారు. ఇండియన్ రోడ్ నెట్‌వర్క్ ప్రపంచంలోనే నంబర్‌వన్ స్థాయికి ఎదిగిందని పేర్కొన్నారు. మౌలిక వసతుల అభివృద్ధికి టెక్నాలజీ ఎంతో అవసరమని తెలిపారు. టెక్నాలజీని ఎప్పటికప్పుడు అప్‌గ్రేడ్ చేసుకోవాలని చెప్పుకొచ్చారు. ప్రపంచంలోని విజయవంతమైన మోడల్స్ అధ్యయనం చేయాల్సి వచ్చిందని నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. (గురువారం) 85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ సమావేశాన్ని కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. రోడ్ల అభివృద్ధిలో కొత్త టెక్నాలజీపై ఇరువురు నేతలు చర్చించారు. రెండేళ్లలో రూ.93 వేల కోట్లతో రోడ్ల నిర్మాణమే టార్గెట్‌గా రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకుంది.ఈ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి) ప్రసంగించారు. అభివృద్ధి మూలం మంచి రోడ్లు అని తెలిపారు. తో హైదరాబాద్ అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. తెలంగాణను మూడు రీజియన్లగా అభివృద్ధి చేశామని వివరించారు. సిటీ నుంచి మారుమూల గ్రామాలకు రోడ్ల కనెక్టివిటీ పెంచుతున్నామని వెల్లడించారు. తెలంగాణ వ్యాప్తంగా అత్యాధునిక ఆస్పత్రులను నిర్మిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

సాగు బాగుతోనే

ఎస్.డి.శిఖామణి ((వ్యవసాయ శాస్త్రవేత్తలు), దిలీప్ రెడ్డి (పాత్రికేయుడు), లోనావత్ శాంతా బాయి (గిరిజన రైతు), కె.లావణ్య (సేంద్రియ రైతు) ఇందిరా గాంధీ కృషి రత్న పురస్కారాలు అందుకున్నారు. ప్రధానమంత్రిగా ఇందిరా గాంధీ వ్యవసాయాభివృద్ధికి అందించిన చేయూత, ఆ కాలంలో సాగు రంగంలో చోటు చేసుకున్న అభివృద్ధిపై తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ రూపొందించిన పుస్తకాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ ఎం.కోదండ రెడ్డి, కమిషన్ సభ్యులు కె.వి.ఎన్.రెడ్డి, ఎం.భవాని రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



భారత ప్రజాస్వామ్యం

మాట్లాడారు."ఎన్నికల వ్యవస్థలో లోపాలు ఉన్నాయన్న ఆరోపణలతో ఎన్నికలను బహిష్కరిస్తే భారత ప్రజాస్వామ్యం అంతమవుతుంది. కానీ, కాంగ్రెస్ పార్టీకి అలాంటి ఉద్దేశం లేదు. ప్రజాస్వామ్యంలో సమస్య ఉందని నేను చెప్పాలంటే నా దగ్గర 100, 200, 300 శాతం కచ్చితమైన ఆధారాలు ఉండాలి, లేకపోతే అలా మాట్లాడటం చాలా కష్టం. ఒకవేళ మేం మా పార్టీ కార్యకర్తలతో 'సరే, మీరు ఎన్నికల్లో పాల్గొనకండి' అని చెబితే ఏమవుతుంది? ఎన్నికల్లో మేం పోటీ చేయకూడదని నిర్ణయించుకుంటే, ఆ క్షణమే భారత ప్రజాస్వామ్యం అంతమైపోతుంది. కానీ, భారత ప్రజాస్వామ్య వ్యవస్థను అంతం చేయాలని మేం కోరుకోవడం లేదు. కాబట్టి, ప్రస్తుతం ఏం జరుగుతోందో ప్రజలకు వివరించడం, వ్యవస్థ పూర్తిగా ధ్వంసమైందని భారత ప్రజలు గ్రహించే వరకు ఎదురయ్యే ఓటములను భరించడమే మా వ్యూహం."- రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ అగ్రనేతప్రజాస్వామ్య హక్కులను మోదీ ప్రభుత్వం దెబ్బతీస్తోంది: జైరాం రమేశ్‌మరోవైపు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం పౌరుల ప్రజాస్వామ్య హక్కులను దెబ్బతీస్తోందని, ప్రజల పట్ల జవాబుదారీతనాన్ని బలహీనపరుస్తోందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, కమ్యూనికేషన్ల శాఖ ఇన్‌ఛార్జి జైరాం రమేశ్ గురువారం ఆరోపించారు. పెద్ద నోట్ల రద్దును 'ఓటుబందీ'గా అభివర్ణించారు. ఈ మేరకు ఆయన మోదీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పిస్తూ, గురువారం ఎక్స్?పోస్టులో పేర్కొన్నారు."మొదట, పెద్ద నోట్ల రద్దు సామాన్యుల ఉద్యోగాలను దెబ్బతీశాయి. ఇప్పుడు ఓటుబందీ వారి ప్రజాస్వామ్య హక్కులపై దాడి చేసింది. పెద్ద నోట్ల రద్దు, ఓటుబందీ రెండూ ఒకే నాణేనికి రెండు వైపులాంటివి. అప్పట్లో అధికారంలో ఉన్నవారి అహంకారం ప్రజల సంపాదనను, జీవనోపాధిని దెబ్బతీసింది. ఇప్పుడు అది వారి ఓట్లను, గొంతును దెబ్బతీస్తోంది."- జైరాం రమేశ్, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిఅతిపెద్ద ఆయుధం వారి ఓటు మాత్రమే!అప్పట్లో అధికారంలో ఉన్నవారు ప్రజల సంపాదనను, జీవనోపాధులను దెబ్బతీసిందని, కానీ ఇప్పుడు ఓట్లను, వారి గొంతుకను దెబ్బతీస్తోందని జైరాం రమేశ్? ఆరోపించారు. "ఓట్ల దొంగతనం అనేది కేవలం ఎన్నికల అక్రమాలకు సంబంధించిన విషయం మాత్రమే కాదు. ఇది ప్రధానమంత్రి, హోం మంత్రి కుమ్మక్కుతో ప్రజల హక్కులపై, వారి గొంతుకపై జరుగుతున్న అతిపెద్ద దాడి. ప్రజాస్వామ్యంలో, పేదలు, కార్మికులు, రైతులు, అణగారిన, సామాజికంగా వెనుకబడిన వర్గాలు, యువత, మధ్యతరగతి ఇలా ఎంతోమంది ప్రజలు తమ గొంతుకను వినిపించడానికి ఉన్న అతిపెద్ద ఆయుధం వారి ఓటు. కాబట్టి, దాని ద్వారానే ప్రభుత్వాలు ప్రజల మాట వినేలా, తమ సమస్యల గురించి పట్టించుకునేలా, ఎన్నికల సమయంలో ఆ పర్యవసానాలను ఎదుర్కొనేలా చేస్తుంది" అని జైరాం రమేశ్ పేర్కొన్నారు.సామాన్య పౌరుల సమస్యల కంటే కార్పొరేట్ ప్రయోజనాలకే మోదీ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని జైరాం రమేశ్ ఆరోపించారు. పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, గ్రామీణ ఉపాధి హామీలను ప్రభావితం చేసే మార్పులు ప్రజల కష్టాలను మరింత పెంచాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ విధానాల వల్ల మధ్యతరగతి ప్రజలు ఆర్థిక ఇబ్బందుల భారాన్ని మోస్తూనే ఉన్నారని ఆయన ఆరోపించారు. రోజురోజుకు పెరుగుతున్న ధరలు ప్రజల పొదుపుపై ??ప్రభావం చూపాయని, నిరుద్యోగం యువత భవిష్యత్తును ప్రమాదంలో పడేసిందని, గ్రామీణ ఉపాధి హామీ వ్యవస్థలో మార్పులు కార్మికుల ఉపాధి హక్కును ప్రభావితం చేశాయని ఆరోపించారు.

నా పేరు వాడితే మైలేజ్..

హైదరాబాద్ నానక్‌రామ్‌గూడ లోని శాఖ ప్రధాన కార్యాల యంలో ఆయన లాంఛనంగా బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన సజ్జనార్, తనపై వస్తున్న ఆరోపణలపై ఘాటుగా స్పందించారు. కొంత మంది తమ ఉనికి కోసమే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. తన పేరు వాడితే మైలేజ్ వస్తుందనే ఉద్దేశంతోనే కొందరు చూస్తున్నారని, ఎలాంటి ఆధారాలు లేకుండా తనపై ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. అలాంటి వారు కచ్చితంగా చట్టాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. వీటన్నింటికీ సమయమే సమాధానం చెబుతుందని, దీనికోసం తాను రోడ్డెక్కి మాట్లాడాల్సిన అవసరం లేదని తేల్చిచెప్పారు.తన కెరీర్ గురించి ప్రస్తావిస్తూ... 26 ఏళ్ల సర్వీసులో తనకు ఇప్పటికే 20 సార్లు బదిలీలు అయ్యాయని సజ్జనార్ గుర్తుచేశారు. ప్రభుత్వం ఏ పోస్టింగ్ ఇచ్చినా తన వంతుగా బాధ్యతాయుతంగా, అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు. బాధ్యతలు చేపట్టిన వెంటనే ఆయన శాఖాపరమైన అంశాలపై సమీక్షించారు. అగ్నిప్రమాదాల నివారణ, అత్యవసర సహాయక చర్యలు, భద్రతా నిబంధనల అమలుపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.

రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదు..

వణుకుతారు. ప్రియాంక గాంధీ రాగానే బాడీ గార్డ్‌లాగా పక్కకు వెళ్తారు. రాహుల్ గాంధీ హైదరాబాద్‌లో బండి ఎక్కి వెళ్తుంటే.. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్, మంత్రి వివేక్ వెంకటస్వామి యువత లెక్క వెనక ఉరుకుతున్నారు. అమిత్ షా కాళ్లను రామచందర్‌రావు మొక్కుతున్నారు. ఆయన ఏమన్నా దేవుడా కాళ్లు మొక్కటానికి' అంటూ ఫైర్ అయ్యారు.మేడిగడ్డను కాంగ్రెస్ వాళ్లే బాంబులతో పేల్చేశారని కేటీఆర్ ఆరోపించారు. పోలీసులకు ఇంజినీర్లు ఫిర్యాదు కూడా చేశారన్నారు. మూడేళ్ల నుంచి రెండు పిల్లర్లు రిపేర్ చేయలేకపోతున్నారని మండిపడ్డారు. వరద వచ్చి మొత్తం మేడిగడ్డ కొట్టుకుపోవాలని కుట్ర చేస్తున్నారని ఆరోపణలు గుప్పించారు. రూ.400 కోట్లతో పూర్తయ్యే మేడిగడ్డ రిపేర్ల కోసం.. రూ.4 వేల కోట్లు ఖర్చు చేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు. మూడేళ్లలో 4.70 లక్షల పెన్షన్లు తొలగించారన్నారు. ఇప్పుడు కొత్తగా 4.65 లక్షల పెన్షన్లు ఇస్తున్నారని.. కొత్త పెన్షన్లపై కాంగ్రెస్‌వి డ్రామాలు అంటూ కేటీఆర్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

'ఇండియా ఫస్ట్' ప్రాతిపదికగా

మనం లైసెన్స్ కోటారాజ్‌ను చూశాం. జాతీయీకరణ విఫలప్రయోగాన్ని కూడా చూశాం. ఆ తర్వాత 21వ శతాబ్దంలో దేశ ఆర్థికవ్యవస్థను 'ఫ్రెజైల్ ఫైవ్'లో లెక్కించే సమయం కూడా వచ్చింది. కానీ గత 12ఏళ్లలో దేశప్రజలు, మీరందరూ ఎంతో కష్టపడ్డారు. యువత, రైతులు, శ్రామిక సోదరసోదరీమణులు, పారిశ్రామిక రంగానికి చెందిన మీ సహచరులందరూ గత పరిస్థితులను మార్చారు. నేడు దేశంలో ప్రగతి అత్యంత వేగంగా ఉంది. అదే సమయంలో పేదరికం నుంచి బయటపడే వేగం కూడా అద్భుతంగా ఉంది.": గడిచిన 12 సంవత్సరాల్లో దాదాపు 50 కోట్ల మంది భారతీయులు పేదరికం నుంచి బయటపడ్డారని ప్రధాని మోదీ తెలిపారు. ప్రపంచ బ్యాంక్ నివేదిక తాజా గణాంకాలను ప్రస్తావిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత మండపం వేదికగా జరుగుతున్న ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ) వందేళ్ల వేడుకల్లో పాల్గొన్న ప్రధాని.. దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రసంగించారు. పలు విషయాలను ఆయన వెల్లడించారు. 12 ఏళ్లుగా భారత్ ఆర్థిక అభివృద్ధిలో పరుగులు పెడుతోందని చెప్పారు. గతంలో ఫ్రాగిల్ ఫైవ్ (బలహీనమైన ఐదు ఆర్థిక వ్యవస్థలు)లో ఉన్న దేశం ఇప్పుడు పురోగతి సాధిస్తోందని అన్నారు.'వందేళ్లుగా భారత్ ఎకానమీలో చాలా మార్పులు చోటుచేసుకున్నాయి. లైసెన్స్ కోటా రాజ్, విఫలమైన జాతీయీకరణ.. ఇలా అనేక దశలను ఆర్థిక వ్యవస్థ దాటింది. 21వ శతాబ్దిలో ఫ్రాగిల్ ఫైవ్ జాబితాలోనూ ఉంది. అయితే ఈ వ్యవస్థ బలోపేతానికి దేశ యువత, రైతులు, శ్రామికులు అందరూ కృషి చేశారు. పారిశ్రామిక వేత్తలూ ఇందుకోసం శ్రమించారు. ఫలితంగా ఆర్థిక వ్యవస్థ పురోగతి సాధిస్తోంది' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.ఫిక్కీ శతాబ్ది వేడుకలువచ్చే ఏడాది ఏప్రిల్ 27న ఫిక్కీ వందేళ్లు పూర్తి చేసుకోనుంది. ఈ సందర్భంగా భారత మండపంలో శతాబ్ది వేడుకలను నిర్వహించారు. ఇన్ని సంవత్సరాలూ ఫిక్కీ చేసిన కృషిని ప్రధాని మోదీ అభినందించారు. దశాబ్దాలుగా మారుతున్న కాలానికి అనుగుణంగా సర్దుకుపోతూ, భారతదేశ ఆర్థిక ప్రయాణానికి ఆ సంస్థ అందిస్తున్న సేవలను ప్రశంసించారు. కాగా ఫిక్కీ 1927లో ప్రారంభమైంది.

మూడు ప్రాంతాల ప్రణాళికలే

నిర్వహించారు. ఇప్పటివరకు గుర్తించిన పెట్టుబడులను క్షేత్రస్థాయిలో వాస్తవరూపంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. కేవలం పరిశ్రమల రాక, పెట్టుబడుల ఆకర్షణ మాత్రమే అభివృద్ధి కాదని, వాటి ద్వారా ప్రజల ఆదాయాలు పెరిగి జీవన ప్రమాణాలు మెరుగుపడటమే అసలైన పురోగతి అని ఆయన పేర్కొన్నారు. తలసరి ఆదాయాన్ని పెంచేలా అధికార యంత్రాంగం పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు.

సైబరాబాద్ తరహాలో విశాఖ బే-టెక్ సిటీ

విశాఖ ఎకనమిక్ రీజియన్ పరిధిలో యాంకర్ ప్రాజెక్టుగా చేపడుతున్న ప్రాంతానికి 'విశాఖ బే-టెక్ సిటీ'గా నామకరణం చేశారు. గతంలో హైదరాబాద్‌లో సైబరాబాద్‌ను నిర్మించిన విధం గానే, విశాఖకు అనుబంధంగా అంతర్జాతీయ ప్రమాణాలతో బే-టెక్ సిటీని అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. నగర మేయర్‌కు వీఈఆర్ స్టీరింగ్ కమిటీలో ప్రాతినిధ్యం కల్పించాలని సూచించారు. ఈ రీజియన్‌లో 167 ప్రాజెక్టులకు గానూ ఇప్పటికే 64 ప్రాజెక్టులు అమల్లోకి వచ్చినట్లు వెల్లడించారు.

విజయనగరం, అనకాపల్లి వైపు వేగంగా విస్తరిస్తున్న దృష్ట్యా ముందస్తుగానే ల్యాండ్ బ్యాంక్ సిద్ధం చేయాలని చెప్పారు. భూ లభ్యత తక్కువగా ఉన్న ఉమ్మడి గోదావరి, కృష్ణా జిల్లాల్లో పారిశ్రామిక అవసరాల కోసం ఏపీఐఐసీ సమన్వయంతో ప్రత్యేక ల్యాండ్ పాలసీ తీసుకురావాలని ఆదేశించారు. ఏడాదిలోగా విశాఖలో కన్వెన్షన్ సెంటర్ పూర్తి చేసి, తదుపరి సీఐఐ భాగస్వామ్య సదస్సును అక్కడే నిర్వహించాలని నిర్దేశించారు.

సెమీకండక్టర్ల డిజైన్ క్యాపిటల్‌గా తిరుపతి

తిరుపతి ఆర్థిక ప్రాంతాన్ని గ్లోబల్ సెమీకండక్టర్ డిజైన్ క్యాపిటల్‌గా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఎలక్ట్రానిక్స్, స్పేస్, రోబోటిక్స్, డ్రోన్ల రంగాలకు అవసరమైన ఆర్ అండ్ డీ సెంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. కొప్పర్తి, తిరుపతి, లేపాక్షి క్లస్టర్లను బలోపేతం చేయడంతో పాటు ఈ రీజియన్‌లోని 16 పట్టణాలను పారిశ్రామిక నగరాలుగా అభివృద్ధి చేయాలని ఆదేశించారు.

తిరుపతి ప్రాంతానికి ఇప్పటికే రూ.9 లక్షల కోట్ల పెట్టుబడులు రాగా, అందులో రూ.5.70 లక్షల కోట్లు కేవలం గ్రీన్ ఎనర్జీ రంగంలోనే నమోదయ్యాయని వివరించారు. రేర్ ఎర్త్ మినరల్స్ వినియోగానికి సంబంధించి ప్రత్యేక మాగ్నెటిక్ క్లస్టర్, మూడేళ్ల లక్ష్యంతో హార్టికల్చర్ హబ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

హరీశ్ రావు అవినీతిపై చర్యలేవి?

ఫిర్యాదు పత్రాలను ఆమె సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు."అవినీతికి సంబంధించిన ఆధారాలు ఉన్నాయి. మరి చర్యలు ఎప్పుడు తీసుకుంటారు సీఎం గారూ?" అంటూ కవిత నేరుగా రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఈ నెల 14న సీఎంఓకు సమర్పించిన ఈ లేఖలను అధికారులు నవంబర్ 18న స్వీకరించారు. కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్ నిర్మాణం, డిజైన్ మార్పులు, పంప్ హౌస్ పనుల్లో తీవ్ర నాణ్యతా లోపాలు జరిగాయని ఆమె ఆరోపించారు."సిద్ధిపేట జిల్లాలోని కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్ నిర్మాణంలో జరిగిన అవినీతి, డిజైన్ మార్పు, నాణ్యతా లోపాలు జరిగినట్లుగా మా దృష్టికి వచ్చిన అంశాలపై చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

అర్హులైన పేదలకు సామాజిక భద్రత కల్పించడమే

దీంతో 5,895 మంది ఫైలేరియా బాధితులకు, 3,024 మంది ఎయిడ్స్ బాధితులకు, 2,356 మంది డయాలసిస్ రోగులకు ఈ పింఛన్లు ప్రభుత్వం మంజూరు చేయనుంది. నవంబర్ 26వ తేదీ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా లబ్ధిదారుల ఖాతాల్లో ఈ పింఛన్ నగదు జమ చేయనున్నారు. దీంతో రాష్ట్రంలో చేయూత పింఛన్లు తీసుకుంటున్న వారు 4,75,132కు చేరారు.

హుస్నాబాద్‌ను మళ్లీ

2023 అసెంబ్లీ ఎన్నికల్లో హుస్నాబాద్ స్థానం నుంచి పొన్నం ప్రభాకర్ గెలుపొందారు. అనంతరం రేవంత్ రెడ్డి క్యాబినెట్‌లో ఆయన మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అయితే 2016లో జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా కరీంనగర్ జిల్లాలో ఉన్న హుస్నాబాద్‌ను సిద్దిపేట జిల్లాలో చేర్చారు. కానీ ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా ఈ నిర్ణయం తీసుకున్నాంటూ పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. శాస్త్రీయ పద్ధతిలో జిల్లాల సరిహద్దుల పునర్వ్యవస్థీకరణ చేపడితే.. హుస్నాబాద్‌ను తిరిగి కరీంనగర్ జిల్లాలో కలుపుతామని పొన్నం ప్రభాకర్ గతంలో స్పష్టం చేసిన విషయం విదితమే.

అగ్ని ప్రమాదం లో ఇల్లు కోల్పోయి నిరాశ్రయులైన కుటుంబానికి అండగా నిలిచిన బిఆర్ఎస్ పార్టీ

■ ములుగు జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బాడిశ నాగ రమేష్





ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 19మంగపేట: మంగపేట మండలం రమణక్కపేట గ్రామం లో బుధవారం రోజున జరిగిన అగ్ని ప్రమాదంలో ఇందారపు గోవర్ధన్ కు చెందిన ఇళ్లు పూర్తిగా కోల్పోయింది.అంతేకాక ఇంట్లో ఉన్న ఫర్నిచర్,దాచుకున్న డబ్బు,బంగారం,బట్టలు అంతా కాలిపోవడం తో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు అయ్యారు.వారి కుటుంబాన్ని గురువారం రోజున బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి,శ్రీ రామ కృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగ రమేష్ స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని ఓదార్చి
వారి కుటుంబానికి 25 కేజీ ల బియ్యం,వంట సామగ్రి, దుప్పట్లును మరియు నాలుగు వేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా బాడిశ నాగ రమేష్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన ఇందారపు గోవర్ధన్,చెంచులక్ష్మి కుటుంబాన్ని ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ఆదుకోవాలని అన్నారు.ఆనంతరం రమణక్కపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మేడ బంగారయ్య ఇటీవల కాలుకు శాస్త్ర చికిత్స చేసుకొని ఇంటి వద్ద వుండగా వారి నివాసానికి వెళ్లి కలిసి పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా మహిళా నాయకురాలు ఎక్స్ ఎంపీటీసీ కొమరం ధనలక్ష్మి,మాజీవైస్ ఎంపిపి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొమరం రామ్మూర్తి,మండల యూత్ అధ్యక్షులు గుమ్ముల వీరస్వామి,మండల బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కర్రి శ్రీను,మంచాల నాగేందర్,కొమరం చంటి ,బట్ట యుగేందర్,గోపాల్,ఇందారపు రమేష్ ,మునిగేలా మహేష్,మండల సంతోష్,రూప భద్రయ్య,కొమరం పుల్లారావు, అంగడి శ్రీను,యూత్ నాయకులు నిట్టా శ్యామ్,మంచెర్ల వంశీ,బట్టా వీరస్వామి,మేడ సాగర్,,విష్ణు,మహిళలు పాల్గొన్నారు

మంగపేట పుష్కర ఘాట్ పనులను పర్యవేక్షించిన ఐటీడీఏ పీవో



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 19 మంగపేట :తెలంగాణ రాష్ట్రంలో 2027 లో జరగబోతున్న గోదావరి పుష్కరాలలో భాగంగా గురువారం మంగపేట పుష్కర ఘాటు గత 11 సంవత్సరాల క్రితం నిర్మించిన పుష్కర ఘాటు గోదావరి తాకిటికి నీటిలో కలిసిపోయింది దీనితో మరోసారి 2027 లో రాబోతున్న గోదావరి పుష్కరాలకు తెలంగాణ రాష్ట్రమంతా ప్రజలు గోదావరి పుణ్య స్థానాలు ఆచరిస్తారని ఆలోచనతో ముందస్తుగా రామన్న గూడెం మంగపేట పుష్కర ఘాట్లు మరమ్మతులు జరుగుతూ కొత్తవి ఏర్పాటు చేస్తున్నారు ముళ్ళ కట్ట వద్ద నిర్మించిన పుష్కర ఘాటు కు నీరు అందకపోవడంతో నిరుపయోగంగా మారింది దీనితో అక్కడ నిర్మించిన పుష్కర ఘాటుకు 40 లక్షల రూపాయలు నీటిలో పోసిన పన్నీరుగా మిగిలిపోయింది దీనితో మంగపేట రామన్నగూడెం రెండు పుష్కర ఘాట్లు మాత్రం ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి దీనితో ఐటీడీఏ పీవో లెనిన్ వట్టల్ టోపో గురువారం పుష్కర ఘాట్లను సందర్శించి పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు

ఉక్కు మహిళ ఇందిరా ప్రియదర్శిని జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

■ పేదలు,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఇందిరాగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయం

■ చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 19మంగపేట,: తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీమతి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క గారి ఆదేశానుసారం జిల్లా పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచన మేరకు మంగపేట మండల కేంద్రం లోని అంబేద్కర్ సెంటర్ వద్ద భారత మాజీ ప్రధానమంత్రి,ఉక్కుమహిళ,భారతరత్న శ్రీమతి ఇందిరా ప్రియదర్శిని జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి,కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,భారతదేశ రాజకీయ చరిత్రలో ఇందిరాగాంధీ ఒక ప్రత్యేకమైన ముద్ర వేసిన ధైర్యసాహసాల నాయకురాలని,దేశ సమగ్రత,ప్రజాస్వామ్య విలువలు,పేదల సంక్షేమం కోసం ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకున్నారని కొనియాడారు. “గరీబీ హటావో” నినాదంతో పేదరిక నిర్మూలనను జాతీయ అజెండాగా మార్చి,పేదలు,రైతులు, కార్మికులు,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేశారని పేర్కొన్నారు.
ఇందిరాగాంధీ పాలనలో అమలు చేసిన 20 సూత్రాల కార్యక్రమం ద్వారా గ్రామీణ పేదరిక నిర్మూలన,భూమిలేని నిరుపేదలకు భూమి పంపిణీ,వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాల పెంపు,వెట్టిచాకిరీ నిర్మూలన,గ్రామీణ ఉపాధి అవకాశాల కల్పన,చిన్నతరహా పరిశ్రమలు,చేతివృత్తులకు ప్రోత్సాహం,పేదలకు ఆర్థిక చేయూత వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యత కల్పించారని తెలిపారు.
బ్యాంకుల జాతీయీకరణ ద్వారా పేదలు, రైతులు,చిన్న,సన్నకారు రైతులు,గ్రామీణ చేతివృత్తిదారులకు సంస్థాగత రుణాలు అందుబాటులోకి తీసుకువచ్చి,వడ్డీ వ్యాపారులపై ఆధారపడే పరిస్థితులను తగ్గించేందుకు కృషి చేశారని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలు విస్తరించేందుకు ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల ఏర్పాటుకు మార్గం సుగమం చేశారని ,ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు రుణ సౌకర్యాలు కల్పించడంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.
ఎస్సీ,ఎస్టీల సామాజిక,ఆర్థిక అభ్యున్నతికి ప్రత్యేక ప్రాధాన్య తనిస్తూ,వారి హక్కుల పరిరక్షణ,విద్యా అవకాశాల విస్తరణ, భూమి,గృహ వసతి,ఉపాధి అవకాశాలు,పేదరిక నిర్మూలన వంటి అంశాల్లో ప్రభుత్వ విధానాల ద్వారా సామాజిక న్యాయానికి బాటలు వేశారని తెలిపారు.కుల వివక్ష,సామాజిక అసమానతలను తగ్గించేందుకు,వెట్టిచాకిరీ నుంచి బాధితులకు విముక్తి కల్పించి పునరావాసం అందించేందుకు చేపట్టిన చర్యలు చరిత్రలో ప్రత్యేక స్థానం పొందాయని అన్నారు.
దేశ రక్షణ,వ్యవసాయ రంగం,పారిశ్రామిక అభివృద్ధి,శాస్త్ర సాంకేతిక రంగం,అంతరిక్ష పరిశోధనలలో భారతదేశం పురోగతి సాధించేందుకు ఇందిరాగాంధీ నాయకత్వం కీలకంగా నిలిచిందని తెలిపారు.1971లో బంగ్లాదేశ్ విముక్తి యుద్ధ సమయంలో చూపిన నాయకత్వ పటిమ,దేశ ఆత్మగౌరవాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టిన ధైర్యసాహసాలు ఆమెను ఉక్కు మహిళగా నిలిపాయని కొనియాడారు.అలాగే దేశంలో హరిత విప్లవానికి ఊతమిచ్చి ఆహార ఉత్పత్తి పెరుగుదలకు,వ్యవసాయ రంగ బలోపేతానికి దోహదపడ్డారని గుర్తుచేశారు.
నేటి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇందిరాగాంధీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సంక్షేమం,అభివృద్ధిని సమాంతరంగా ముందుకు తీసుకెళ్తూ,బడుగు బలహీన వర్గాలు,పేద కుటుంబాల గడపకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా కృషి చేస్తోందని తెలిపారు.ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా,సామాజిక న్యాయం సాధించేలా చేపడుతున్న కార్యక్రమాలు ఇందిరాగాంధీ ఆశయాలకు కొనసాగింపుగా నిలుస్తాయని పేర్కొన్నారు.
పేదల సంక్షేమం,సామాజిక సమానత్వం,దేశాభివృద్ధి కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయురాలు ఇందిరాగాంధీ సేవలు భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతాయని చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చింతా పున్నారావు,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అయ్యోరి యానయ్య, శ్రీ భద్రాచల సీతారామచంద్ర స్వామి దేవస్థానం డైరెక్టర్ పూజారి సురేందర్, మహిళా
నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

కాంగ్రెస్ కార్యకర్త కావిరి లచ్చయ్య కుటుంబానికి 25 కేజీలు బియ్యం



■ అందజేసిన మండల పార్టీ

■ సర్పంచ్ జాడి రాంబాబు

ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 19కన్నాయిగూడెం :కన్నాయిగూడెం మండల కేంద్రంలోనిబుట్టాయిగూడెం గ్రామ పంచాయతీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కావిరి లచ్చయ్య గారు అనారోగ్య కారణాలతో గత వారం క్రితం మృతిచెందారు.. ఈరోజు అతని దశ దిన కర్మ జరుపుతుండగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చి, వారి కుటుంబ సభ్యులకు 25 కేజీ లు బియ్యం అందజేశారు ..ఈ కార్యక్రమంలో వార్డు మెంబెర్స్ సునార్కని ఆనందరావు, కుమ్మరి కుమార్, జాడి సమ్మయ్య, యూత్ నాయకులు కుమ్మరి వెంకట్, జనగాం వసంత రావు, మండల నాయకులు కుమ్మరి రవీందర్, జాడి నరేష్, సునార్కని రమేష్, కావిరి రవీందర్, జనగాం రామ్మూర్తి, జాడి బైరేష్, జాడి బాలకృష్ణ, జాడి సంతోష్, బౌత్ సత్యం కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

చెరువు అలుగు నీళ్లకు అడ్డంగా ఇండ్ల నిర్మాణం పట్టించుకోని రెవెన్యూ అధికారులు



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 19ఏటూరు నాగారం :ఏటూరు నగరం మండల కేంద్రంలో తాళ్లగడ్డ ప్రాంతంలో ఉన్న చెరువు నీళ్లు అలుగు పడిన నీళ్లు ఇటు వెళ్ళాలో తెలియక ఇండ్ల మధ్యనే చెరువులగా మారిన పరిస్థితి కనబడుతుంది ముఖ్యంగా రెవెన్యూ అధికారుల పర్మిషన్స్ లేకుండానే ఇండ్ల నిర్మాణం చేస్తూ రోడ్డుకు ఇరువైపులా మట్టి పూసుకుని చెరువు అలుగు నీరు పోకుండా చెరువు అలుగు కాలువను కబ్జా చేసి ఇండ్ల నిర్మాణాలు చేసుకున్నారు దీనితో వర్షాకాలంలో చెరువు నుండి అలుగు పోయడం తో నీరు ఎటు వెళ్లలేక ఇండ్ల మధ్యనే చెరువులు ఏర్పడుతున్నాయి ముఖ్యంగా 163 జాతీయ రహదారి జంక్షన్ వద్ద ఇష్టానుసారంగా ఇండ్ల నిర్మాణాలు చేస్తూ చెరువులో నుంచి వచ్చే నీరును కాలువలను కబ్జాలు చేస్తూ పెద్దపెద్ద ఇండ్ల నిర్మాణాలు చేశారు దీనితో జాతీయ రహదారి కింద నిర్మించిన డ్రైనేజ్ కాలువలకు అడ్డంగా



మట్టి పోయడంతో నీరు నిలిచి చెరువు ఏర్పడ్డాయి ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు తాళ్ల గడ్డ చెరువు నీరు పోయే విధంగా చర్యలు తీసుకుని చెరువుకు సంబంధించిన భూమిని స్వాధీనం చేసుకొని చెరువు నీరు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను గ్రామస్తులు కోరుతున్నారు

ఏటూరునాగారం మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉక్కు మహిళ ఇందిరమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ


ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 19ఏటూరునాగారం :
భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి వేడుకలను ఏటూరునాగారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.
తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) గారి ఆదేశాల మేరకు, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ గారి సూచనలతో, జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.
ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. ఇందిరా గాంధీ దేశ చరిత్రలో చెరగని ముద్ర వేసిన ధైర్యసాహసాల నాయకురాలని, దేశ సమగ్రత, సమైక్యత, అభివృద్ధి కోసం ఆమె తీసుకున్న నిర్ణయాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. ‘గరీబీ హటావో’ నినాదంతో పేదరిక నిర్మూలనకు, పేదలు, రైతులు, కార్మికులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆమె చేసిన కృషి మరువలేనిదని అన్నారు.బ్యాంకుల జాతీయీకరణ, హరిత



విప్లవానికి ప్రోత్సాహం, దేశ రక్షణ రంగం బలోపేతం వంటి కీలక నిర్ణయాలతో భారతదేశ అభివృద్ధికి ఆమె విశేష కృషి చేశారని గుర్తుచేశారు. మహిళలు రాజకీయాల్లో ఉన్నత స్థానాలకు ఎదగడానికి ఇందిరమ్మ జీవితం స్ఫూర్తిదాయకమని, ఆమె ధైర్యం, నాయకత్వ లక్షణాలు, ప్రజాసేవా సంకల్పం భావితరాలకు ఆదర్శమని తెలిపారు.
ఇందిరమ్మ ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు సేవ చేయడమే ఇందిరమ్మకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎం.డి. తాజొద్దీన్, జిల్లా కార్యదర్శి ఎం.డి. ఖలీల్ ఖాన్, జిల్లా నాయకులు వావిలాల చిన్న ఎల్లయ్య, బ్లాక్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింగరావు, కన్నాయిగూడెం మాజీ అధ్యక్షుడు ఎం.డి. అప్సర్ పాషా, మండల ప్రధాన కార్యదర్శి సరికొప్పుల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షురాలు కట్కూరి రాధిక, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు గీకురు భాగ్య, టౌన్ అధ్యక్షుడు కె. రంజిత్, మండల నాయకులు గంపల శివ, వావిలాల సాంబశివరావు, పోలెబోయిన గోపాల్, ముమ్మనేని రమేష్, పడిదల హన్మంతు, కందుకూరి రతన్, చిక్కుళ్ల మానస, యూత్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సర్వ సాయి, ఇర్సవడ్ల కిరణ్, దాసరి కృష్ణ, దుర్గం అర్జున్, మంజుల తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ములుగు మున్సిపాలిటీని ప్రజల సామ్యూతో కాదు ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేయాలి





■ బి ఆర్ ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు సానికొమ్ము రమేష్

ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 19ములుగు :ములుగు ప్రజలపై పన్నుల భారం మోపడం సరికాదు -- పెంచిన ఇంటి, వాణిజ్య పన్నులను వెంటనే తగ్గించాలిప్రజల జేబులకు చిల్లులు పెట్టి మున్సిపల్ అభివృద్ధి చేస్తామనడం దుర్మార్గం బడే నాగజ్యోతిపన్నులు తగ్గించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలు తప్పవుములుగు మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల పెంచిన ఇంటి పన్నులు, వాణిజ్య పన్నులను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ములుగు మండల మాజీ అధ్యక్షులు సానికొమ్ము రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా, నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా బి ఆర్ ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి హాజరై

మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు, వ్యాపారవేత్తలపై ప్రభుత్వం అదనపు పన్నుల భారం మోపడం అన్యాయమని, పెంచిన పన్నులను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ ... ములుగు మున్సిపాలిటీ పరిధిలో నివసిస్తున్న సామాన్య ప్రజలు ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మరోవైపు చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్న వ్యాపారవేత్తలు కూడా అనేక సమస్యలతో సతమతమవుతున్నారని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఇంటి పన్నులు, వాణిజ్య పన్నులను భారీగా పెంచి ప్రజలపై మరింత ఆర్థిక భారం మోపడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ--శిశు సంక్షేమ శాఖ మంత్రి సొంత నియోజకవర్గం, సొంత మండలమైన ములుగులో అభివృద్ధి కోసం ప్రభుత్వ నిధులు తీసుకురావాల్సింది పోయి, ప్రజల నుంచి పన్నుల రూపంలో డబ్బులు వసూలు చేసి మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తామనడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. మంత్రి గా బాధ్యతలు నిర్వహిస్తున్న సీతక్క తన సొంత ప్రాంతమైన ములుగు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ములుగు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, వీధి దీపాలు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని సూచించారు. ప్రభుత్వ నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేసి చూపించాల్సింది పోయి, ప్రజల జేబులకు చిల్లులు పెట్టి పన్నుల రూపంలో డబ్బులు వసూలు చేయడం సరైన విధానం కాదని మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ములుగు పట్టణానికి చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు స్పష్టంగా చెప్పాలి ములుగు ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి? మున్సిపాలిటీ అభివృద్ధికి తీసుకువచ్చిన ప్రత్యేక నిధులు ఎన్ని? ప్రజలకు కల్పించిన కొత్త సౌకర్యాలు ఏమిటి? అనే విషయాలపై ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రజాప్రతినిధులపై ఉందన్నారు.

ఇష్టానుసారంగా పన్నులు పెంచుకుంటూ పోతే సామాన్య ప్రజలు ఎలా జీవించాలి? చిన్న వ్యాపారులు తమ వ్యాపారాలను ఎలా కొనసాగించాలి? ఇప్పటికే అద్దెలు, విద్యుత్ బిల్లులు, కార్మికుల జీతాలు, వస్తువుల కొనుగోలు ధరలతో ఇబ్బందులు పడుతున్న వ్యాపారులపై అదనపు వాణిజ్య పన్నుల భారం మోపడం వల్ల వారి జీవనోపాధి దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు.మున్సిపాలిటీకి ఆదాయం పెంచుకోవాలనే ఉద్దేశంతో ప్రజలపై భారాలు మోపడం కాకుండా, ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు మంజూరు చేయించుకొని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని, ఆ బాధ్యతను విస్మరించి పన్నుల పెంపుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం ఎంతమాత్రం సమర్థనీయం కాదని అన్నారు.ప్రజల సమస్యలపై పోరాటం చేయడం బీఆర్ఎస్ పార్టీకి కొత్తేమీ కాదు. ప్రజల హక్కుల కోసం ఉద్యమించడం, ప్రభుత్వ ప్రజావ్యతిరేక నిర్ణయాలను ప్రశ్నించడం మా పార్టీకి కృత్యం కాదు.. అది మా బాధ్యత. ప్రజలపై మోపిన అదనపు పన్నుల భారాన్ని తగ్గించే వరకు ప్రజల పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ములుగు మున్సిపాలిటీ పరిధిలో పెంచిన ఇంటి పన్నులు, వాణిజ్య పన్నులను తక్షణమే వెనక్కి తీసుకోవాలని, పాత పన్నుల విధానాన్ని కొనసాగించాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పెంచిన పన్నులను వెంటనే తగ్గించకపోతే రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ప్రజల సహనాన్ని పరీక్షించవద్దని, ప్రజల ఆర్థిక పరిస్థితులను అర్థం చేసుకొని ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు. మున్సిపాలిటీ అభివృద్ధి చేయాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే ప్రజలపై పన్నుల భారం మోపకుండా ప్రభుత్వ ఖజానా నుంచి నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేసి చూపించాలని, ప్రజల సామ్యూతోనే అభివృద్ధి చేస్తామనే ఆలోచనను ప్రభుత్వం విడనాడాలని హితవు పలికారు. ములుగు ప్రజల ప్రయోజనాలే తమకు ముఖ్యమని, ప్రజలకు అన్యాయం జరిగితే ఎంతటి పోరాటానికైనా వెనుకాడబోమని బడే నాగజ్యోతి స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పోమ నాయక్, జిల్లా నాయకులు వేములపల్లి బిక్షపతి, ఎంపిటిసి ల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షుడు పోరిక విజయ్ రామ్ నాయక్, భూక్య జంపన్న,ములుగు కార్పొరేటర్లు బైకాని సునీత ఓదెలు, బైకాని సాగర్, గంద్రకోట వాణి కుమార్,వేణు, లక్ష్మీ , భరత్, యువజన విభాగం అధ్యక్షుడు కోగిల మహేష్, మాజీ ఎంపిటిసి గొర్రె సమ్మయ్య, గరిగె రఘు, పైడిమల్ల భాస్కర్ , సంతోష్, ముంజాల బిక్షపతి, రాణా ప్రతాప్,రవిరామన్ , ఎ సారయ్య, మాజీ ఎంపీటీసీ వంకూడోతు రాందాస్, మోహన్.నవీన్ . గండి కుమార్, ఆకుతోట చంద్రమౌళి, శేఖర్, కార్తీక్, చంటి , రంజిత్, భరత్, సతీష్ , తదితరులు పాల్గొన్నారు...

చిన్నారికి ఆశీస్సులు అందించిన ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 19 ఏటూరునాగారం :రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు ఏటూరునాగారం మండలంలోని బీఆర్ ఫంక్షన్ హాల్‌లో సామర్థపు కిరణ్ కుమార్తె సారీ ఫంక్షన్ వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకలకు ములుగు జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు, ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గంపల శివ, ఎస్సీ సెల్ నాయకులు పదదల హనుమంతు, దాసరి కృష్ణ తదితరులు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా చిన్నారి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ గంగాధర్. భారత్ తదితరులు పాల్గొన్నారు

రోడ్డు ప్రమాద బాధితుడికి అండగా చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి

■ స్వయంగా ఆసుపత్రికి తరలింపు.. మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశం

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం నవంబర్ 19: మానవత్వమే మిన్నగా భావించిన శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి రోడ్డు ప్రమాద బాధితుడికి అండగా నిలిచి తన మానవీయతను చాటుకున్నారు. మల్కాజిగిరిలో నూతన పించన్ల పంపిణీ కార్యక్రమానికి వెళుతున్న ఆయనకు మౌలాలి పరిధిలోని ఆనంద్‌బాగ్ ప్రాంతంలో రోడ్డు ప్రమాదానికి గురై అపస్మారక స్థితిలో పడి ఉన్న వరంగల్‌కు చెందిన సురేష్ కనిపించారు.వెంటనే స్పందించిన మహేందర్‌రెడ్డి తన వాహనాన్ని నిలిపి బాధితుడికి సత్వర వైద్యసాయం అందించేలా చర్యలు చేపట్టారు. స్థానిక ట్రాఫిక్ పోలీసులతో పాటు తన వ్యక్తిగత భద్రతా సిబ్బంది సహకారంతో



పోలీసు వాహనంలో సురేష్‌ను ఆసుపత్రికి తరలించారు. కూరగాయల వ్యాపారం చేసే సురేష్ మార్కెట్‌కు వెళుతుండగా లారీ ఢీకొట్టడంతో ప్రమాదం జరిగినట్లు తెలిసింది.

బాధితుడిని గాంధీ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించాలని మహేందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి వైద్యాధికారులకు ఫోన్ చేసి బాధితుడి పరిస్థితిని వివరించడంతో పాటు అవసరమైన వైద్యసేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ కూడా ఆయనకు సహకరించారు. ఆపద సమయంలో తనకు అండగా నిలిచి ప్రాణాపాయ స్థితి నుంచి ఆసుపత్రికి చేర్చిన మహేందర్‌రెడ్డికి బాధితుడు సురేష్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు సహకరించాలని మహేందర్‌రెడ్డి సూచించారు. ఆయన చూపిన మానవత్వం, తక్షణ స్పందనను స్థానికులు అభినందించారు.

తిమ్మాపూర్ గ్రామంలో ఇందిరమ్మ గృహప్రవేశంలో తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి నవంబర్ 19 (ప్రజాబలం) మర్పల్లి మండలంవికారాబాద్ జిల్లా: తిమ్మాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి విచ్చేసిన వికారాబాద్ శాసనసభ్యులు తెలంగాణ శాసనసభాపతి ప్రియతమ నాయకులు గడ్డం ప్రసాద్ కుమార్ గృహప్రవేశం చేసినట్లు గ్రామ సర్పంచ్ గాయత్రి గోవర్ధన్ తెలిపారు మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో మామిడిగా అనిత వైఫ్ ఆఫ్ శ్రీనివాస్ నూతన గృహప్రవేశ శీకార్యక్రమాలన్నీ సజావుగా సంతోషంగా జరుగుతున్నాయని తెలిపారు అలాగే తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ వికారాబాద్ శాసనసభ్యులు తెలంగాణ శాసనసభాపతి మా గ్రామానికి రావడం చాలా సంతోషంగా ఉంది వారు రావడమే మేము అదృష్టంగా భావిస్తున్నామని ఆయన ఆశీస్సులు మా గ్రామం పైన సదా కాలం ఉండాలని ఆయన ఆశీర్వాదంతో గ్రామాన్ని జిల్లాలోని మడల్ గ్రామంగా తీర్చి దిద్దుతానని గ్రామ సర్పంచ్ గాయత్రి గోవర్ధన్ తెలిపారు ,అనంతరం రావులపల్లి గ్రామంలో గృహప్రవేశంలో పాల్గొని నూతన గృహప్రవేశం స్పీకర్ చేతుల మీదుగా చేయడం జరిగిందని తెలిపారు కార్యక్రమానికి పెద్దలు సీనియర్ నాయకులు కాంగ్రెస్ కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరు గృహ ప్రవేశ కార్యక్రమానికి విచ్చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆహ్వాన శుభాకాంక్షలు తెలపరుస్తున్నానని గ్రామ సర్పంచ్ గాయత్రి గోవర్ధన్ తెలిపారు

ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందాలి

■ ప్రతి కుటుంబానికి ప్రభుత్వ అండ: మహేందర్‌రెడ్డి

■ రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాల అమలు

■ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 72,333 కొత్త పింఛన్లు మంజూరు

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం నవంబర్ 19: రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో రాజకీయాలకు తావులేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రయోజనం చేకూర్చాలని సూచించారు. గురువారం మల్కాజిగిరి నియోజకవర్గంలో పర్యటించిన ఆయన, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్, డిప్యూటీ కమిషనర్ సఖియా సుల్తానాతో కలిసి నూతనంగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. నియోజకవర్గంలో మొత్తం 2,075 మందికి వివిధ రకాల పింఛన్లు అందజేశారు.ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వం కొత్తగా 72,333 పింఛన్లు మంజూరు చేసిందన్నారు. ఇందులో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో 25,552, రంగారెడ్డి జిల్లాలో 32,065, వికారాబాద్ జిల్లాలో 14,716 పింఛన్లు ఉన్నాయని వివరించారు. మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని అల్వాల్‌లో



821 మందికి, మౌలాలిలో 1,048 మందికి, మల్కాజిగిరిలో 848 మందికి కొత్త పింఛన్లు మంజూరయ్యాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతి కుటుంబానికి ఏదో ఒక సంక్షేమ పథకం అందేలా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఇంకా పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు మంజూరు కానివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని భరోసా ఇచ్చారు.ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా రాజకీయాలకు అతీతంగా సహకరిస్తామని తెలిపారు. ఇంకా ఎంతోమంది వృద్ధులు, దివ్యాంగులకు పింఛన్లు అందాల్సి ఉందని పేర్కొన్నారు. జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం స్వర్ణోత్సవ మహాసభలు

పెద్దపల్లి, నవంబర్-19, ప్రజాబలం ప్రతినిధి : ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం 50 సంవత్సరాల స్వర్ణోత్సవ మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మైస రాజేష్, పులి మోహన్, బొంకూరు మధు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానమే పీడిత ప్రజలకు విముక్తి మార్గమని నమ్మి 1977 న ఆంధ్రప్రదేశ్ అంబేద్కర్ యువజన సంఘం అంకురార్పణకు బీజం పడిందన్నారు. ఇందులో భాగంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్వర్ణోత్సవాల సంబరాలు పెద్దపల్లిలో ఈనెల 22వ తేదీన నిర్వహిస్తున్నట్లు



తెలియజేశారు. ఈ స్వర్ణోత్సవ సంబరాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రవీందర్ నర్సయ్య మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆ ఇద్దరు భారత రత్నాలు.. విఫలమయ్యారని వదిలేస్తారా.. మాజీ ప్లేయర్ సంచలన వ్యాఖ్యలు..!

ఒక చెడ్డ సిరీస్‌తో చాంపియన్లను అంచనా వేయలేం. న్యూజిలాండ్‌తో ఐదు వన్డేల సిరీస్‌లో టీమిండియా స్టార్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ విఫలం కావడంతో విమర్శలు వెల్లువెత్తుతున్న వేళ, మాజీ కెప్టెన్ అంజుమ్ చోప్రా వారికి బలమైన అండగా నిలిచారు. వారు ఎవరికీ నిరూపించాల్సిన అవసరం లేదని, వారు "జ్యూయల్స్ ఆఫ్ ఇండియా" అని తేల్చి చెప్పారు. ఇది కేవలం మద్దతు ప్రకటన కాదు. సీనియర్లపై జరుగుతున్న అకాల చర్చకు చెక్ పెట్టే ప్రయత్నంగా చెప్పుకోచ్చారు.న్యూజిలాండ్‌లో ఏం జరిగింది?గణాంకాలు నిజంగానే నిరాశపరిచాయి. 4 ఇన్నింగ్స్‌ల్లో రోహిత్ కేవలం 30 పరుగులే చేశాడు. అందులో 2 డకౌట్లు, అత్యధిక స్కోరు 23 మాత్రమే. కోహ్లీ 4 ఇన్నింగ్స్‌ల్లో 86 పరుగులు చేశాడు. ఆక్లాండ్‌లో విజయానికి కారణమైన 74 పరుగుల ఇన్నింగ్స్ ఒక్కటే భారత్ తరపున మొత్తం సిరీస్‌లో ఏకైక హాఫ్ సెంచరీ కావడం గమనార్హం. అయితే ఒక్క సిరీస్‌తో వారిని తీసిపారేయడం సరికాదని అంజుమ్ అంటున్నారు.తో మాట్లాడుతూ ఆమె చేసిన వ్యాఖ్యలు ఆలోచింపజేసేవిగా ఉన్నాయి: "వాళ్లు ఇంత క్రికెట్ ఆడారు, వారి ప్రదర్శన గురించి ఎవరూ వ్యాఖ్యానించాల్సిన అవసరం లేదు. ప్రతి మ్యాచ్‌లో వారి బ్యాట్ నుంచి పరుగులు రాలేదని మనం బాధపడితే, వారు మనకంటే మూడు, నాలుగు రెట్లు ఎక్కువ బాధపడు తుంటారు. ఎందుకంటే ఈ స్థాయికి రావడానికి వారు ఎంత కష్టపడ్డారో వారికి తెలుసు. వారిద్దరూ భారత రత్నాలు."

అంజుమ్ ప్రకారం, వారికి ప్రతి మైదానంలోకి దిగడం లెక్కే. అభిమానులుగా వారు సక్సెస్ కావడం మనకు ఎంత ముఖ్యమో, వారికి



అంతకంటే ముఖ్యం. "వారికి ప్రతి అవకాశం కీలకం. వారు ఎవరికీ ఏమీ నిరూపించుకోవాల్సిన అవసరం లేదు. వారు అప్పటికే వరల్డ్ క్లాస్ ప్లేయర్లు, అప్పటికే చాంపియన్లు. వారు తిరిగి ప్రాక్టీస్ చేసి, కష్టపడి, తమకు తాము ఏది అత్యుత్తమ ప్రదర్శన అనుకుంటారో అది ఇచ్చే రోజు కోసం ఎదురుచూడటం తప్ప మనం చేయగలిగింది ఏమీ లేదు."ఈ ఏడాది గణాంకాలు చూస్తే ఆమె మాటలు అక్షరసత్యమనిపిస్తాయి. కోహ్లీ 2026లో ఇప్పటివరకు 14 మ్యాచ్‌లు, 13 ఇన్నింగ్స్‌ల్లో 53.16 సగటుతో 638 పరుగులు చేశాడు. అందులో 2 సెంచరీలు, 4 హాఫ్ సెంచరీలు, అత్యధిక స్కోరు 139లి, స్ట్రైక్ రేట్ 118.60!రోహిత్ కూడా 17 మ్యాచ్‌లు, 16 ఇన్నింగ్స్‌ల్లో 39.62 సగటు, 101 పైచిలుకు స్ట్రైక్ రేట్‌తో 634 పరుగులు చేశాడు. అందులో 2 సెంచరీలు, 2 హాఫ్ సెంచరీలు, అత్యధిక స్కోరు 138. ఒక్క సిరీస్ వైఫల్యంతో ఈ రికార్డును చెరిపేయలేం. ఇద్దరూ డిసెంబర్ 13 నుంచి స్వదేశంలో శ్రీలంకతో జరిగే మూడు సిరీస్‌లో తిరిగి బరిలోకి దిగనున్నారు. వెల్లింగ్టన్‌లో న్యూజిలాండ్‌తో జరిగే తొలి టెస్టుపై మాట్లాడుతూ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌పై అంజుమ్ నమ్మకం వ్యక్తం చేశారు. 2018లో న్యూజిలాండ్‌లోనే ఖ-19 వరల్డ్ కప్‌ను వైస్ కెప్టెన్‌గా గెలిచి, ఐదు ఇన్నింగ్స్‌ల్లో సెంచరీ, మూడు హాఫ్ సెంచరీలతో 372 పరుగులు చేసి 'ప్లేయర్ ఆఫ్ ద టోర్నమెంట్'గా నిలిచిన చరిత్రను గుర్తుచేశారు.

"టెస్టుల కోసం అందరూ సిద్ధమవుతున్నారు. కేఎల్ రాహుల్, శుభ్‌మన్ చివరి వన్డేకు దూరంగా ఉన్నారు. ప్రిపరేషన్ మూడ్రోజుల ముందు నుంచే మొదలుపెట్టారు. న్యూజిలాండ్‌లో ఆడాలని తెలిసినప్పటి నుంచే క్రికెటర్లు వ్యక్తిగతంగా సన్నద్ధమవుతారు. గిల్ ఈ సవాల్‌ను ఆస్వాదిస్తాడని నా నమ్మకం. 2018లో అక్కడే కప్ గెలిచాడు, ఆ తర్వాత రెండుసార్లు న్యూజిలాండ్ వెళ్లాడు."


జియో సిమ్ వాడేవారికి బిగ్ అలర్ట్.. రీఛార్జ్ లేకపోతే ఇన్‌కమింగ్ కాల్స్ బంద్?



జియో సిమ్ వాడేవారికి బిగ్ అలర్ట్.. సాధారణ టెలికాం వినియోగదారులపై తీవ్ర ప్రభావం చూపే ఒక పెద్ద నిర్ణయాన్ని జియో తీసుకుంటున్నట్లు సమాచారం. రీఛార్జ్ చేయకుండా ఉన్న సిమ్ కార్డులకు ఇన్‌కమింగ్ కాల్ సేవను జియో నిలిపివేస్తోందని ఆన్‌లైన్ నివేదికలు పేర్కొంటున్నాయి. అయితే, జియో దీనిని ఇంకా అధికారికంగా ధృవీకరించలేదు. ప్రస్తుతం వ్యాలిడిటీ గడువు ముగిసిన తర్వాత ఔట్ గోయింగ్ కాల్స్ నిలిచిపోతున్న విషయం అందరికి తెలిసిందే. అయితే ఔట్ గోయింగ్ కాల్స్ లేకపోయినా ఇన్‌కమింగ్ కాల్స్ మాత్రం కనీసం మూడు రోజుల వరకు వస్తూనే ఉంటాయి. ఆ తర్వాత నిలిచిపోతాయి. కానీ ఇకపై ఇది జరగదని సమాచారం. ప్రజలను రీఛార్జ్ చేసుకునేలా ప్రోత్సహించే ప్రయత్నంలో భాగంగా జియో వ్యాలిడిటీ అయిపోయిన తర్వాత సిమ్‌లకు ఇన్‌కమింగ్ కాల్ సేవను నిలిపివేస్తోంది.

రీఛార్జ్ చేసుకోలేకపోయినప్పటికీ, ఇన్‌కమింగ్ కాల్స్‌కు అంతరాయం కలగకపోవడం సాధారణ ప్రజలకు గొప్ప ఉపశమనంగా ఉండేది. చాలా మంది ఈ ఇన్‌కమింగ్ కాల్ సౌకర్యాన్ని ఉపయోగించుకుంటారు. కానీ ఇకపై అలా జరగదు. సబ్‌స్క్రైబర్లు ఇన్‌కమింగ్ కాల్స్ కోసం రీఛార్జ్ చేసుకోవలసి వస్తుంది. రిలయన్స్ జియో భారతదేశంలో అతిపెద్ద టెలికాం సంస్థ. అందువల్ల, జియో నిష్క్రియంగా ఉన్న సిమ్ కార్డులకు ఇన్‌కమింగ్ కాల్ సేవను నిలిపివేయాలని నిర్ణయిస్తే, అది చాలా మందిని ప్రభావితం చేసే అవకాశం ఉంది. భారతదేశపు రెండవ అతిపెద్ద టెలికాం సంస్థ అయిన భారతీ ఎయిర్‌టెల్ ఇప్పటికే నిష్క్రియంగా ఉన్న సిమ్ కార్డులకు అన్ని సేవలను నిలిపివేసింది. ఈ చర్య కంపెనీ 'సగటు వినియోగదారు ఆదాయం' (ఆర్పు)ను పెంచుతుందని భావిస్తున్నారు. ట్విట్టర్‌లో ప్రముఖ టిప్‌స్టర్ అయిన అభిషేక్ యాదవ్, జియో నుండి వచ్చిన ఒక సందేశం స్క్రీన్‌షాట్‌ను పంచుకున్నారు. చివరి రీఛార్జ్ ప్లాన్ గడువు ముగిసినందున, ఇన్‌కమింగ్ కాల్స్ ఎప్పుడైనా ఆగిపోవచ్చని అందులో పేర్కొన్నారు. ఈ సందేశం రిలయన్స్ జియో ఆటోమేటెడ్ సిస్టమ్ నుండి వచ్చినట్లు భావిస్తున్నారు. ఇది ఒక నిర్దిష్ట టెలికాం సర్కిల్‌కు మాత్రమే పరిమితమా లేక భారతదేశం అంతటా వర్తిస్తుందా అనేది స్పష్టంగా తెలియలేదు. నిష్క్రియంగా ఉన్న సిమ్ కార్డులకు ఇన్‌కమింగ్ సేవలను నిలిపివేయాలన్న జియో నిర్ణయం, తక్కువ ఆదాయ వినియోగదారులకు ఒక పెద్ద ఎదురుదెబ్బగా చెప్పవచ్చు.

18 ఫోర్లు, 3 సిక్సర్లు.. 44 బంతుల్లో సెంచరీ.. ఐపీఎల్ వేలానికి ముందే 17 ఏళ్ల ప్లేయర్ బీభత్సం..!




దేశవాళీ క్రికెట్ అంటేనే భవిష్యత్ స్టార్లకు పురిటిగడ్డ. బీసీసీఐ నిర్వహించే సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీ (ాహీూు) మరోసారి ఆ మాటను నిజం చేసింది. టీ20 ఫార్మాట్‌లో జరిగే ఈ టోర్నీలో స్టార్ ఆటగాళ్లకే కాదు, కుర్రాళ్లకు కూడా తమ ప్రతిభను చాటే వేదిక దొరుకుతుంది. నవంబర్ 14న ప్రారంభమైన ాహీూు 2026 మూడో రౌండ్‌లో అలాంటి అద్భుతమే ఆవిష్కృతమైంది. కోల్‌కతా వేదికగా ఛత్తీస్‌గఢ్-ఒడిశా మధ్య జరిగిన మ్యాచ్‌లో 17 ఏళ్ల కెప్టెన్ వికల్ప్ తివారీ క్రికెట్ ప్రపంచాన్ని తనవైపు తిప్పుకున్నాడు. కెరీర్‌లో మూడో ు20 మాత్రమే ఆడుతున్న కుర్రాడు ఇంత పరిణతితో, ఇంత విధ్వంసంతో ఆడటం అరుదు.

19 బంతుల్లో హాఫ్ సెంచరీ, 44 బంతుల్లో సెంచరీ..!టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఛత్తీస్‌గఢ్‌కు వికల్ప్ ఆది నుంచే దూకుడు మొదలుపెట్టాడు. ఒడిశా బౌలర్ల లైన్-లెంగ్త్‌ను పసిగట్టి మొదటి ఓవర్ నుంచే బౌండరీల వర్షం కురిపించాడు. కేవలం 19 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. అక్కడితో ఆగలేదు. అదే జోరును కొనసాగించి 44 బంతుల్లోనే తన ు20 కెరీర్ తొలి శతకాన్ని నమోదు చేశాడు.చెన్నై కాదు.. ఐపీఎల్ 2008 వేలంలో ధోనీ కోసం పోరాడిన టీం ఇదే..!చివరకు 56 బంతుల్లో 212.50 స్ట్రైక్ రేట్‌తో 119 పరుగులు చేసి రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. అతని ఇన్నింగ్స్‌లో 18 ఫోర్లు, 3 సిక్సర్లు ఉన్నాయి. ఔట్ కాలేదు, గాయం వల్లనే వెనక్కి తగ్గాల్సి వచ్చింది. ఈ ఇన్నింగ్స్ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.ఫ్రాంచైజీల కన్ను వికల్ప్‌పైనే..!ఈ శతకం టైమింగ్ చాలా కీలకం. నెల రోజుల్లో ఐపీఎల్ 2027 మినీ వేలం జరగనుంది. ఇలాంటి సమయంలో 17 ఏళ్ల కుర్రాడు 44 బంతుల్లో శతకం బాదితే ఫ్రాంచైజీలు ఊరుకోవు. ఛత్తీస్‌గఢ్ కెప్టెన్ ఖచ్చితంగా స్కౌట్ల దృష్టిలో పడిపోయాడు. రాబోయే మ్యాచుల్లో కూడా ఇదే ఫామ్ కొనసాగిస్తే ఏదో ఒక జట్టు అతనిపై పందెం వేయడం ఖాయం.మ్యాచ్ ఫలితం: ఛత్తీస్‌గఢ్‌కు

19 బంతుల్లో హాఫ్ సెంచరీ, 44 బంతుల్లో సెంచరీ..!టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఛత్తీస్‌గఢ్‌కు వికల్ప్ ఆది నుంచే దూకుడు మొదలుపెట్టాడు. ఒడిశా బౌలర్ల లైన్-లెంగ్త్‌ను పసిగట్టి మొదటి ఓవర్ నుంచే బౌండరీల వర్షం కురిపించాడు. కేవలం 19 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. అక్కడితో ఆగలేదు. అదే జోరును కొనసాగించి 44 బంతుల్లోనే తన ు20 కెరీర్ తొలి శతకాన్ని నమోదు చేశాడు.చెన్నై కాదు.. ఐపీఎల్ 2008 వేలంలో ధోనీ కోసం పోరాడిన టీం రెండో విజయం..వికల్ప్‌తో పాటు అజయ్ మండల్ 28 బంతుల్లో 50 పరుగులతో మెరిశాడు. దీంతో ఛత్తీస్‌గఢ్ 20 ఓవర్లలో 228/4 భారీ స్కోరు చేసింది. 229 లక్ష్యంతో బరిలోకి దిగిన ఒడిశా 20 ఓవర్లలో 177/8కే పరిమితమైంది. దీంతో 51 పరుగుల తేడాతో ఛత్తీస్‌గఢ్ ఘన విజయం సాధించింది.ఇది 2026లో మూడు మ్యాచుల్లో ఛత్తీస్‌గఢ్‌కు రెండో విజయం. గ్రూప్-డీలో 8 పాయింట్లతో మూడో స్థానంలో కొనసాగుతోంది. తదుపరి మ్యాచ్ నవంబర్ 20న గుజరాత్‌తో. వికల్ప్ మరోసారి చెలరేగుతాడా? యావత్ దేశం ఎదురుచూస్తోంది.

మీ బ్యాంక్ అకౌంట్‌పై లీన్ మార్క్ పడిందా..? సింపుల్‌గా ఇలా చేస్తే సమస్య తొలగిపోయినట్లే..

నేటి డిజిటల్ యుగంలో నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, యూపీఐ ద్వారా ఎక్కువగా నగదు లావాదేవీలు జరుగుతున్నాయి. ఆన్‌లైన్ వల్ల ట్రాన్సాక్షన్లు ఎక్కువగా జరుగుతున్న తరుణంలో బ్యాంక్ ఖాతా ఫ్రీజ్ అవ్వడం లేదా లీన్ మార్క్ పడటం అనేది ఇటీవల కాలంలో మరింత ఎక్కువైంది. సైబర్ క్రైమ్‌కు పాల్పడేవారు, అనుమానాస్పద లావాదేవీలు, మ్యూల్ ఖాతాలు నిర్వహించేవారి అకౌంట్లే కాకుండా అపరిచితులతో జరిపిన లావాదేవీల కారణంగా అమాయకుల ఖాతాలు కూడా ఫ్రీజ్ అవుతున్నాయి. ఆన్‌లైన్ బెట్టింగ్స్ నిర్వహించేవారు, ఆ యాప్స్‌లలో లావాదేవీలు జరిపేవారి అకౌంట్లు కూడా ఇటీవల కాలంలో ఎక్కుగా ఫ్రీజ్ అవుతున్నాయి. ఈ సమస్యల వల్ల తమ ఖాతాల్లోని సొమ్ము నిలిచిపోవడం వల్ల అమాయక ప్రజలు మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. లీన్ మార్క్, మనీ ఫ్రీజ్ అంటే ఏమిటి? మళ్లీ డబ్బులు ఎలా పొందాలనేది చూద్దాం.లీన్ మార్క్ అంటే ఏంటి..?లీన్ మార్క్ అనేది ఒక బ్యాంక్ ఖాతాపై విధించే తాత్కాలిక నిషేధంగా చెప్పవచ్చు. ఈ మార్క్ పడితే మీ అకౌంట్లోని డబ్బును ఉపసంహరించుకోవడానికి లేదా బదిలీ చేయడానికి అనుమతి ఉండదు. చట్టపరమైన ఉత్తర్వులు, సైబర్ క్రైమ్ ఫిర్యాదులు, అనుమానాస్పద లావాదేవీల వల్ల ఇది జరుగుతుంది. మనీ ఫ్రీజ్ అంటే ఖాతా మొత్తం పూర్తిగా స్తంభింపజేయడం. దీనివల్ల మీకు అన్ని లావాదేవీలు నిలిచిపోతాయి. ఫ్రీజ్ అయిన బ్యాంక్ అకౌంట్‌ను మీరు అసలు ఎక్కడా ఉపయోగించలేరు. అనధికారిక యాప్‌ల ద్వారా



లావాదేవీలు జరపడం, అపరిచితుల వ్యక్తులతో లావాదేవీలు నిర్వహించడం, తెలియకుండానే సైబర్ నేరగాళ్ల డబ్బును తమ ఖాతాల ద్వారా బదిలీ చేయడం, మోసపూరిత ఆఫర్లు బారిన పడి డబ్బులు పంపడం వల్ల మీ అకౌంట్ పూర్తిగా ఫ్రీజ్ అయ్యే అవకాశాలుంటాయి. ఒక సైబర్ క్రైమ్ కేసులో అనేక ఖాతాలు అనుమానిత జాబితాలోకి వస్తాయి. దీంతో మీకు సంబంధం లేపోయినా అకౌంట్లు ఫ్రీజ్ అయ్యే అవకాశాలుంటాయి

ఐపీఎల్‌కు ధోనీ గుడ్‌బై.. వీడ్కోలు పోస్ట్‌లో అమితాబ్ పాట పెట్టడానికి కారణం ఇదే

టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ ఐపీఎల్ ఆటగాడిగా తన ప్రయాణానికి ముగింపు పలికారు. నవంబర్ 17న చెన్నై సూపర్ కింగ్స్(జూఖ) యాజమాన్యం ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. 2027 ఐపీఎల్ సీజన్ నుంచి ధోనీ సీఎస్కే జట్టుకు టీమ్ మెంటార్‌గా వ్యవహరించనున్నారు. 2008లో ఐపీఎల్ ప్రారంభమైనప్పటి నుంచి ఈ టోర్నీలో కొనసాగిన ధోనీ..



దాదాపు 19 ఏళ్ల అనుబంధానికి తెరదించారు. అయితే 2026 సీజన్‌లో గాయం కారణంగా ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. ఇకపై మైదానంలో ఆటగాడిగా కనిపించకపోయినా, జట్టుతో ఆయన అనుబంధం కొనసాగనుంది. రిటైర్మెంట్ పోస్ట్‌లో అమితాబ్ బచ్చన్ పాటరిటైర్మెంట్ ప్రకటన తర్వాత ధోనీ సోషల్ మీడియాలో ఓ ప్రత్యేక పోస్ట్ పెట్టారు. అందులో 1976లో విడుదలైన అమితాబ్ బచ్చన్ సినిమా కభీ కభీలోని మై పల్ దో పల్ కా షాయర్ హూన్ పాటను ఉపయోగించారు. ముఖేష్ ఆలపించిన ఈ పాటకు సాహిర్ లుధియాన్వీ సాహిత్యం అందించగా, ఖయ్యామ్ సంగీతం సమకూర్చారు. జీవితంలో ప్రతి క్షణం శాశ్వతం కాదనే భావనను ఈ పాట గుర్తుచేస్తుంది. ఐపీఎల్‌లో తన సుదీర్ఘ ప్రయాణానికి ముగింపు పలుకుతున్న సమయంలో ఈ పాటను ఎంచుకోవడం అభిమానులను భావోద్వేగానికి గురిచేసింది. ఫ్యాన్స్ నన్ను తప్పని నిరూపించారుపాటతో పాటు ధోనీ రాసిన క్యాప్షన్ కూడా అభిమానుల దృష్టిని ఆకర్షించింది. ఫ్యాన్స్ నన్ను తప్పని నిరూపించారు. ఈ విషయాన్ని అంగీకరించడానికి ఇంతకంటే మంచి పాట లేదు. బహుశా రెండు వెర్షన్లు ఉండటంతోనే నేను తప్పు చేసి, తర్వాత దాన్ని అంగీకరించగలిగాను అనే అర్థం వచ్చేలా ఆయన వ్యాఖ్యానించారు. కభీ కభీ సినిమాలోని ఈ పాటకు సంబంధించిన రెండు వెర్షన్లను ప్రస్తావిస్తూ ధోనీ సరదాగా స్పందించారు. రిటైర్మెంట్‌ను కూడా తనదైన శైలిలో తీసుకున్న ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు చెప్పినప్పుడు కూడా ధోనీ ఇదే పాటను ఉపయోగించినట్లు అభిమానులు గుర్తుచేసుకుంటున్నారు. 5,439కెరీర్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌తో పాటు రైజింగ్ పుణె సూపర్‌జెయింట్ జట్టుకు కూడా ప్రాతినిధ్యం వహించారు. మొత్తం 278 మ్యాచ్‌ల్లో 5,439 పరుగులు సాధించారు. సీఎస్కే కెప్టెన్‌గా 2010, 2011, 2018, 2021, 2023 సీజన్లలో ఐదు ఐపీఎల్ టైటిళ్లు అందించారు. రెండు ఛాంపియన్స్ లీగ్ టీ20 టైటిళ్లలోనూ జట్టుకు కీలక పాత్ర పోషించారు. కెప్టెన్‌గా వ్యూహాలు రచించడం, ఒత్తిడిలో మ్యాచ్‌లను ముగించడం, వికెట్ కీపింగ్‌తో ఆకట్టుకో



సినిమా అవకాశాల కోసం ఎన్నో ప్రయత్నాలు.



. వ్యక్తిగత జీవితంలో ఒడిదొడుకులు.. ప్రేమలో ఎదురైన చేదు అనుభవాలు.. బిగ్ బాస్ తర్వాత కెరీర్‌లో వచ్చిన మార్పులు.. ఇలా నటి ఇనయా సుల్తానా ఓ ఇంటర్వ్యూలో తన జీవితానికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. సినీ పరిశ్రమలో అవకాశాల కోసం తాను పడిన కష్టాలను వివరిస్తూనే, తన బ్రేకప్‌కు గల కారణాలను కూడా బయటపెట్టారు. అంతేకాదు, బిగ్ బాస్ షో తర్వాత తన పారితోషికం తగ్గిపోయిందని చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఇంతకీ ఇనయా సుల్తానా ఏయే విషయాలను పంచుకున్నారంటే.. సినిమా ఇండస్ట్రీలో అవకాశాలు సంపాదించడం అంత సులభం కాదని ఇనయా సుల్తానా తెలిపారు. అవకాశాల కోసం పలువురిని స్వయంగా కలవాల్సి వచ్చిందని, కొన్నిసార్లు చిన్న చిన్న పాత్రలు చేయడానికి కూడా సిద్ధపడ్డానని గుర్తుచేసుకున్నారు. ఇండస్ట్రీలో మనుషులను హ్యాండిల్ చేయగల సామర్థ్యం తనకు ఉందని, మీడియా కూడా తనకు ఎంతో కొంత అండగా నిలిచిందని చెప్పారు. తన వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడుతూ గత ప్రేమ వ్యవహారంపై ఇనయా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనకు వస్తున్న పేరు, ఫేమ్, సినిమా అవకాశాలను మాజీ ప్రియుడు తట్టుకోలేకపోయేవాడని తెలిపారు. అతడి అసూయే తమ బ్రేకప్‌కు ప్రధాన కారణమని వెల్లడించారు.తన సోషల్ మీడియా ప్రొఫైల్‌లో గతంలో మాదిరిగా ఫొటోషూట్ చిత్రాలు కనిపించవని పేర్కొన్నారు. ప్రస్తుతం తాను చేస్తున్న సినిమా ప్రాజెక్టుల గురించి కూడా బయటకు చెప్పడం లేదని ఇనయా వెల్లడించారు. ప్రాజెక్టుల వివరాలు ముందుగానే పంచుకుంటే దిష్టి తగులుతుందనే భయం ఉందని, అందుకే సినిమాల విషయాలను గోప్యంగా ఉంచుతున్నట్లు తెలిపారు.తదుపరి ప్రాజెక్టుల వివరాలను వెల్లడిస్తాననే సంకేతాలిచ్చారు.

‘నా కోడళ్లే నా కూతుళ్లు’- అమల అక్కినేని ఎమోషనల్ కామెంట్స్!



‘మగపిల్లలే పుట్టిన ఇంట్లో, ఒక ఆడపిల్ల ఉంటే బాగుండేది’ అనే చిన్న వెలితి ప్రతి తల్లిదండ్రుల మనసులో ఎక్కడో ఒకచోట ఉంటుంది. అయితే ఆ లోటును మెట్టినింట్లో అడుగుపెట్టే కోడలు రూపంలో తీరిపోతుందని కొంతమంది మురిసిపోతుంటారు. ఇప్పుడు సరిగ్గా అదే రకమైన భావనను నటుడు అక్కినేని నాగార్జున సతీమణి, నటి అమల అనుభూతి చెందుతున్నారు. కుటుంబంలోకి కోడళ్లు రావడంతో తమ ఇంటి వాతావరణమే మారిపోయిందని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. నాగచైతన్య భార్య శోభిత, అఖిల్ భార్య జైనబ్?తో తనకున్న అనుబంధం గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె షేర్ చేసుకున్నారునాకు ఇద్దరు కూతుళ్లు: అమల అక్కినేఅత్తగా ఉండటం చాలా ఆనందంగా ఉంది. ఇంతకుముందు మా ఇంట్లో అందరూ మగవాళ్లే ఉండేవారు. ఇప్పుడు నాకు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. ఇంట్లో మహిళల సందడి ఉండటం చాలా బాగుంది’ అని తెలిపారు. ఇక తన పెద్ద కోడలు శోభిత గురించి మాట్లాడుతూ, ఆమె వృత్తిపరంగా సాధించిన విజయాలను ప్రశంసించారు. శోభిత ఎంతో ఆప్యాయంగా ఉంటుందని వివరించారు. అందరితో సులువుగా కలిసిపోతుందని అన్నారు. చిన్న కోడలు జైనబ్‌తో తనకు మరింత దగ్గరి అనుబంధం ఉందన్నారు. అఖిల్ ఆమెతో ప్రేమలో ఉన్నప్పుడే జైనబ్?ని కలిశానని గుర్తు చేసుకున్నారు. ఇక అప్పటి నుంచే తను ఎంతో నచ్చిందన్నారు. జైనబ్ తనతో చాలా ఆప్యాయంగా, ప్రేమగా ఉంటుందని అమల తెలిపారు. సొంత కూతురిలా తనకు అనిపిస్తుందన్నారు. ‘ఆమె తన కంటే ఎక్కువగా నా గురించే శ్రద్ధ తీసుకుంటుంది’ అని అమల అన్నారు. నాగార్జునను కూడా ఎంతో బాగా చూసుకుంటుందన్నారు. అంతేకాకుండా పండగల విషయంలోనూ జైనబ్ తమ ఇంట్లో కొత్త ఉత్సాహాన్ని తీసుకొచ్చిందని వివరించారు. గతంలో పండుగలను నిరాడంబరంగా, కుటుంబ సభ్యుల మధ్యే సెలెబ్రేట్ చేసుకునేవాళ్లమని పేర్కొన్నారు. కానీ జైనబ్ వచ్చిన తర్వాత ప్రతి వేడుకనూ ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు అమల ఈ సందర్భంగా వెల్లడించారు.నాగార్జునతో లవ్?భర్త నాగార్జునతో తన ప్రేమ గురించి అక్కినేని అమల షేర్ చేసుకున్నారు. నాగార్జున మొదట తనకు పరిచయం అయినప్పుడు ‘చాలా మంచి మనిషి’గా అనిపించారని వివరించారు. ఆపై ఆ పరిచయం కాస్త గొప్ప స్నేహంగా మారిందని తెలిపారు. ఆ తర్వాత నాగార్జున ఒకరోజు అకస్మాత్తుగా తనకు లవ్? ప్రపోజ్ చేశారన్నారు. తాను కూడా అంగీకరించడంతో, కుటుంబ సభ్యులు, స్నేహితుల

ఈ వారం థియేటర్లలో 10 కొత్త సినిమాలు



దీపావళి కానుకగా రిలీజైన రామాయణ, సీన్ సినిమాలు సూపర్ హిట్ టాక్ తో రన్ అవుతున్నాయి. అయితే ఈ వారం కూడా భారీగా సినిమాలు థియేటర్లలో సందడి చేయనున్నాయి. ఇట్లు అర్జున, గోట్(+.ా:ూా.ం), భోగి, మాయ లేడీ, డార్క్ చాక్లెట్, దొంగ నా కొడుకు, చంద్రయాన్, జింగో పెన్, అ, టాల్కమ్ పౌడర్.. ఇలా దాదాపు 10 కు పైగా సినిమాలు వెండితెరపై సందడి చేయనున్నాయి. మరోవైపు ఓటీటీలోనూ పెద్ద ఎత్తున సినిమాలు స్ట్రీమింగ్ కు రాబోతున్నాయి. దసరాకు థియేటర్లలో రిలీజైన సినిమాలన్నీ ఈ వారంలోనే ఓటీటీలోకి వచ్చే అవకాశముంది. జైలర్ 2, రణబాలి స్ట్రీమింగ్ డేట్స్ సినిమాల స్ట్రీమింగ్ డేట్స్ ఖరారు కాగా క్రేజీ కల్యాణం కూడా ఈ వీకెండ్ లోనే స్ట్రీమింగ్ కు వచ్చే ఛాన్స్ ఉంది. వీటితో పాటు దాయిరా, వైబ్, పరివారిక్ మనురంజన్ లాంటి డబ్బింగ్ చిత్రాలు.. పుష్పక విమానం అనే తెలుగు సిరీస్ ఉన్నంతలో చూడాలనే ఆసక్తి కలిగిస్తున్నాయి. మరి ఈ వారంలో ఏయే సినిమా ఏయే ఓటీటీలో వస్తుందో తెలుసుకుందాం రండి.నెట్‌ఫ్లిక్స్‌ద గుడ్ లాయర్ (ఫ్రెంచ్ సినిమా) -- నవంబర్ 09ద బాడీ (ఇంగ్లిష్ వెబ్ సిరీస్) -- నవంబర్ 11నెవర్ సరండర్ (ఇండోనేసియన్ సినిమా) -- నవంబర్ 12మిరాకిల్స్ ఆఫ్ ఈఆర్ (కొరియన్ వెబ్ సిరీస్) -- నవంబర్ 12దాయిరా (హిందీ మూవీ) -- నవంబర్ 13రణబాలి (తెలుగు సినిమా) -- నవంబర్ 13హార్ట్ ల్యాండ్ (కెనడియన్ వెబ్ సిరీస్) -- నవంబర్ 13కంక్ ఆన్ సినిమా (ఇంగ్లిష్ మాక్యుమెంటరీ) -- నవంబర్ 15అమెజాన్ ప్రైమ్ వీడియోజైలర్ 2 (తెలుగు డబ్బింగ్ సినిమా) -- నవంబర్ 12వైబ్ (హిందీ చిత్రం) -- నవంబర్ 13జియో హాట్‌స్టార్పుష్పకవిమానం (తెలుగు వెబ్ సిరీస్) -- నవంబర్ 12స్టూడెంట్ ఆఫ్ ద ఇయర్: ఆఫ్టర్ డార్క్ (హిందీ వెబ్ సిరీస్) -- నవంబర్ 13జీ5బ్లైండ్ గేమ్ (హిందీ సినిమా) -- నవంబర్ 11
బాంద్రా (తెలుగు డబ్బింగ్ మూవీ) -- నవంబర్ 13అఫ్రాతఫ్రీ (మరాఠీ చిత్రం) -- నవంబర్ 13మిర్గయ 1.5 (బెంగాలీ) -- నవంబర్ 13

ఆ హీరో మార్కెటింగ్ ప్లాన్ అదిరిపోతుంది



ప్రస్తుత చిత్ర పరిశ్రమలోని ఆర్థిక, క్రియేటివ్ సవాళ్లపై ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తన విశ్లేషణను ఓ ఇంటర్వ్యూలో వివరించారు. పెద్ద హీరోలు అధిక పారితోషికం తీసుకుంటూ, భారీ బడ్జెట్ చిత్రాలలోనే నటించాలనే ఒత్తిడిని ఎదుం్కంటు న్నారని ఆర్జీవీ అభిప్రాయపడ్డారు. ప్రేక్షకులు వారి నుంచి అధిక అంచనాలను పెట్టుకోవడం దీనికి కారణం అన్నారు. ఉదాహరణకు, మన ఇండస్ట్రీ పెద్ద హీరోలు 127 అవర్స్ వంటి ప్రయోగాత్మక చిత్రం చేస్తే ప్రేక్షకులు రిసీవ్ చేసుకుంటారా.? అన్నది ప్రశ్నార్థకం. స్టార్‌డమ్ అంటే కేవలం నటుడి స్క్రీన్ ప్రజెన్స్ అని, కథ కంటే కాస్టింగ్ ఫ్యాక్టర్ ముఖ్యమని ఆర్జీవీ పేర్కొన్నారు.బాలీవుడ్ స్టార్ ఆమీర్ ఖాన్ అనుసరించిన వినూత్న మార్కెటింగ్ వ్యూహాన్ని వర్మ ప్రస్తావించారు. ఆమీర్ గజిని వంటి పెద్ద హిట్ తర్వాత, తారే జమీన్ పర్ వంటి చిన్న, ఆర్ట్-హౌస్ సినిమాను తక్కువ బడ్జెట్‌తో నిర్మించి, దానిని గజిని అమ్మిన ధరలో 10వ వంతుకే అమ్మేశారు. ఈ లాజిక్ ప్రకారం, తక్కువ ధరలో అమ్మి, తక్కువ వసూళ్లు వచ్చినా సినిమా విజయం సాధించినట్లు అవుతుంది, దానివల్ల పెట్టుబడిపై రాబడి పెరుగుతుంది. ఇది భారతీయ సినీ పరిశ్రమలో చాలా మంది అనుసరించని లాజిక్ అని ఆర్జీవీ అన్నారు. భారీ బడ్జెట్ కారణంగా రాధే శ్యామ్ వంటి చిత్రాలు ఆశించిన విజయం సాధించలేదని, బాహుబలి మాత్రం నటులు హిందీ ప్రేక్షకులకు తెలియకపోయినా, భారీ విజువల్స్ కారణంగా విజయం సాధించిందని ఆయన తెలిపారు. ఆర్జీవీ తన సొంత చిత్రాలైన శివ, సత్యలను ఉదాహరణగా చూపుతూ, తనకు ఆనందం కలిగించిన కథలనే తక్కువ బడ్జెట్‌తో, వాస్తవిక లొకేషన్లలో, పక్కా ప్లాన్ తో తీశానని వివరించారు.సినిమాకు ఏం అవసరమో దానికే ఖర్చు చేశానని, డబ్బు ఆదా చేయాలనే ఉద్దేశ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. చిత్ర పరిశ్రమలో చాలా మందికి ఆడియన్స్ టేస్ట్ గురించి తక్కువ అవగాహన ఉంటుందని, ఒక సినిమా ఎందుకు హిట్ అవుతుందో లేదా ఫ్లాప్ అవుతుందో అర్థం చేసుకోలేరని ఆర్జీవీ అన్నారు. అలాగే చిల్డ్రన్ ఆఫ్ హెవెన్ అనే ఇరానియన్ చిత్రాన్ని ఇండియాలో తార రం పం పేరుతో రీమేక్ చేసిన విధానాన్ని వివరిస్తూ, అసలు సినిమా వెనుక ఉన్న ఉద్దేశ్యం (“పిల్లల కోసం సినిమా తీయడం”) మారిపోయి, వ్యాపార లాభాల కోసం ప్రయత్నించినప్పుడు ఎలాంటి నష్టాలు సంభవిస్తాయో ఆర్జీవీ ఉదహరించారు. హానెస్టీ అలాగే మెయిన్ పాయింట్ నుంచి డైవర్ట్ అవ్వడం వల్ల చిత్రనిర్మాతలకు నష్టం వాటిల్లుతుందని ఆయన చెప్పారు. విభిన్న చిత్రాలు విజయం సాధిస్తుండటాన్ని బట్టి, ప్రేక్షకులు ఏదైనా చూస్తారని స్పష్టమవుతోందని, కాబట్టి చిత్రనిర్మాతలు తమ సొంత నమ్మకాన్ని అనుసరించడమే సరైన మార్గమని ఆర్జీవీ అన్నారు.

‘సినిమా కోసం జట్టు కత్తిరించుకున్నా- మా అమ్మకు అది నచ్చలేదు’- సాయి పల్లవి



కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్, సాయిపల్లవి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం ‘ఓ.ఎం. (ఆపరేషన్ మోల్)’. ఎర్రచందనం స్మగ్లింగ్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమాలో నటి సాయిపల్లవి ఐపీఎస్ అధికారిణి నిత్యా రెడ్డిగా అలరించనున్నారు. రాజ్‌కుమార్ పెరియసామి దీనికి డైరెక్టర్?గా వ్యవహరిస్తున్నారు. అయితే ఈ సినిమాలో రియల్? పోలీస్ అధికారిణిగా కనిపించేందుకు సాయిపల్లవి తన జుత్తు ను పొట్టిగా కత్తిరించుకున్నారట! ఆ విషయం తెలిసి తన తల్లిదండ్రులు షాక్?కు గురైనట్లు సాయిపల్లవి తాజాగా ఓ ఇంటర్వ్యూలో చెప్పారు.
నా జుట్టు చూసి షాకయ్యారు: సాయిపల్లవి‘నేను జుత్తు కత్తిరించుకున్న తర్వాత మా అమ్మకు వీడియో కాల్ చేశాను. నా షార్ట్ హెయిర్ చూసి ఆమె షాకయ్యారు. వెంటనే కోపంతో కాల్ కట్ చేశారు. ఆ తరువాత మా నాన్న’విగ్ పెట్టుకున్నావా’ అని అడిగితే, నిజంగానే జుత్తు కత్తిరించుకున్నానని చెప్పాను. దీంతో ఆయన మా అమ్మకు సర్దిచెప్పడానికి కొన్ని రోజులపాటు కష్టపడాల్సి వచ్చింది. ఆ తరువాతే మళ్లీ అమ్మ నాతో మాట్లాడటం మొదలుపెట్టింది. వేరే డైరెక్టర్‌కానుంది. మొదట ఈ సినిమాకు ‘ఓం’ అనే పేరును ఖరారు చేశారు. అయితే అడిగి ఉంటే నేను షార్ట్ హెయిర్‌కు ఒప్పుకొనేదాన్ని కాదు. రాజ్‌కుమార్ అడగడం వల్లే అంగీకరించాను. ఆయన నా పాత్ర రిఫరెన్స్ కోసం ఐపీఎస్ అధికారిణి మెరిన్ జోసెఫ్ ఫొటో చూపించారు’ అని సాయిపల్లవి వివరించారు. మమ్ముట్టి మరో కీలక పాత్రలో నటిస్తున్న ‘ఓ.ఎం’ నవంబరు 20న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది. మొదట ఈ సినిమాకుకానుంది. మొదట ఈ సినిమాకు ‘ఓం’ అనే పేరును ఖరారు చేశారు. అయితే ‘ఓం’ అనే పేరును ఖరారు చేశారు. అయితే సెన్సార్ బోర్డు సూచన మేరకు టైటిల్‌ను మార్చారని సాయిపల్లవి వివరించారు.యంగ్ మ్యూజిక్ సెన్సేషన్ సాయి అభ్యంకర్ స్వరాలు అందించారు. వండర్?బార్ ఫిల్మ్, ఆర్?టేక్ స్టూడియోస్? బ్యానర్లపై ధనుష్, శ్రద్ధా అగర్వాల్, అజ్మత్ జగ్మాగ్ సంయుక్తంగా నిర్మించారు. నవంబరు 20న వరల్డ్?వైడ్?గా గ్రాండ్?గా రిలీజ్ కానుంది.

ఆ సమస్య వాళ్ళ కొన్ని సంవత్సరాలు డిప్రెషన్ లోకి వెళ్లా



నటి బిందు మాధవి తన సినీ ప్రస్థానం, వ్యక్తిగత జీవితంలో ఎదుర్కొన్న సవాళ్లు, ముఖ్యంగా ప్రేమ విషయంలో డిప్రెషన్‌తో పోరాడిన అనుభవాలు, మరియు తెలుగు చిత్ర పరిశ్రమకు తిరిగి రావాలనే తన ఆశయాలను ఇండియాగ్లిట్జ్ తెలుగుకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఆమె వెల్లడించిన విషయాలు సినీ ప్రియులను ఆకట్టుకుంటున్నాయి. మోడల్‌గా తన కెరీర్‌ను ప్రారంభించిన బిందు మాధవి, మొదట చెన్నైకి వెళ్లి మోడలింగ్ చేశారు. ఆ తర్వాత సెగ అనే సినిమా ద్వారా ఆమె సినీ రంగ ప్రవేశం చేశారు.తెలుగులో ఆవకాయ్ బిర్యానీ చిత్రం ఆమెకు ఒక బ్రేక్ అని చెప్పవచ్చు. ఈ సినిమా తర్వాత ఆమె హైదరాబాద్‌కు షిఫ్ట్ అయ్యారు, ఆమె తండ్రి ప్రభుత్వ ఉద్యోగి కావడంతో గుంటూరు, విజయవాడలో పనిచేసేవారు. బిందు మాధవి హైదరాబాద్‌లో స్థిరపడాలని భావించడంతో ఆమె తండ్రి కూడా ట్రాన్స్‌ఫర్ చేయించుకొని వచ్చారు. అయితే, తెలుగులో ఆమె ఆశించిన స్థాయిలో సరైన పాత్రలు లభించలేదు. కేవలం పక్కన నిలబడటం, నవ్వడం, ఒక పాటలో కనిపించడం వంటి పాత్రలే వస్తూ ఉండేవని, వాటి పట్ల తనకు ఆసక్తి లేదని ఆమె స్పష్టం చేశారు. అవకాశాలు బ్రేక్ తీసుకోవాల్సి వచ్చింది. దీనికి గల కారణాలను వివరిస్తూ, ఆమె వ్యక్తిగత సమస్యల కారణంగా డిప్రెషన్‌తో బాధపడినట్లు తెలిపారు.అప్పుడు తనకు వచ్చిన అవకాశాలతో తాను సంతృప్తిగా లేనని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆవె తిరిగి చెన్నైకి వెళ్లి అక్కడ ఆడిషన్స్ ఇచ్చి తమిళ చిత్రాలలో అవకాశాలు సంపాదించారు. తమిళంలో తనకు లభించిన పాత్రలతో ఆమె సంతోషంగా ఉన్నానని పేర్కొన్నారు. అయితే, తమిళంలో కెరీర్ పీక్ స్టేజ్‌లో ఉన్నప్పుడే ఆమె సుమారు మూడు నుండి నాలుగు సంవత్సరాలు బ్రేక్ తీసుకోవాల్సి వచ్చింది. దీనికి గల కారణాలను వివరిస్తూ, ఆమె వ్యక్తిగత సమస్యల కారణంగా డిప్రెషన్‌తో బాధపడినట్లు తెలిపారు.

రైతులను యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం ఆదుకోవాలి

■ అఖిల భారత రైతు కూలి సంఘం పెద్దపల్లి జిల్లా పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి మల్లేశం



పెద్దపల్లి, నవంబర్-19, ప్రజాబలం ప్రతినిధి: పాలకుర్తి మండలం కన్నాల గ్రామంలో అఖిల భారత రైతు కూలి సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుండేటి మల్లేశం పర్యటించారు. ఈ సందర్భంగా ఎల్ నీ నో ప్రభావం వల్ల వర్ష భావం పరిస్థితి ఏర్పడి భూగర్భ జలాలు అడుగంటి రైతు పండించిన అన్ని రకాల పంటలు కాపు పొట్టు దశలో దెబ్బతిని పంట దిగుబడి తగిపోయి రైతులు నష్టాల్లో ఉన్నారన్నారు. రాబోయే రోజుల్లో త్రాగునీరు సాగునీరు పశుగ్రాసం విద్యుత్తు కొరతలు ఏర్పడకుండా వెంటనే యుద్ధ ప్రతిపాదిక శ్రేష్ట క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కరువు సహాయక కార్యాచరణ ప్రణాళికను ప్రకటించాలని, పంటలు వేయని వారికి మరియు పంటలు వేసి నష్టపోయిన రైతులకు తగిన నష్టపరిహారం ప్రకటించాలని కోరారు. పనులు లేక ఇబ్బందులు పడుతున్న వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని పంట రుణాలు మాఫీ చేయాలని వ్యవసాయ కూలీలను కూలీలకు ఉపాధి ప్యాకేజీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

తక్షణమే కరువు జిల్లాగా ప్రకటన చేయాలని ,
కరువు సహాయక ప్రణాళికను ప్రకటించాలనీ,
సాగు చేయని రైతులకు ఎకరాకు పదివేల చొప్పున పంటలు వేసి నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని తదితర డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో గుండేటి శంకరయ్య పెసరి మల్లేష్ గొల్ల రాజ కొమురయ్య రాజేశం లు పాల్గొన్నారు.

భూ సరిహద్దుల గుర్తింపులో నిర్లక్ష్యం వద్దు



■ యాదారం, తుర్కపల్లిలో సర్వే పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం నవంబర్ 19: భూ వివాదాలకు తావులేకుండా భూముల సరిహద్దులను కచ్చితంగా నిర్ధారించాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అధికారులకు సూచించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ పునఃసర్వేలో భాగంగా గురువారం శామీర్‌పేట మండల లోని యాదారం, తుర్కపల్లి గ్రామాల్లో ఆయన పర్యటించి సర్వే పనుల పురోగతిని పరిశీలించారు.
ఈ సందర్భంగా రైతులతో నేరుగా మాట్లాడి వారి భూముల వివరాలు, సరిహద్దుల గుర్తింపు ప్రక్రియపై ఆరా తీశారు. సర్వేకు సంబంధించి ప్రతి రైతుకు పూర్తి అవగాహన కల్పించాలని, భూముల హద్దులను క్షేత్రస్థాయిలో పరిశీలించి కచ్చితమైన వివరాలు నమోదు చేయాలని సర్వేయర్లకు దిశానిర్దేశం చేశారు.
పట్టాదారు పాస్‌బుక్‌లోని భూ ఆధార్ నంబరు ఆధారంగా ఆన్‌లైన్‌లో భూమి ప్రాంతాన్ని గుర్తిస్తున్నట్లు తహసీల్దార్ శ్రీనివాస్ వివరించారు. సర్వే సమయంలో రైతులకు ఎదురయ్యే సందేహాలను నివృత్తి చేస్తూ, పనులను సమన్వయంతో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.
కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ భానుచందర్, సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.

బీమా పథకంపై ప్రజలకు అవగాహన కల్పించాలి

■ ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా భరోసాలి

■ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాపై అలియాబాద్‌లో శిక్షణ



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం నవంబర్ 19: అర్హులైన కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ శిరీష కృష్ణారెడ్డి సూచించారు. గురువారం ఆమె అధ్యక్షతన మున్సిపాలిటీ కార్యాలయంలో పథకంపై శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
పథకం నిబంధనల ప్రకారం ప్రతి కుటుంబం నుంచి సంపాదించే సభ్యుల్లో ఒకరికి మాత్రమే బీమా కల్పిస్తారని అధికారులు వివరించారు. బీమా పొందిన వ్యక్తి మరణిస్తే నామినీలకు రూ.5 లక్షల పరిహారం అందుతుందని తెలిపారు. 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నవారు అర్హులని, ఆధార్ కార్డు, వయస్సు ధ్రువీకరణ పత్రాల ఆధారంగా నమోదు చేస్తారని పేర్కొన్నారు.అలియాబాద్ మున్సిపాలిటీలోని 20 వార్డుల్లో ప్రత్యేక నమోదు శిబిరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వృద్ధులు, దివ్యాంగులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతి కేంద్రంలో డేటా ఎంట్రీ ఆపరేటర్‌తో పాటు హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలని, ప్రతి శిబిరానికి ఒక ఇన్‌ఛార్జి, ఐదు కేంద్రాలకు ఒక పర్యవేక్షకుడిని నియమించాలని తెలిపారు.నామినీల వివరాలు, బీమా పరిహారం పంపిణీ నిష్పత్తి తదితర అంశాలను దరఖాస్తుల్లో తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచించారు. ఆన్‌లైన్, మొబైల్ యాప్ ద్వారా దరఖాస్తు చేసే విధానంపై సిబ్బందికి అవగాహన కల్పించారు. పథకంపై ప్రచార వాహనాలు, ముద్రణ, ఎలక్ట్రానిక్ మాధ్యమాలు, ప్రజాప్రతినిధులు, క్షేత్రస్థాయి సిబ్బంది ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని అధికారులు సూచించారు.
కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సాంబశివరావు, మున్సిపల్ కమిషనర్ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ లబ్ధిదారులు దళారుల మోసాలకు గురికావద్దు
డబ్బులు అడిగితే కఠిన చర్యలు తప్పవు

■ సర్పంచ్ శ్రీలతఏటూరు నాగారం



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 19ఏటూరు నాగారం :ఏటూరు నగరం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు మాట్లాడుతూఆసరా పింఛన్లు పొందుతున్న వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు మరియు అర్హులైన ప్రతి ఒక్కరికీ ముఖ్య విజ్ఞప్తి. ప్రభుత్వం అందించే ఆసరా పింఛన్ అనేది పేద ప్రజల హక్కు. ఈ పింఛన్లు మంజూరు చేయించడం కోసం గానీ, పింఛన్ ఇప్పిస్తామని గానీ ఎవరైనా దళారులు, మధ్యవర్తులు డబ్బులు అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వకండి. అని ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసిన ఏటురునాగారం సర్పంచ్ కాకులమర్రి శ్రీలత.
ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని అక్రమంగా డబ్బులు వసూలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని. ఇలాంటి అక్రమ వసూళ్లకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం ఎవరైనా దళారులు డబ్బులు అడిగితే నా దృష్టికి తీసుకురావాలని సర్పంచ్ తెలియజేశారు
ప్రజల హక్కులను కాపాడటం మా బాధ్యత. పేద ప్రజల సంక్షేమమే మా లక్ష్యం. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండండి. దళారులను ప్రోత్సహించకండి. మీకు ఎలాంటి సమస్య ఎదురైనా నేరుగా మా దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు


చదువుతో పాటు ఆత్మరక్షణ విద్యకు ప్రాధాన్యత..

■ శ్రీ చైతన్య స్కూల్ ప్రత్యేక చొరవ



వేములవాడ ప్రజాబలం (ప్రతినిధి నవంబర్ -19) :వేములవాడ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థుల చదువుతో పాటు శారీరక దృఢత్వం, మానసిక వికాసం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే లక్ష్యంతో ప్రత్యేకంగా కరాటే తరగతులను నిర్వహిస్తున్నారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, ధైర్యసాహసాలు, ఆత్మరక్షణ నైపుణ్యాలను పెంపొందించేందుకు పాఠశాల యాజమాన్యం తీసుకుంటున్న ఈ చొరవ అభినందనీయం.ఈ సందర్భంగా కరాటే శిక్షకుడు ఎం ఏ మన్నన్ మాట్లాడుతూ నేటి కాలంలో విద్యార్థులకు కరాటే ఎంతో అవసరమని, ముఖ్యంగా ఆత్మరక్షణతో పాటు శారీరక ఆరోగ్యం, మానసిక దృఢత్వానికి కరాటే ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థులకు కరాటే నేర్పించే అవకాశం లభించడం తనకు ఎంతో సంతోషంగా ఉందని, దీని ద్వారా విద్యార్థులకు ఆరోగ్య ప్రయోజనాలతో పాటు తనకు ఉపాధి కూడా లభిస్తోందని ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సుదేశి కుమారి మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా అన్ని రంగాల్లో రాణించాలన్నదే తమ పాఠశాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్యతో పాటు క్రీడలు, కరాటే వంటి శారీరక కార్యకలాపాలను ప్రోత్సహిస్తూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని పేర్కొన్నారు .విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని చదువుతో పాటు క్రీడలు, ఆత్మరక్షణ విద్యకు సమాన ప్రాధాన్యత ఇస్తున్న శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం కృషి ప్రశంసనీయం. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే కాకుండా ఆరోగ్యవంతమైన, క్రమశిక్షణ కలిగిన భావి పౌరులుగా తీర్చిదిద్దేందుకు దోహదపడతాయి. విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి బాటలు వేస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని తల్లిదండ్రులు, పట్టణ ప్రజలు అభినందిస్తున్నారు

శ్రీమంతశీ కార్యక్రమంలో పాల్గొన్న
యువ నాయకుడుపట్టం విజయ్



వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 19 (ప్రజాబలం) : నవపేట్ మండలశీ మీనపల్లి ఆడబిడ్డ శ్రీమంత కార్యక్రమం లో పాల్గొని ఆశీర్వదించినట్టు పట్నం విజయ్ తెలిపారు పుట్టింటి నుండి సారే తీసుకొని వచ్చిన తల్లిదండ్రులు కార్యక్రమాన్ని పూర్తిచేసి సంతోషం వ్యక్తపరచినట్టు తెలిపారు కార్యక్రమానికి వచ్చిన బంధుమిత్రులు శ్రేయోభిలాషులు తల్లిదండ్రులు కాబోతున్న వారిని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆశీర్వదించినట్టు యువ నాయకుడు పట్నం విజయ్ తెలిపారు

మర్వల్లి కోహిర్ శ్రీనివాస్ గృహప్రవేశ కార్యక్రమానికి
విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 19 (ప్రజాబలం) : మర్వల్లి మండలంవికారాబాద్ జిల్లా: మర్వల్లి వాస్తవ్యులు కోహిర్ శ్రీనివాస్ నూతన గృహ ప్రవేశశీ మరియు తన పిల్లల నూతన వస్త్రాధారణ కార్యక్రమంలో పాల్గొన్న వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ నూతన గృహ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, మర్వల్లి మాజీ జెడ్పిటిసి మధుకర్, మండల ప్రెసిడెంట్ రావులపల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, ఆధ్వర్యంలో నూతన గృహ ప్రవేశ కార్యక్రమం లో పాల్గొన్నట్టు తెలిపారు నూతన గృహప్రవేశ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ రమేష్ మరియు మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, మోహన్ రెడ్డి, మాజీ మండల యూత్ ప్రెసిడెంట్ మధు, కోపరేట్ నెంబర్ యాదయ్య, ఎక్కిలి రాజు, శ్రీను, రామోజీశ్రీనివాస్ రెడ్డిబి ఆర్ఎస్ పెద్దలు సీనియర్ నాయకులు యువకులు బంధుమిత్రులు స్నేహితులు శ్రేయోభిలాషులు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నట్టు తెలిపారు

పేద వధువు వివాహానికి
మద్దతు నిచ్చిన వెస్సో



హైద్రాబాద్ నవంబర్ 19:(ప్రజాబలం ప్రతినిధి)పశ్చిమ గోదావరి జిల్లా: పాలకొల్లుకు చెందిన పట్నాల బసవ నాగేంద్ర బాబు వృత్తి రీత్యా ట్రైలర్. కుట్టు పని ద్వారా వచ్చే పరిమిత ఆదాయం తో కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె వాణి నాగలక్ష్మి సావిత్రి(32) మానసిక వైకల్యంతో బాధపడుతున్నారు. సుమారు ఆరు సంవత్సరాల క్రితం చిన్న కుమార్తె వివాహం జరిపించ డానికి కూడా ఈ కుటుంబం ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంది. ఆ సమయంలో కూడా వెస్సో ట్రస్ట్ అందించిన పాక్షిక ఆర్థిక సహాయం ఈ కుటుంబానికి ఎంతో ఆసరాగా నిలిచింది. స్థానిక నాయకులు, విశ్రాంత ఉపాధ్యాయులు గురజాపు వెంకట బ్రహ్మానంద రావు (బ్రహ్మాజీ) వెస్సో ట్రస్ట్ దృష్టి కి తీసుకురాగా, స్పందించిన వెస్సో ట్రస్టీలు గౌరవ దాతల సహకారం తో 56,000 ఆర్థిక సహాయం అందజేసినట్లు ట్రస్ట్ అధ్యక్షుడు బంగారు తాతారావు తెలిపారు.

ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు
ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



వేములవాడ ప్రజాబలం ప్రతినిధి (నవంబర్ -19) : వేములవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠశాల నిర్వహణ బాధ్యతలు చేపట్టడంతో పాటు తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి తమ ప్రతిభను చాటుకున్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాల ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులు రాజా రత్నం బహుమతులు అందజేసి అభినందించారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిది ద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలక మని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్, కోటేశ్వర్, సలాం, బాలకృష్ణ, హమీద్, జ్యోతి, శిరోమణి, రమా దేవి, ఉమారాణి, భూదేవి తదితరులు పాల్గొన్నారు

భారతదేశ ఉక్కు మహిళకు అక్షర నివాళి



అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 19 (ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా :ఇందిరమ్మ భారత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ధైర్యశాలి!ఇంతటి మహోన్నత నాయకత్వం దేశ చరిత్రలో చెరగని ముద్ర వేసింది,దివంగత ఇందిరా గాంధీ, సేవలు భారతదేశ అభివృద్ధికి స్ఫూర్తిదాయకం,రాజకీయాల్లో ధైర్యం, సంకల్పం, నాయకత్వానికి నిలువెత్తు నిదర్శనం! గాంధీ కుటుంబ వారసత్వంతో దేశానికి విశిష్ట సేవలందించిన మహనేత!ప్రజాసేవే పరమావధిగా దేశ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించిననాయకురాలు,ధైర్యానికి ప్రతీకగా, భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా చరిత్ర సృష్టించినమహనీయురాలు, భారతదేశ మాజీ ప్రధానమంత్రి, స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ కి ఘన నివాళులు,ఆమె ఆశయాలు, దేశసేవ, నాయకత్వ స్ఫూర్తి, భావితరాలకు ఎల్లప్పుడూ)మార్గదర్శకంగా నిలవాలని ఆకాంక్షిస్తు
ఇట్లు,
ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు) వైస్ చైర్మన్, ఆందోల్--జోగిపేట మున్సిపాలిటీ....

చలికాలం తీసుకోవలసిన జాగ్రత్తలు

■ ప్రొఫెసర్ లిల్లీ మేరి



హైదరాబాద్ నవంబర్ 19 (ప్రజాబలం ప్రతినిధి): రాత్రి 7 గంటలకే రోడ్లన్నీ నిర్మానుష్యం... ఉదయం 9:00 కొట్టనిదే రోడ్లెక్కని జనం... నగరం గజగజ వణికి పోతుంది. ఎన్ని తుప్పట్లు కప్పుకున్న స్వెటర్లు వేసుకున్న చలిని తట్టుకోవటం కష్టంగా మారింది. వారం రోజులుగా కనిష్ట ఉష్ణోగ్రతలు బాగా తగ్గిపోతున్నాయి. పగలు కూడా చలిపెరగడంతో జనం అస్వస్థత గురవుతున్నారు. జలుబు, దగ్గు, గొంతు నొప్పి, ఫ్లూ జ్వరం, ఆయాసం లాంటి కేసులు పెరుగుతున్నాయి. ఆస్తమా, అలర్జీ బ్రాంకైటీస్,నిమోనియా తదితర శ్వాస కోస వ్యాధుల బారిన పడుతున్నారు. రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిపై వైరస్ త్వరగా దాడి చేస్తుందని కుత్బుల్లాపూర్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రొఫెసర్ లిల్లీ మేరి హెచ్చరిస్తున్నారు.

● చలితో పొడిబాడుతున్న చర్మం...

వాతావరణ మార్పులతో చల్లటి గాలులకు చర్మం తెల్లగా పొడిబారుతోంది. పెదవులు పగిలిపోయి ముఖం కాంతి హీనంగా మారుతుంది. అరికాలు పగిలి నానా అవస్థలతో ఇబ్బంది పడుతున్నారు. శరీరంలో తేమ శాతం తగ్గిపోవడంతో చర్మం రక్షణ శక్తి తగ్గిపోవడం వల్ల దురదలు ఎక్కువవుతున్నాయి. అంతేకాకుండా చేతులపై పగుళ్లు మాదిరిగా తెల్లటి గీతలు ఏర్పడతాయని లిల్లీ మేరీ వివరిస్తున్నారు. ఈ తరహా సమస్యలు మధుమేహం రోగులకు వస్తే ఇబ్బందులు ఉంటాయని, అవి త్వరగా నయం కాకపోవటం వల్ల ఇన్ఫెక్షన్ పెరుగుతుందని ప్రొఫెసర్ లిల్లీ మేరి పేర్కొన్నారు. ఎక్కువవుతున్నాయి.

● చలికాలం.. పరీక్షాకాలం

శరీరంలో తేమ శాతం తగ్గటం వలన మహిళల హార్మోను సమస్యలు ఉత్పన్నమవుతాయి. మధుమేహం, థైరాయిడ్ వ్యాధి గస్తులకు చలికాలం పరీక్ష కాలం. ఇలాంటి వారికి అరచేతులు పగిలిపోయి చేతులు పొడిబారుతుంటాయి. సున్నితంగా ఉండే శరీరం త్వరగా పొడిబారి పోతుంది. పాదాలు, పెదవులు పగులుతుంటాయి. సబ్బులు, షాంపూలు, దుస్తుల విషయములో అప్రమత్తంగా ఉండాలి. ముఖ్యంగా కళ్ళు సున్నితంగా ఉండటం వల్ల అక్కడ శరీరం పొడిబారుతుంది. చేతులు త్వరగా డ్రై అవుతాయి. ఎప్పటికప్పుడు ముఖాన్ని శుభ్రపరుచుకునేందుకు క్లీనింగ్ మిల్క్ పౌడర్ ను ఉపయోగించుకోవాలని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఆచార్యులు లిల్లీ మేరి తెలిపారు.

పాటించాల్సిన జాగ్రత్తలు:

వేడి నీటితో స్నానం చేయకూడదు. జుట్టును వదులుగా ఉంచుకోవాలి . సబ్బు కంటే శనగపిండి, సుండి పిండి ఉపయోగించాలి. సబ్బు వాడటం తప్పనిసరి అయితే గ్లిజరిన్ సబ్బులను మాత్రమే వాడాలి. స్నానం చేయగానే వెంటనే పొడి గుడ్డతో తుడుచుకొని మసాజ్ చేసుకోవాలి. వాహనాలు నడిపేవారు చేతులకు గ్లౌజులు, కాళ్లకు షూ, స్వెటర్లు, హెల్మెట్ ఉపయోగించి చలికాలంలో జాగ్రత్తలను పాటించాలి.
చలికాలంలో శరీరానికి మాయిశ్చరైజర్లు, క్రీం బేస్డ్ వ్యాజిలిన్ లు ఉపయోగించడం మంచిది. వీటిని ముఖానికి, చేతులకు, కాళ్లకు రాసుకోవడం వల్ల చర్మశీ మృదువుగా ఉంటుంది. ఎన్నో రకాల మాయిశ్చరైజర్లు అందుబాటులో ఉన్నాయి. రోజు పడుకునే ముందు నిద్ర లేవగానే మాయిశ్చరైజర్లు రాసుకోవాలి. చలికాలం వేధించే మరో సమస్య పెదాలు పగిలి రక్తం కారటం. అందుకే పెదాలకు వ్యాజిలిన్, లిప్ గార్డ్ లాంటివి రాసుకోవాలి అని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఆచార్యులు లిల్లీ మేరి తెలిపారు.

భారతరత్న ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్



జూబ్లీహిల్స్ (ప్రజాబలం ప్రతినిధి) నవంబర్ 19 : భారతదేశ తొలి మహిళా ప్రధాన మంత్రి, భారతరత్న, స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని రహమత్ నగర్ డివిజన్ ఎస్పీఆర్ హిల్స్‌లోని ఇందిరాగాంధీ విగ్రహానికి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా దేశానికి ఇందిరా గాంధీ అందించిన సేవలను, దేశ ఐక్యత, సమగ్రత కోసం వారు చేసిన కృషిని స్మరించుకున్నారు. దేశ అభివృద్ధి కోసం ఆమె తీసుకున్న సాహసోపేత నిర్ణయాలు, ప్రజాసేవలో ఆమె చూపిన నాయకత్వం నేటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భవాని శంకర్ , రహమత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు గ్యార నాగరాజు కార్మిక నగర్ డివిజన్ అధ్యక్షురాలు అండలమ్మ , నాగార్జున రెడ్డి గారు, తీన్‌సారి మహేష్ అంతయ్య , విజయ్ తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు
తదితరులు పాల్గొన్నారు.

రాంపూర్ గ్రామంలో సీసీ రోడ్డు పనులు

■ ప్రారంభించిన సర్పంచ్ ఈసం జనార్ధన్



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 19ఏటూరునాగారం :తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) గారి ఆదేశాల మేరకు, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలతో, ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవులపల్లి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో రాంపూర్ (అగ్రహార్) గ్రామంలో నూతనంగా సీసీ రోడ్లను ముళ్లకట్ట సర్పంచ్ ఈసం జనార్దన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామంలో రహదారి సౌకర్యాలను మెరుగుపరచడం ద్వారా ప్రజల రోజువారీ రాకపోకలకు ఇబ్బందులు తొలగి, సౌకర్యవంతమైన ప్రయాణానికి మార్గం సుగమం కానుందని నాయకులు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రహదారులు ఎంతో కీలకమని, ప్రజల అవసరాలను గుర్తించి మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.
గ్రామాల అభివృద్ధి, ప్రజా సౌకర్యాల మెరుగుదలే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు సమిష్టిగా కృషి చేస్తామని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు, యువజన నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

తుక్కాపూర్ గ్రామ రైతుల సాగునీటి సమస్యపై ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ



■ వేదికపైనే హామీ కాదు.. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి లేఖ రాయడంపై రైతుల హర్షం.. ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

కొల్చారం, నవంబర్ 19(ప్రజాబలం): ప్రతినిధి :కొల్చారం మండలం తుక్కాపూర్ గ్రామ రైతాంగం ఎదుర్కొంటున్న సాగునీటి సమస్య పరిష్కారానికి మంజీరా నదిపై చెక్‌డ్యామ్ నిర్మించాలని చేసిన విజ్ఞప్తికి ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి తక్షణమే స్పందించడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.
బుధవారం తుక్కాపూర్ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన ప్రారంభోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డికి గ్రామ సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు సభా వేదికపై గ్రామ రైతాంగం తరఫున మంజీరా నదిపై చెక్‌డ్యామ్ నిర్మించాలని కోరారు. రైతుల విజ్ఞప్తిని సానుకూలంగా తీసుకున్న ఎమ్మెల్యే వెంటనే రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి లేఖ రాయడం పట్ల గ్రామ రైతులు సంతోషం వ్యక్తం చేశారు.
రైతుల సాగునీటి అవసరాలను గుర్తించి తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డికి తుక్కాపూర్ గ్రామ రైతాంగం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది.

ఇందిరమ్మ కుటుంబ బీమా పథకానికి నేటి నుంచి ఆన్‌లైన్ నమోదు



వేములవాడ ప్రజాబలం ప్రతినిధి (నవంబర్ 19): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి అర్హులైన వారి నుంచి ఈ నెల 20వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన కుటుంబ సభ్యులకు ఈ పథకం వర్తించనుండగా, ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించనున్నారు.వేములవాడ పట్టణంలోని 28 వార్డుల్లో ప్రత్యేక నమోదు కేంద్రాలను ఏర్పాటు చేశారు. అర్హులైన వారు తమకు కేటాయించిన వార్డు నమోదు కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. నమోదుకు కావాల్సిన పత్రాలు రేషన్ కార్డు, దరఖాస్తుదారుడి ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు, మొబైల్ నంబర్ తీసుకురావాలి.అర్హులైన ప్రతి ఒక్కరూ అవసరమైన పత్రాలతో తమ వార్డులోని నమోదు కేంద్రానికి హాజరై ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసు కోవాలని వేములవాడ మున్సిపల్
కమిషనర్ కోరారు

స్వీట్లను అధికంగా తినడాన్ని తగ్గించలేకపోతున్నారా.. ఇలా చేస్తే ఆ అలవాటును



టైప్-1 మధుమేహం ఉన్నవారు కూడా తమ వృత్తిపరమైన లక్ష్యాలను సాధిస్తూ చురుకైన జీవితాన్ని గడపవచ్చని పలువురు ప్రముఖుల అనుభవాలు నిరూపిస్తున్నాయి. గాయకుడు నిక్ జోనాస్, క్రికెటర్ వసీం అక్రమ్, మోడల్ లీలా మోస్, టెన్నిస్ ఆటగాడు అలెగ్జాండర్ జ్వెరెవ్ వంటి వారు ఈ వ్యాధితో జీవిస్తూ తమ రంగాల్లో రాణిస్తున్నారు. టైప్-1 మధుమేహం అనేది స్వయం ప్రతిరక్షక వ్యాధి. ఇందులో శరీరంలోని రోగనిరోధక వ్యవస్థ క్లోమగ్రంథిలో ఇన్సులిన్ ఉత్పత్తి చేసే కణాలపై దాడి చేస్తుంది. ఫలితంగా శరీరంలో ఇన్సులిన్ ఉత్పత్తి తగ్గిపోతుంది లేదా పూర్తిగా ఆగిపోతుంది. సాధారణంగా చిన్నతనం లేదా యుక్తవయసులో గుర్తించినప్పటికీ, ఏ వయసులోనైనా ఇది వచ్చేందుకు అవకాశాలు ఉంటాయి. ఈ వ్యాధి ఉన్నవారు జీవితాంతం ఇన్సులిన్ తీసుకుంటూ, రక్తంలో చక్కెర స్థాయిలను క్రమం తప్పకుండా పరీక్షించుకోవాలి.
అమెరికా గాయకుడు, నటుడు నిక్ జోనాస్‌కు 13 ఏళ్ల వయసులో టైప్-1 మధుమేహం ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఇన్సులిన్ చికిత్స, నిరంతర గ్లూకోజ్ పర్యవేక్షణ ద్వారా ఆయన వ్యాధిని నియంత్రిస్తున్నారు. పాకిస్థాన్ నటుడు ఫవాద్ ఖాన్‌కు 17 ఏళ్ల వయసులో ఈ వ్యాధి బయటపడింది. వేగంగా బరువు తగ్గడం, విపరీతమైన దాహం, తరచూ మూత్రవిసర్జన వంటి లక్షణాలు కనిపించాయి. నటి సోనమ్ కపూర్‌కు కూడా యుక్తవయసు నుంచే ఈ వ్యాధి ఉంది. పాకిస్థాన్ మాజీ క్రికెటర్ వసీం అక్రమ్‌కు 1997లో 30 ఏళ్ల వయసులో మధుమేహం నిర్ధారణ అయింది. అయినప్పటికీ ఆయన అంతర్జాతీయ క్రికెట్‌ను కొనసాగించారు. నటుడు కమల్‌హాసన్ కూడా క్రమబద్ధమైన జీవనశైలి, వ్యాయామం, యోగా ద్వారా ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకుంటున్నారు. బ్రిటిష్ మోడల్ లీలా మోస్ 12 ఏళ్ల వయసులో ఈ వ్యాధి బారిన పడ్డారు. 2021లో మిలాన్ ఫ్యాషన్ వీక్‌లో ఇన్సులిన్ పంప్‌తో ర్యాంప్‌పై నడిచి అవగాహన కల్పించారు. జర్మనీ టెన్నిస్ క్రీడాకారుడు అలెగ్జాండర్ జ్వెరెవ్‌కు నాలుగేళ్ల వయసులోనే మధుమేహం నిర్ధారణ అయింది. పోటీల సమయంలో గ్లూకోజ్ స్థాయిలను పర్యవేక్షిస్తూ, అవసరమైనప్పుడు ఇన్సులిన్ తీసుకుంటున్నారు.గ్లూకోజ్‌ను బట్టి ఇన్సులిన్..టైప్-1 మధుమేహ నియంత్రణలో జీవితాంతం ఇన్సులిన్ తీసుకోవడం అత్యంత ముఖ్యం. కొందరు రోజూ పలుమార్లు ఇంజెక్షన్లు తీసుకుంటే, మరికొందరు ఇన్సులిన్ పంపులను ఉపయోగిస్తారు. ఆహారం, రక్తంలో చక్కెర స్థాయిలు, వ్యాయామం వంటి అంశాలను బట్టి ఇన్సులిన్ మోతాదును వైద్యులు నిర్ణయిస్తారు. రక్తంలో గ్లూకోజ్‌ను వేలి ద్వారా పరీక్షించుకోవచ్చు లేదా చర్మం కింద అమర్చే నిరంతర గ్లూకోజ్ పర్యవేక్షణ పరికరాలను ఉపయోగించవచ్చు. కార్బొహైడ్రేట్లు రక్తంలో చక్కెరను ప్రభావితం చేస్తాయి కాబట్టి వాటి పరిమాణాన్ని తెలుసుకుని, ఇన్సులిన్ మోతాదుతో సమన్వయం చేసుకోవాలి. వ్యాయామం కూడా చక్కెర స్థాయిలను మారుస్తుంది. నడక, పరుగు, ఈత వంటి వ్యాయామాలతో చక్కెర తగ్గుతుంది. అందుకే వ్యాయామానికి ముందు, తర్వాత రక్తంలో గ్లూకోజ్‌ను పరీక్షించుకోవాలి.చక్కెర తగ్గితే లక్షణాలు ఎలా ఉంటాయి..?ఇన్సులిన్ ఎక్కువగా తీసుకోవడం, భోజనం మానేయడం లేదా వ్యాయామానికి తగిన మార్పులు చేసుకోకపోవడం వల్ల రక్తంలో చక్కెర ప్రమాదకరంగా తగ్గుతుంది. దీనిని హైపోగ్లైసీమియా అంటారు. చెమటలు పట్టడం, వణుకు, ఆకలి, తల తిరగడం, గుండె వేగంగా కొట్టుకోవడం, గందరగోళం వంటి లక్షణాలు కనిపిస్తాయి. తీవ్రమైతే స్పృహ కోల్పోవడం లేదా మూర్ఛ వంటివి వచ్చే అవకాశం ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల కోసం వెంటనే పనిచేసే గ్లూకోజ్ పదార్థాలను వెంట ఉంచుకోవాలని వైద్యులు సూచిస్తారు. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడంతోపాటు హెచ్‌బీఏ1సీ, మూత్రపిండాలు, కంటి ఆరోగ్యం, నరాలు, రక్తపోటు, కొలెస్ట్రాల్ స్థాయిలను పర్యవేక్షించాలి. టైప్-1 మధుమేహాన్ని ప్రస్తుతం పూర్తిగా నయం చేయడం లేదా నివారించడం సాధ్యం కాకపోయినా, సరైన ఇన్సులిన్ చికిత్స, నిరంతర పర్యవేక్షణతో సమర్థవంతంగా నియంత్రించవచ్చు. ప్రతి ఒక్కరి చికిత్స అవసరాలు వేర్వేరుగా ఉంటాయి కాబట్టి ప్రముఖుల అనుభవాలను అందరికీ వర్తించే వైద్య సూచనలుగా భావించకూడదు.

■ పండుగల సమయంలో ఇళ్లలో స్వీట్ల డబ్బాలు సాధారణంగా ఉంటాయి. ముఖ్యంగా కాజు కట్లీ వంటి మిఠాయిలను ఒకటి తిన్నాక మరొకటి తినకుండా ఆపుకోవడం చాలామందికి కష్టంగా ఉంటుంది. దీనికి కేవలం మనసు నియంత్రణ లేకపోవడమే కారణం కాదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. చక్కెర, కొవ్వు కలిసిన ఆహారం మెదడులోని ఆనందానికి సంబంధించిన వ్యవస్థలను ప్రేరేపిస్తుంది. దీంతో మరో ముక్క తినాలనే కోరిక కలుగుతుంది. పండుగ స్వీట్లను పూర్తిగా మానేయాల్సిన అవసరం లేదని, కొన్ని చిన్న మార్పులతో వాటిని పరిమితంగా ఆస్వాదించవచ్చని వారు సూచిస్తున్నారు.

స్వీట్లను ఎలా తినాలి..?మొదటగా ఒకేసారి ఎక్కువ స్వీట్లు తీసుకుని తినకుండా, ఒక్కో ముక్క మాత్రమే ప్లేటులో పెట్టుకోవాలి. స్వీట్ల డబ్బా పక్కనే పెట్టుకుని పదేపదే తీసుకోవడం వల్ల తెలియకుండానే ఎక్కువ తినే అవకాశం ఉంటుంది. అందుకే ఒక ముక్కను తీసుకుని దానిని నెమ్మదిగా ఆస్వాదిస్తూ తినాలి. ఇలా చేయడం వల్ల తినే పరిమాణంపై అవగాహన ఉంటుంది. ఇష్టమైన కాజు కట్లీ లేదా ఇతర మిఠాయిని కూడా ఆలోచించి, పరిమితంగా తినే అలవాటు ఏర్పడుతుంది.
గింజలు, విత్తనాలతో తినండి..రెండో సూచనగా స్వీట్లతోపాటు గింజలు లేదా విత్తనాలు తీసుకోవాలని చెబుతున్నారు. బాదం, వాల్‌నట్స్ వంటి గింజలు, వివిధ విత్తనాల్లో ప్రొటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు, పీచు పదార్థాలు ఉంటాయి. ఇవి కడుపు నిండిన భావనను కలిగించి, వెంటనే మరో స్వీట్ తినాలనే కోరికను తగ్గించడంలో తోడ్పడతాయి. దీనివల్ల స్వీట్ ఆరోగ్యకరమైన ఆహారంగా మారిపోతుందని కాదు. మొత్తం ఆహారం మరింత తృప్తినిచ్చేలా ఉండడమే దీని ఉద్దేశం.
తగినంత నీరు కూడా తాగాలి..మూడో సూచన తగినంత నీరు తాగడం. ముఖ్యంగా భోజనం లేదా చిరుతిండి తీసుకునే ముందు నీరు తాగడం మంచిదని సూచిస్తున్నారు. కొన్నిసార్లు దాహాన్ని ఆకలిగా పొరబడే అవకాశం ఉంటుంది. శరీరానికి తగినంత నీరు అందకపోతే ఏదైనా తినాలనిపిస్తుంది. అందుకే మరో స్వీట్ లేదా చిరుతిండి తీసుకునే ముందు కొద్దిగా నీరు తాగి, నిజంగా ఆకలిగా ఉందా లేదా అని గమనించాలి. పండుగ తర్వాత స్వీట్లను పూర్తిగా మానేయడం ఈ సూచనల ఉద్దేశం కాదు. వాటిని పరిమితంగా, స్పృహతో తింటూ ఆరోగ్యకరమైన అలవాట్లను కొనసాగించడమే
ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు.



"తామర వత్తులతో లక్ష్మీ కటాక్షం, జిల్లేడు వత్తులతో సంతాన ప్రాప్తి"! - ఏ వత్తి వెలిగిస్తే ఏ ఫలితం ఉంటుందంటే!



కార్తిక మాసంలో ఇళ్లు, ఆలయాల్లో దీపాల కాంతులు విరజిమ్ముతాయి. తెల్లవారుజామునే లేచి స్నానాలు ఆచరించి, తులసి కోట దగ్గర దీపం వెలిగించడం నుంచి సాయంత్రం వేళ ఇంటి ముందు ప్రమిదలు పెట్టడం వరకు ఈ నెలంతా దీపారాధనకు ఎంతో ప్రాధాన్యం ఉంటుంది. ముఖ్యంగా కార్తిక పౌర్ణమి రోజున నదులు, చెరువులు, ఆలయ ప్రాంగణాలు దీపకాంతులతో కళకళలాడుతాయి. పిండి దీపాలు, ఉసిరి దీపాలు, అరటి దొప్పల్లో దీపాలు వెలిగించి దీపదానం చేస్తారు. అయితే ఈ దీపారాధనలో ఉపయోగించే వత్తులకు కూడా ప్రత్యేకతలు ఉన్నాయని తెలుసా? ఒక్కో రకం వత్తి వెనుక ఒక్కో ఆచారం, విశ్వాసం దాగి ఉంది. మరి ఆ వత్తుల విశిష్టతలేమిటో తెలుసుకుందాం.

ఏ వత్తి దేనికి ప్రత్యేకం?

దీపం వెలిగించడానికి సాధారణంగా పత్తి వత్తులను ఉపయోగిస్తాం. అయితే సంప్రదాయ పూజల్లో మరికొన్ని రకాల వత్తులకూ ప్రాధాన్యం ఉంది.పత్తి వత్తులు : దూదితో తయారుచేసే ఈ వత్తులను నిత్యం ఇంట్లో దీపారాధనకు ఉపయోగిస్తారు. వీటితో దీపం వెలిగించడం వల్ల ఇంట్లో సుఖశాంతులు, ఐశ్వర్యం వెల్లివిరుస్తాయని భక్తుల విశ్వాసం.

తామరతూడు వత్తులు: తామర కాడ నుంచి తీసిన నారతో వీటిని తయారుచేస్తారు. తామర లక్ష్మీదేవికి ప్రతీకగా భావిస్తారు. అందుకే ఈ వత్తులతో దీపం వెలిగిస్తే అమ్మవారి అనుగ్రహం లభించి, ఆర్థిక ఇబ్బందులు తొలగుతాయని నమ్ముతారు.అరటి నార వత్తులు: అరటి చెట్టు కాండం నుంచి తీసిన నారతో వీటిని తయారుచేస్తారు. వీటిని వెలిగించడం వల్ల పితృదేవతల ఆశీస్సులు లభిస్తాయని, సంతాన ప్రాప్తి, వంశాభివృద్ధి కలుగుతాయని కొన్ని ప్రాంతాల్లో విశ్వసిస్తారు.జిల్లేడు వత్తులు: తెల్ల జిల్లేడు పూల నుంచి వచ్చే దూదితో వీటిని తయారుచేస్తారు. గణపతి, శివుడి పూజల్లో వీటికి ప్రాధాన్యం ఉంది. ఈ వత్తులతో దీపం వెలిగిస్తే విఘ్నాలు తొలగి, శుభాలు కలుగుతాయని భక్తుల నమ్మకం.కొత్త వస్త్రపు వత్తులు: కొత్త నూలు వస్త్రాన్ని పసుపు లేదా కుంకుమ కలిపిన నీటిలో తడిపి ఆరబెట్టి వీటిని తయారు చేస్తారు. వీటితో దీపం వెలిగించడం సౌభాగ్యానికి, శుభప్రదమైన ఆరంభాలకు సంకేతంగా భావిస్తారు.ఇవేకాకుండా నిలువు వత్తి, అడ్డ వత్తి, పువ్వు వత్తి, రుద్రాక్ష వత్తి, గోపురం వత్తి, శివలింగ వత్తి, అష్టదళ పద్మ వత్తి వంటి వివిధ ఆకారాల్లో కూడా దాదాపు 26 రకాల వత్తులను తయారు చేస్తారు.

ఎన్ని వత్తులతో దీపం వెలిగించాలి?

దీపారాధనలో వత్తుల సంఖ్యకూ ప్రత్యేక స్థానం ఉంది. సాధారణంగా నిత్య పూజలో రెండు వత్తులను కలిపి దీపం వెలిగిస్తారు. ఐదు వత్తులతో దీపం వెలిగించడం పంచభూతాలకు ప్రతీకగా భావిస్తారు. మరికొన్ని ప్రాంతాల్లో ఏడు వత్తులతో దీపారాధన చేసే సంప్రదాయం ఉంది. అయితే వత్తుల సంఖ్య విషయంలో ప్రాంతాన్ని బట్టి ఆచారాలు మారుతుంటాయి. 365 వత్తులు ఏడాది పుణ్యఫలానికి సంకేతం! కార్తిక పౌర్ణమి రోజున 365 వత్తులను ఒకేసారి వెలిగించడం ప్రత్యేక ఆచారం. ఏడాది పొడవునా ప్రతిరోజూ దీపం వెలిగించడం సాధ్యం కానివారు ఈ విధంగా 365 వత్తులను వెలిగిస్తుంటారు. సంవత్సరంలోని 365 రోజులకు గుర్తుగా ఒక్కో వత్తిని వెలిగించి, ఏడాది మొత్తం దీపారాధన చేసిన ఫలితం పొందవచ్చని భక్తుల విశ్వాసం.

కుంభ వత్తి అఖండ జ్యోతికి ప్రతీక

కార్తీక పౌర్ణమి రోజున ఉసిరికాయపై లేదా మట్టి ప్రమిదలో మందంగా తయారుచేసిన వత్తిని వెలిగిస్తారు. దీనినే కుంభ వత్తి లేదా అఖండ వత్తి అని పిలుస్తారు. ఈ దీపాన్ని వెలిగించడం వల్ల అష్టైశ్వర్యాలు కలుగుతాయని భక్తుల నమ్మకం. కొన్ని ప్రాంతాల్లో ఈ దీపారాధనను ప్రత్యేక పూజా విధానంతో నిర్వహిస్తారు.

దీపానికి ఏ నూనె వాడాలి?

దీపారాధనలో ఆవు నెయ్యి, నువ్వుల నూనెకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. లక్ష్మీదేవి, విష్ణుమూర్తి పూజల్లో నెయ్యి దీపం వెలిగించడం శుభప్రదమని భావిస్తారు. శివుడు, గణపతి, శని దేవుడి పూజల్లో నువ్వుల నూనెతో దీపం వెలిగించే సంప్రదాయం కొన్ని ప్రాంతాల్లో ఉంది. అయితే పూజా విధానాలు కుటుంబ సంప్రదాయాలను బట్టి మారుతుంటాయి.

ఏ గ్రహ దోషానికి ఏ పండు దానం చేయాలి? బృహన్నారదీయం చెప్పిన ఫలదాన రహస్యం ఇదే!



హైందవ సంప్రదాయంలో దానధర్మాలకు విశిష్టమైన స్థానం ఉంది. ముఖ్యంగా కార్తిక మాసంలో చేసే దానాల వలన కోటి జన్మల పాపాలు పోతాయని, మోక్షప్రాప్తి కలుగుతుందని విశ్వాసం. అయితే మనం చేసే దానధర్మాలతో నవగ్రహ దోషాలు కూడా పోతాయంటే అది ఇంకా అద్భుతం కదా! విశేషించి కార్తిక మాసంలో పళ్లను దానం చేస్తే గ్రహ దోషాలు పోతాయని అంటారు. ఏ పండుతో, ఏ గ్రహ దోషం పోతుందో తెలుసుకుందాం.నవగ్రహ దోషాలు మానవ జీవితాన్ని దుర్భరం చేస్తాయి. ఎంత కష్టపడినా ఫలితం రాకపోవడం, ఆర్థిక సమస్యలు, రుణబాధలు, సంతానలేమి, అనారోగ్య సమస్యలకు కారణం గ్రహ దోషాలే! జ్యోతిష్య శాస్త్ర పరంగా నవగ్రహ దోష నివారణకు ఫలదానం విశేషమైన ఫలితాన్ని ఇస్తుంది. గ్రహ దోషాల నివృత్తికి, నవగ్రహాలను ప్రసన్నం చేసుకోవడం ప్రధానం. నవగ్రహ దోషాలు తొలగించుకోవడానికి ఫలదానం ఎంత ప్రధానమైనదో 'బృహన్నారదీయం' లో వివరించి ఉంది. మరి నవగ్రహ దోష నివారణకు ఫలదానం ఎలాంటి ఫలితాన్ని ఇస్తుంది? ఏ గ్రహ దోషానికి ఏ ఫలాన్ని దానం చేయాలనే విశేషాలు ఇప్పుడు చూద్దాం.ఒక్కో గ్రహానికి ఒక్కో ఫలంనవగ్రహాలు 9. గ్రహాధిపతి ఆదిత్యునితో మొదలు పెట్టి కేతువుతో ముగిసే 9 గ్రహాలు వాటి వాటి స్థానాలను అనుసరించి అపుడప్పుడు జాతకునికి దోషాలను కలిగిస్తుంటాయి. అలాంటప్పుడు ఆయా గ్రహాల అనుకూలత కోసం ఏ గ్రహానికి ఏ ఫలం దానం ఇవ్వాలో చూద్దాం.సూర్యాయ మాతులుంగంచ చంద్ర కదళీఫలంకుజయ దాడిమీ ఫలం బుధాయ ఆమ్రఫలం తథాగురవే పనసంచైవ శుక్రాయ ఖర్జూరకం తథాశనయే జంబూ ఫలం చైవ రాఘవే నారికేళకంకేతవే మాతులింగంచ ఫలన్యేతాని కల్పయేతఅని బృహన్నారదీయంలో వివరించి ఉంది. ఈ శ్లోకం ప్రకారంగా ఏ గ్రహ దోషానికి ఏ ఫలాన్ని దానం ఇవ్వాలో చూద్దాం.సూర్యుడునవగ్రహాలకు అధిపతి సూర్యుడు. ఆరోగ్య ప్రదాత అయిన సూర్య గ్రహం అనుకూలత లేకపోతే అనారోగ్య సమస్యలు వేధిస్తాయి. వృత్తి పరంగా పురోగతి ఉండదు. సూర్య గ్రహ దోషం ఉన్నవారు ఆదివారం రోజు మాతులుంగ ఫలం అంటే దబ్బపండును దానంగా ఇవ్వడం వలన సూర్యుని అనుగ్రహాన్ని పొందవచ్చుచంద్రుడుచంద్రుడు మనఃకారకుడు. చంద్ర గ్రహ దోషం ఉంటే మానసిక ప్రశాంతత లోపిస్తుంది. చంద్రుని అనుగ్రహం కోసం సోమవారం రోజు కదళీఫలం అంటే అరటి పండును దానంగా ఇవ్వడం వల్ల చంద్రుని అనుగ్రహం పొందవచ్చుకుజుడుకుజ గ్రహ దోషం వలన వివాహం కావడంలో ఆలస్యం, సంతానం కలగక పోవడం వంటి ఇబ్బందులు ఉంటాయి. కుజుని అనుగ్రహం పొందడానికి మంగళవారం రోజు దాడిమీ ఫలం అంటే దానిమ్మ పండును దానంగా ఇవ్వడం వలన జాతకంలో కుజ దోష ప్రభావం తగ్గుతుంది బుధుడుజాతకంలో బుధుడు దోష యుక్తమై ఉండి, విద్య ఉద్యోగ, వ్యాపారాల్లో ప్రతికూల ఫలితాలు వస్తుంటే బుధవారం రోజు మామిడిపళ్లను దానంగా ఇవ్వడం వలన బుధ గ్రహ దోషం తొలగి అన్నింటా అనుకూలిస్తుంది గురుడుజాతకంలో గురుబలం తక్కువగా ఉండి, వివాహ సంబంధమైన సమస్యలు అధికంగా ఉంటే, వాటిని తొలగించుకునేందుకు గురువారం తాంబూలంలో పనసపండును ఉంచి దానంగా ఇవ్వడం వల్ల గురుగ్రహం అనుకూలత పెరిగి శుభాలు చేకూరుతాయి. శుక్రుడుతకరీత్యా శుక్రగ్రహ దోషం ఉంటే ఆ దోషాన్ని తొలగించుకునేందుకు శుక్రవారం ఖర్జూర పండ్లను తాంబూలంలో ఉంచి దానంగా ఇస్తే విశేషమైన ధనయోగం సిద్ధిస్తుంది. అంతేకాదు కళారంగంలో కూడా మంచి పురోభివృద్ధి ఉంటుంది.శని భగవానుడు ఏలినాటి శని, అర్ధాష్టమ శని, అష్టమ శని, కంటక శని, సప్తమ శని, వ్యయ శని అనేవి గోచారపరంగా సిద్ధించే శని దోషాలు. ఈ దోషాలు తొలగించుకోవడానికి శనివారం జంబూ ఫలం అంటే నేరేడు పండ్లను తాంబూలంలో ఉంచి దానంగా ఇవ్వడం వలన గోచారరీత్యా కలిగే అన్ని రకాల శని దోషాల నుంచి విముక్తి పొందవచ్చు.

రాహువుజాతకరీత్యా రాహు దోషం ఉంటే విదేశీ ప్రయత్నాలు ఆలస్యం కావడం, విదేశాలకు వెళ్లాలనే కల నెరవేరడంలో జాప్యం జరగడం, స్నేహితులతో ఇబ్బందులు ఎదురు కావడం, అనారోగ్య సమస్యలతో సతమత మవడం వంటి ఇబ్బందులు ఎదురవుతాయి. అలాంటప్పుడు రాహువుకు ప్రియమైన శనివారం రోజు కొబ్బరికాయను దానంగా ఇవ్వడం వలన రాహు గ్రహ దోషం తొలగి సానుకూల ఫలితాలు లభిస్తాయి.వారు మాతులుంగ ఫలం దానం చేయడం వలన విశేషమైన శుభ ఫలితాలు పొందవచ్చు.

శుభ భూయాత్!

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

బలి చక్రవర్తి పాతాళానికి ఎందుకు వెళ్లాడు? భూమిపైకి తిరిగి వచ్చే వరం కథ ఇదే



దీపావళి అమావాస్య మరుసటి రోజు, కార్తిక శుద్ధ పాడ్యమిని బలి పాడ్యమిగా జరుపుకోవడం సంప్రదాయం. ఈ సంప్రదాయం వెనుక శ్రీ మహావిష్ణువు దశావతారాలకు సంబంధించిన పురాణ గాథ ఒకటి ఉంది. ఈ సందర్భంగా అసలు బలి చక్రవర్తి ఎవరు? ఆయన పాతాళానికి ఎందుకు వెళ్లాడు? భూమిపైకి తిరిగి వచ్చే వరం ఆయనకు ఎవరిచ్చారు? అనే విషయాలు తెలుసుకుందాం.తెలుగు పంచాంగం ప్రకారం కార్తిక శుద్ధ పాడ్యమిని బలి పాడ్యమిగా జరుపుకుంటాం. ఈ ఏడాది నవంబర్ 10, మంగళవారం కార్తిక శుద్ధ పాడ్యమి సందర్భంగా ఈ రోజునే బలి పాడ్యమిగా జరుపుకోవాలని పంచాంగకర్తలు సూచిస్తున్నారు. ఈ సందర్భంగా బలి పాడ్యమి విశిష్టత గురించి తెలుసుకుందాం.

ఎవరీ బలి చక్రవర్తి?

శ్రీమద్భాగవతం, విష్ణు పురాణం ప్రకారం మహాభక్తుడైన ప్రహ్లాదుని మనుమడే బలి చక్రవర్తి. తన తాత మాదిరిగానే ఈయన కూడా విష్ణు భక్తుడు. ప్రజారంజకంగా పరిపాలించే గొప్ప పాలకుడు.

స్వర్గాధిపత్యం కోల్పోయిన ఇంద్రుడు

ఒకానొకసారి బలి చక్రవర్తి విశ్వజిత్ యాగం చేసి, విప్రులకు, మహర్షులకు దానధర్మాలు చేసి అత్యంత శక్తిమంతుడై ఇంద్రుడిపై దండెత్తి ఇంద్రలోకాన్ని ఆక్రమిస్తాడు. ఇంద్రుడు స్వర్గాధిపత్యాన్ని కోల్పోవడమే కాకుండా దేవతలు శక్తిహీనులవుతారు. ఆ సందర్భంలో దేవతలంతా కలిసి శ్రీ మహావిష్ణువును ప్రార్థిస్తారు. అప్పుడు శ్రీహరి తాను అవతార స్వీకారం చేసి బలి అహంకారాన్ని అణిచి, దేవతలకు పూర్వ వైభవాన్ని తీసుకు వస్తానని మాట ఇస్తాడు.

శ్రీ మహావిష్ణువు అవతార స్వీకారం

దేవతలకు అభయమిచ్చి నట్లుగానే శ్రీమన్నారాయణుడు కశ్యప ప్రజాపతి భార్య అయిన అదితి గర్భాన జన్మిస్తాడు. పుట్టీపుట్టగానే 5 సంవత్సరాల బాలుడిగా మారిపోతాడు. వామనుడిగా ఉన్న ఈ పిల్లవాడికి తల్లిదండ్రులు ఉపనయన సంస్కారాలు జరిపిస్తారు.

బలి చక్రవరి అశ్వమేధ యాగం

అదే సమయంలో బలి చక్రవర్తి అశ్వమేధ యాగం చేస్తున్నాడని, బ్రాహ్మణులకు భూరి విరాళాలు, దానధర్మాలు చేస్తున్నాడని వామనుడికి తెలుస్తుంది. వెంటనే ఈ వామనుడు బలి యాగం నిర్వహిస్తున్న యాగశాల ప్రాంతానికి చేరుకుంటాడు. వామనుని చూడగానే అతని తేజస్సు చూసి బలి ఆశ్చర్యపోతాడు.ఒకానొకసారి బలి చక్రవర్తి విశ్వజిత్ యాగం చేసి, విప్రులకు, మహర్షులకు దానధర్మాలు చేసి అత్యంత శక్తిమంతుడై ఇంద్రుడిపై దండెత్తి ఇంద్రలోకాన్ని ఆక్రమిస్తాడు. ఇంద్రుడు స్వర్గాధిపత్యాన్ని కోల్పోవడమే కాకుండా దేవతలు శక్తిహీనులవుతారు. ఆ సందర్భంలో దేవతలంతా కలిసి శ్రీ మహావిష్ణువును ప్రార్థిస్తారు. అప్పుడు శ్రీహరి తాను అవతార స్వీకారం చేసి బలి అహంకారాన్ని అణిచి, దేవతలకు పూర్వ వైభవాన్ని తీసుకు వస్తానని మాట ఇస్తాడు.

ఏం కావాలో కోరుకోమంటాడు.

బలి పరవశం

అసలే విష్ణు భక్తుడైన బలి చక్రవర్తి వామన రూపంలో వచ్చింది శ్రీహరి అని గ్రహించి భక్తి పారవశ్యంతో హరి పాదాలు కడిగి ఆయన అడిగిన మూడు అడుగులు నేలను దానంగా ఇవ్వడానికి సిద్ధపడుతారు.ఇంతింతై వటుడింతై చూస్తుండగానే వామన రూపంలో ఉన్న శ్రీహరి మొదటి అడుగుతో భూమిని, రెండో అడుగుతో ఆకాశాన్ని ఆక్రమించి, మూడో అడుగు ఎక్కడ వేయాలని అడుగుతాడు. అప్పుడు బలి చక్రవర్తి సంకోచించకుండా తన శిరసుపై హరి పాదాన్ని మోపమని కోరుతాడు.

అపార జ్ఞాననిధి 'యాజ్ఞవల్క్య జయంతి' విశేషాలు ఇవే!



మన భరతఖండంలో ఎందరో మహర్షులు, ఋషులు తపస్సు చేసి, తమ తపోధనంతో ఈ భూమిని పవిత్రం చేశారు. హిందూ సంప్రదాయంలో ఋషులను వారి తపశ్శక్తి, వారు సాధించిన స్థితిరికి అనుగుణంగా ప్రధానంగా బ్రహ్మర్షులు, దేవర్షులు, మహర్షులు, రాజర్షులు నాలుగు రకాలుగా వర్గీకరించారు. ఇలాంటి మహర్షులలో యాజ్ఞవల్క్యుడు కూడా ఒకరు. ఆయన జయంతి సందర్భంగా ఆ మహానుభావుని గురించి కొంతవరకు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.

వ్యాసుడే యాజ్ఞవల్క్యుడు?

మన పురాణాల ప్రకారం శ్రీ మహావిష్ణువు అవతారమే వ్యాస మహర్షి అని తెలుస్తోంది. మనకు తెలిసినంత వరకు ఒకటే ద్వాపర యుగం లేదా అలాంటి ద్వాపర యుగాలు ఎన్నో ఉన్నాయంట! మహాభారతానికి మూల పురుషుడైన వ్యాస భగవానుడు ప్రతి ద్వాపరంలోను అవతరిస్తాడంట! ఆ విధంగా ముప్పయి మూడో ద్వాపర యుగంలో వ్యాసుడు అపార జ్ఞాననిధి అయిన యాజ్ఞవల్క్యుడిగా అవతరించినట్లుగా వైఖానస ఆగమ శాస్త్రం ద్వారా తెలుస్తోంది.

అపార జ్ఞాన నిధి

యాజ్ఞవల్క్యుడు వైశంపాయుని వద్ద యజుర్వేదాన్ని అభ్యసించారు. సూర్యభగవానుని అనుగ్రహం ద్వారా శుక్ల యజుర్వేదాన్ని పొందినట్టు పురాణాలు చెబుతున్నాయి. ఈయన శతపథ బ్రాహ్మణం, బృహదారణ్యక ఉపనిషత్తు, యాజ్ఞవల్క్య స్మృతి, యోగ యాజ్ఞవల్క్యము అనే ప్రసిద్ధ రచనలు చేసినట్లుగా తెలుస్తోంది.

మిథిలాసభలో విదుషీమణిగా గుర్తింపు

విదేహ దేశపురాజైన జనకుడు నిర్వహించిన బహుదక్షిణ యజ్ఞంలో యాజ్ఞవల్క్యుడు దేశం నలుమూలల నుంచి వచ్చిన గొప్ప తత్వవేత్తలను, పండితులను తన జ్ఞానంతో ఓడించారు. గార్గి అనే విదుషీమణి ప్రశ్నకు సమాధానమిచ్చి తన బ్రహ్మజ్ఞానాన్ని చాటుకున్నారు. జనకమహారాజుచే అనేక సన్మాన సత్కారాలను అందుకున్న బ్రహ్మజ్ఞాని.

జనకుని సభలో జరిగిన యదార్థ ఘటన

యాజ్ఞవల్క్యుడు అవడానికి పేద బ్రాహ్మణుడైనా గొప్ప జ్ఞానం, నీతి నిజాయితీ, తొణకని ఆత్మస్థైర్యం కలిగినవాడు. జనకుని సభలో బ్రహ్మజ్ఞానంపై జరుగుతున్న చర్చలో గెలుపొందితే బలిష్టమైన వేయి పాడి ఆవులని తెప్పించి, వాటి కొమ్ములను బంగారు నాణాలతో అలంకరించి దానంగా ఇవ్వనున్నారని తెలుసుకుని ఆ సభకు వెళ్తాడు.

మనోధైర్యాన్ని ప్రదర్శించిన యాజ్ఞవల్క్యుడు

జనకుని సభలో శాస్త్ర జ్ఞాన సంపన్నులైన అశ్వలుడు, ఆర్త భాగుడు, గార్గి, శాకల్యుడులాంటి వారెంతో మంది అక్కడవున్నా, ముందుకు రావడానికి సాహసించలేక పోతున్నారు. ఆ సమయంలో ఎవరూ ఊహించని విధంగా యాజ్ఞవల్క్య మహర్షి మాత్రం అందుకు సిద్ధపడ్డాడు.

యాజ్ఞవల్క్యుని ప్రశ్నించిన అశ్వలుడు

జనకుని ప్రధాన పురోహితుడైన అశ్వలుడు ముందుకు వచ్చి "యాజ్ఞవల్క్యా! నీవు అందరికంటే గొప్ప వాడినని అనుకుంటున్నావా! ఎవ్వరూ ముందుకు రాకపోయినా నువ్వు ముందుకు వచ్చావు. అసలు నీకు బ్రహ్మతత్వం గురించి తెలుసా?" అని అడిగాడు.

యాజ్ఞవల్క్యుని నర్మగర్భ సమాధానం

ఆశ్వలుని మాటలకు యాజ్ఞవల్క్యుడు "బ్రహ్మజ్ఞానం నాకు తెలియదు. అయినా బ్రహ్మ జ్ఞానానికి వినయంగా వంగి నమస్కరిస్తాను. నేను బీద బ్రాహ్మణుణ్ణి. ఈ ఆవుల అవసరం నాకెంతో వుంది. బ్రహ్మజ్ఞానానికి సంబంధించిన సందేహాలు ఎవరికైనా ఉంటే నా శక్తి మేరకు వాటిని తీర్చడానికి ప్రయత్నిస్తాను" అని అంటూ బ్రహ్మ జ్ఞానం బుద్ధికి అందేది కాదని నర్మగర్భంగా సమాధానమిచ్చాడు.

యాజ్ఞవల్క్యుని ప్రతిభా పాటవం

ఆ సమయంలో ఆశ్వలుడు బ్రహ్మతత్వాన్ని గురించి అనేక ప్రశ్నలు వేయగా వాటన్నిటికీ తడుముకోకుండా యాజ్ఞవల్క్యుడు సమాధానాలు ఇవ్వడం వల్ల చివరకు జనకుడు యాజ్ఞవల్క్యుని విజేతగా ప్రకటించాడు. జనకుని సభ మొత్తం యాజ్ఞవల్క్యునికి జయజయధ్వానాలు పలికింది. అంతటి మహనీయుడి ఆయన జన్మదినం రోజు స్మరించుకోవడం మన కర్తవ్యం.

యాజ్ఞవల్క్య జయంతి ఎప్పుడు?

తెలుగు పంచాంగం ప్రకారం యాజ్ఞవల్క్య జయంతిని ఉత్తర దక్షిణ భారతాల్లో ఆయా సంప్రదాయాకి అనుగుణంగా రెండు విధాలుగా జరుపుకుంటారు. దక్షిణ భారతంలో కార్తిక శుద్ధ దశమి రోజున యాజ్ఞవల్క్య జయంతి జరుపుకోనుండగా, ఉత్తర భారతంలో మాత్రం ఫాల్గుణ శుద్ధ పంచమి రోజు జరుపుకోవడం విశేషం. ఏది ఏమైనా ప్రాంతీయత ఆధారంగా ఈ ఏడాది నవంబర్ 19, గురువారం కార్తిక శుద్ధ దశమి సందర్భంగా ఈ రోజునే యాజ్ఞవల్క్య జయంతి జరుపుకోనున్నాం.

యాజ్ఞవల్క్య జయంతి ఎలా జరుపుకోవాలి?

పురాణాల ప్రకారం వ్యాస మహర్షి అంశయే యాజ్ఞవల్క్యుడని తెలుస్తోంది. వ్యాసుడంటే సాక్షాత్తు శ్రీమన్నారాయణుడే! అందుకే యాజ్ఞవల్క్య మహర్షి జయంతి రోజు శ్రీ మహావిష్ణువును పూజించాలి. విష్ణు సహస్రనామ పారాయణ చేయాలి. యాజ్ఞవల్క్య మహర్షి రచించిన గ్రంథాలలో ఏదో ఒకదాన్ని పారాయణ చేయడం మరీ మంచిది. ఈ విధంగా యాజ్ఞవల్క్య మహర్షి జయంతిని

ఈసారి ఓటర్లు పెరిగారు - 6 లక్షలకు చేరుకున్న ఎమ్మెల్సీ ఓటు దరఖాస్తులు

హైదరాబాద్: రంగారెడ్డి, హైదరాబాద్, మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలకు ఎమ్మెల్సీల ఎన్నిక ప్రక్రియ ఊపందుకుంది. రెండు నెలల క్రితం ఓటర్ల నమోదు ప్రక్రియ ప్రారంభమైంది. మొన్నటి వరకు 2.5 లక్షలుగా ఉన్న దరఖాస్తులు రెండు వారాల్లోనే 6 లక్షలకు చేరుకున్నాయి. కాగా ఎన్నికల అధికారులు దీనిపై ముమ్మరంగా ప్రచారం చేశారు. మరికొన్ని రోజుల్లో తుది జాబితా విడదల అవ్వనుంది. ప్రస్తుతం కొనసాగుతున్న ఎమ్మెల్సీ పదవికాలం మార్చి 29, 2027న ముగియనుంది. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీలు ఈ ఎన్నికలపై ప్రత్యేక దృష్టి సారించాయి.తుది జాబితా విడుదల అప్పుడే!రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ నెల 25వ తేదీన ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రకటించనుంది. తుది ఓటర్ల జాబితాను డిసెంబర్ 30న ముద్రిస్తారు. ఎన్నికల షెడ్యూల్‌ను జనవరి మొదటి వారంలో విడుదల చేయనున్నట్లు సమాచారం. తుది ఓటర్ల జాబితా తర్వాత దరఖాస్తులను పరిశీలించి, ఆమోదించిన దరఖాస్తులతో మరో రెండు అనుబంధ ఓటర్ల జాబితాలను సిద్ధం చేస్తారని అధికారులు చెబుతున్నారు.రికార్డు స్థాయిలో ఓటరు నమోదుగత ఎన్నికల్లో మూడు ఉమ్మడి జిల్లాల్లో అంటే ప్రస్తుత 9 జిల్లాల్లో 156 మండలాల నుంచి 5 లక్షల మంది ఓటర్లుగా నమోదు



చేసుకున్నారు. ఇప్పుడు ఓటర్ల జాబితాలో అదనంగా లక్ష నుంచి రెండు లక్షల మంది చేరే సూచనలు ఉన్నాయని రాజకీయ పార్టీలు అంచనా వేస్తున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు ఓటరు నమోదు దరఖాస్తులపై నిఘాను పెంచారు. 6 లక్షల దరఖాస్తుల్లో ఇప్పటి వరకు కేవలం 2,57,309 దరఖాస్తులు మాత్రమే ఆమోదించారు. 6,330 దరఖాస్తులు తిరస్కరించగా, 3.35 లక్షలు పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది.అప్పుడు కూడా దరఖాస్తు చేసుకోవచ్చుఈ నెల 6 వరకు అందిన దరఖాస్తులను పరిశీలించి, 25వ తేదీన ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటించనున్నట్లు సుదర్శన్ రెడ్డి ఇటీవల తెలిపారు. ముసాయిదా జాబితా ప్రచురించిన తర్వాత ఈ నెల 25 నుంచి డిసెంబరు 10 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌ల సమయంలో కూడా దరఖాస్తు చేసుకోవచ్చునని వెల్లడించారు. అభ్యంతరాలు, క్లెయిమ్‌లను పరిశీలించి వచ్చే నెల 30న పట్టభద్రుల ఓటర్ల తుది జాబితా ప్రచురిస్తామన్నారు. తుది జాబితా ప్రకటించిన తర్వాత నామినేషన్ల గడువు చివరి రోజు వరకు కూడా గ్రాడ్యుయేట్లు ఓటు కోసం దరఖాస్తు చేసుకొనే అవకాశం ఉందని సీఈవో సుదర్శన్ రెడ్డి వివరించారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి బీజేపీ, కాంగ్రెస్? పార్టీలు వారి అభ్యర్థులను ఇదివరకే ఎంపిక చేశాయి. బీఆర్?ఎస్? నుంచి ఇంకా ఎవరినీ బరిలో నిలపలేదు. బీజేపీ నుంచి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడైన ఎన్?.రాంచందర్?రావును ఖరారు చేసినట్లు తెలిసింది. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థిగా ఆయనను ఎంపిక చేసినట్లు సమాచారం. మరికొన్ని రోజుల్లో ఆయన పేరును పార్టీ అధికారికంగా ప్రకటించనుంది.

సజ్జనార్ ఆస్తుల కొనుగోళ్లపై విచారణ జరిపించాలి



హైదరాబాద్, నవంబరు 15: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖ రాశారు. తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసుపై కీలక విషయాలను ప్రస్తావించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వెలుగులోకి వచ్చిన ఫోన్ ట్యాపింగ్ కుంభకోణంలో పలువురు ప్రముఖ రాజకీయ నాయకులు, వీఐపీలు, ఇతర కీలక వ్యక్తుల ఫోన్లపై నిఘా పెట్టినట్లు ఆరోపణలు వచ్చాయని పేర్కొన్నారు.ఈ కేసులో ఎఫ్ఐఆర్ నమోదు కావడంతో పాటు, సజ్జనార్, రామకృష్ణారావు సహా పలువురు ఉన్నతాధికారుల ప్రమేయంపై ఆరోపణలు వచ్చినప్పటికీ, దర్యాప్తు పురోగతి, దాని దిశపై ఇంకా అనేక ప్రశ్నలు మిగిలే ఉన్నాయని రాజాసింగ్ చెప్పుకొచ్చారు. ఈ దర్యాప్తు అసలు లక్ష్యం నుంచి పక్కదారి పట్టిందనే తీవ్రమైన ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. అప్పటి పోలీస్ కమిషనర్ సజ్జనార్ పాత్రపైనా, ఈ కేసులోని అన్ని అంశాలపై నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిగిందా..? లేదా అన్నదానిపైనా అనేక ఆరోపణలు, ప్రశ్నలు తలెత్తుతున్నాయని చెప్పారు. అనుమానాలకు తావివ్వకుండా ఈ అంశాలపై స్వతంత్రంగా, పారదర్శకంగా విచారణ జరగాల్సిన అవసరం ఉందని తెలిపారు.

బాయిలర్ల నిర్వహణపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం



హైదరాబాద్, నవంబర్10: రాష్ట్రంలో బాయిలర్ల నిర్వహణపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బాయిలర్ల సర్టిఫికెట్ల గడువు మరో మూడు నెలలు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మంగళవారం తెలంగాణ ప్రభుత్వం జీవో నంబర్ 465 జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆ ఉత్తర్వుల్లో రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ఇంధన సరఫరాపై తీవ్ర ప్రభావం చూపిందని వివరించింది. దీంతో ఇంధన వినియోగాన్ని సమర్థంగా నిర్వహించేందుకు ప్రత్యేక వెసులుబాటు కల్పిస్తున్నట్లు తెలిపింది.100 టన్నులు, అంతకంటే ఎక్కువ సామర్థ్యం ఉన్న బాయిలర్లకు ఈ వెసులుబాటు వర్తిస్తుందని పేర్కొంది. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో విద్యుత్ కేంద్రాలు, చమురు, గ్యాస్ పరిశ్రమలకు ఊరట కలిగిస్తుంది. అలాగే పెట్రోలియం రిఫైనరీలు, పెట్రోకెమికల్‌తోపాటు ఎరువుల పరిశ్రమలకు వెసులుబాటు కల్పిస్తుంది. 2026, నవంబర్ 30వ తేదీ వరకు మాత్రమే గతంలో విడుదల చేసిన నోటిఫికేషన్ అమలు కానుంది. ఆరు నెలల్లో సర్టిఫికెట్ గడువు ముగిసే బాయిలర్లకు మూడు నెలల పొడిగింపు ఇచ్చింది. భద్రతా ప్రమాణాలు, సాంకేతిక తనిఖీలు మాత్రం తప్పనిసరి అని జారీ చేసిన జీవోలో ప్రభుత్వం స్పష్టం చేసింది.

అక్రమ అండాల సేకరణ వ్యవహారంలో దర్యాప్తు ముమ్మరం - ఒక్కో మహిళకు రూ.65 వేలు!

హైదరాబాద్: అండాల సేకరణ అక్రమ వ్యవహారంలో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా డీఎంహెచ్‌వోల ఫిర్యాదుల మేరకు జూబ్లీహిల్స్, ఫిల్మ్‌నగర్, మియాపూర్, మహంకాళి, మలక్‌పేట పోలీసు స్టేషన్లలో 5 ఐఎఫ్ఆర్‌లు నమోదు చేశారు. ఒయాసిస్ ఫెర్టిలిటీ క్లినిక్స్ నిర్వాహకులపై కేసులు నమోదు చేశారు. పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, బిహార్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి మహిళలను హైదరాబాద్‌కు తీసుకొచ్చి అండాల దానానికి ప్రలోభపెట్టినట్లు విచారణలో గుర్తించారు.ఒక్కో మహిళకు రూ.30 వేల ఇస్తామని ఆశ చూపి ఈ ప్రక్రియకు ఒప్పించినట్లు ఆరోపణ లున్నాయి. అంతేకాకుండా వైద్యుల పర్యవేక్షణ లేకుండానే మహిళలకు హార్మోన్ ఇంజెక్షన్లు ఇచ్చినట్లు అధికారులు గుర్తించారు. ఈ వ్యవహారంలో మహిళలను తీసుకొచ్చే ఫెసిలిటేటర్లతోనూ ప్రత్యేక ఒప్పందాలు చేసుకున్నట్లు వెలుగులోకి వచ్చింది. ఒక్కో మహిళను తీసుకొస్తే రూ.65



వేల వరకు చెల్లించేలా ఒప్పందాలు చేసుకోగా అండాల సంఖ్య, నాణ్యత తగ్గితే ఫెసిలిటేటర్లకు చెల్లించాల్సిన మొత్తంలో 50 శాతం కోత విధించేలా నిబంధనలు పెట్టినట్లు గుర్తించారు. మొత్తం 66 మంది మహిళల నుంచి అండాల సేకరణ చేసినట్లుగా తెలుస్తున్నా, అధికారులకు మాత్రం 47 మంది మహిళలకు సంబంధించిన రికార్డులే లభించాయి. మిగిలిన 19 మంది మహిళల వివరాలను ఏఆర్‌టీ బ్యాంక్ దాచిపెట్టినట్లు దర్యాప్తులో తేలింది. ఇప్పటికే ఈ వ్యవహారంలో మల్కాజిగిరి పోలీసులు మూడు కేసులు నమోదు చేసి, ఎనిమిది మంది నిందితులను అరెస్ట్ చేశారు. భారతీయ న్యాయ సంహితతోపాటు ఏఆర్‌టీ చట్టం కింద కేసులు నమోదు చేశారు. తాజాగా మరో ఐదు కేసులు నమోదుకావడంతో ఈ అక్రమ దందాలో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశముంది. పరారీలో ఉన్న ఇతర నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.క్రమ అండాల సేకరణ వ్యవహారాన్ని తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ అత్యంత తీవ్రంగా పరిగణిస్తూ విచారణను కొనసాగిస్తోంది. ఈ నేపథ్యంలో శుక్రవారం మహిళా కమిషన్ ఎదుట హాజరుకావాలని 8 ఏఆర్‌టీ కేంద్రాలు, అండాల బ్యాంకులకు నోటీసులు జారీ చేయగా, ఆయా సంస్థల ప్రతినిధులు విచారణకు హాజరయ్యారు. ఆ సంస్థల యాజమాన్యాలు స్వయంగా విచారణకు హాజరు కావాలని కమిషన్ స్పష్టంగా ఆదేశించినప్పటికీ, కొన్ని కేంద్రాల నుంచి కేవలం ప్రతినిధులు, సిబ్బంది మాత్రమే హాజరుకావడంపై చైర్?పర్సన్ నేరెళ్ల శారద తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తదుపరి విచారణ తేదీన తప్పనిసరిగా యాజమాన్యాలు వ్యక్తిగతంగా హాజరవుతామని హామీ ఇవ్వడంతో విచారణను వాయిదా వేశారు.శుక్రవారం విచారణలో ఆయా ఏఆర్‌టీ కేంద్రాలు, అండాల బ్యాంకులు సమర్పించిన నివేదికలు, రికార్డులు, డోనర్ల వివరాలను కమిషన్ క్షుణ్ణంగా పరిశీలించింది. ఈ సందర్భంగా డోనర్ల వివరాల్లో పలు అవకతవకలు, అనుమానాస్పద అంశాలు వెలుగులోకి వచ్చినట్లు చైర్?పర్సన్? తెలిపారు. సమర్పించిన వివరాల ప్రకారం సుమారు 90 శాతం మంది డోనర్లు ఇతర రాష్ట్రాలకు చెందినవారని చైర్‌పర్సన్ నేరెళ్ల శారద పేర్కొన్నారు. అండాల దానం చేయడానికి వస్తున్నారని ఆయ ఏఆర్?టీ కేంద్రాలు, అండాల బ్యాంకులు పేర్కొనడం ఆశ్చర్యకరం కలిగించడమే కాకుండా అనేక అనుమానాలకు తావిస్తోందని శారద తెలిపారు.

ఈ-సిగరెట్ల అక్రమ దందాపై ఈగల్ ఫోర్స్ ఉక్కుపాదం! - ఈగల్ డీఎస్పీ

హైదరాబాద్ : హైదరాబాద్‌లో యువత, టీనేజర్లను లక్ష్యంగా చేసుకొని సాగుతున్న నిషేధిత ఈ-సిగరెట్ల అక్రమ దందాపై ఈగల్ ఫోర్స్ ఉక్కుపాదం మోపుతోంది. రాయదుర్గంలోని ఓ అవుట్‌లెట్‌పై దాడిచేసి భారీగా నిషేధిత వేప్స్, విదేశీ సిగరెట్లను స్వాధీనం చేసుకున్నారు. పన్నులు ఎగ్గొట్టి చైనా నుంచి అక్రమంగా దిగుమతి చేసుకుంటూ ర్యాపిడో, ఉబర్, ఓలా వంటి యాప్‌ల ద్వారా గుట్టుచప్పుడు కాకుండా డెలివరీ చేస్తున్నట్లు గుర్తించామని ఈగల్ డీఎస్పీ మధు మోహన్?రెడ్డి తెలిపారు. ఈ అక్రమ దందాపై ఈటీవీ భారత్ ముఖాముఖిలో అనేక వివరాలు వెల్లడించారు. 2019 లో కేంద్ర ప్రభుత్వం వేప్స్, ఈ-సిగరెట్లపై నిషేధం విధించింది. ఈజీ మనీ కోసం కొంతమంది వ్యక్తులు వీటిని చైనా నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. గచ్చిబౌలి, మాదాపూర్, రాయదుర్గం లాంటి ప్రాంతాల్లో



కేరళంకు చెందిన వ్యక్తులు కూల్?డ్రింక్?లు, పెర్?ఫ్యూమ్? షాపుల మాటున వేప్స్, ఈ-సిగరెట్ల దందా పకడ్బందీగా నడుపుతున్నట్లుగా గుర్తించాం. ఆయా షాపులకు సంబంధించి ప్రత్యేక వాట్సప్? గ్రూప్?ను క్రియేట్? చేసుకొని, ఆ గ్రూపులో కస్టమర్లను యాడ్? చేసుకుంటున్నారు. వేప్స్, ఈ-సిగరెట్ల కొత్త స్టాక్? వివరాలు ఆ గ్రూప్?లో పోస్ట్ చేస్తారు. రోజుకో ఫ్లేవర్? ఉందంటూ ఆ గ్రూప్?లో ఎక్కువగా ఉన్న టీనేజర్లను ఆకర్షిస్తున్నారు. కొన్ని షాపులోనే అమ్మకాలు చేస్తుండగా, మరికొన్ని వాట్సప్ ద్వారా ఆర్డర్ తీసుకుని కస్టమర్ లొకేషన్‌కు పోర్టర్ ద్వారా, ర్యాపిడో, ఉబర్ ద్వారా డోర్ డెలివరీ చేస్తున్నట్లు తెలిసింది. పన్నులు చెల్లించకుండా అక్రమమార్గంలో దందా చేస్తున్నారు. మామూలు సిగరెట్ కంటే నాలుగు రెట్ల హానికరమైన నికోటిన్ కలిగి ఉండే ఈ-సిగరెట్ల వల్ల యువత ఆరోగ్యానికెందిన వారు ఎక్కువగా దుబాయిలో ఉంటారు.విస్తరించి ఉన్నట్లుగా తెలుస్తోంది. ఎలాంటి టాక్స్? లేకుండా అక్రమ వ్యాపారం జరుగుతోంది. ఆ బ్యాంకు అకౌంట్లను ఫ్రీజ్? చేస్తున్నాం. ఈ దందా చేసే వారిపై దృష్టి పెడుతున్నాం.

కల్లం మోడ్రన్ రైస్ మిల్స్‌కు ఈడీ షాక్.. రూ.18.33 కోట్ల ఆస్తులు అటాచ్

హైదరాబాద్, నవంబరు 10: కల్లం మోడ్రన్ రైస్ మిల్స్ కేసులో ఈడీ అధికారులు చర్యలు చేపట్టారు. కల్లం పేరిరెడ్డి, కుటుంబ సభ్యులు, అనుచరుల ఆస్తులపై కొరడా ఝుళిపించారు. రూ.18.33 కోట్ల విలువైన స్థిరాస్తులను ఈడీ అధికారులు అటాచ్ చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని ఆస్తులను జప్తు చేశారు. బ్యాంకు రుణాల మోసం కేసులో మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద చర్యలు తీసుకున్నారు. 2010 - 2013 మధ్య ఎస్‌బీహెచ్ నుంచి రూ.24.57 కోట్ల రుణాలను ఈ గ్రూపు సంస్థలు పొందిన విషయం తెలిసిందే. నకిలీ, ఫోర్జరీ ఆస్తిపత్రాలను తనఖాగా కల్లం మోడ్రన్ రైస్ మిల్స్ పెట్టి రుణాలు పొందినట్లు ఈడీ అధికారులు గుర్తించారు.బ్యాంకుకు రూ.18.33 కోట్ల నష్టం కలిగించినట్లు కల్లం మోడ్రన్ రైస్ మిల్స్‌పై ఆరోపణలు ఉన్నాయి. కల్లం మోడ్రన్ రైస్ మిల్స్, శ్రీ రామబ్రహ్మ మోడ్రన్ రైస్ మిల్స్, శ్రీ వినాయక ట్రేడర్స్ పేరుతో రుణాలు తీసుకున్నట్లు ఈడీ అధికారుల దర్యాప్తులో తేలింది. బంధువులు, ఉద్యోగులు, అనుచరుల పేర్లతో సుమారు 26 సంస్థలను నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. మూడు సంస్థల క్యాష్ క్రెడిట్ ఖాతాల నుంచి రూ.23.81 కోట్ల నగదును ఉపసంహరించినట్లు ఈడీ దర్యాప్తులో తేలింది. కార్మికులు, అకౌంటెంట్లు, కల్లం పేరిరెడ్డి పేర్లతో నగదు విత్‌డ్రా చేసినట్లు గుర్తించారు. రుణాల సొమ్ముతోనే పలు స్థిరాస్తులను కొనుగోళ్లు చేసినట్లు దర్యాప్తులో ఈడీ అధికారులు వెల్లడించారు. బంధువులు, అనుచరుల పేర్లకు ఎలాంటి నగదు చెల్లించకుండానే ఆస్తులను బదిలీ చేసినట్లు తెలిపారు.



ఏపీలో తెలంగాణ ఐపీఎస్ అధికారి రాజీవ్ హనుమంతుకు రోడ్డు ప్రమాదం



నెల్లూరు జిల్లా :తెలంగాణ రెవెన్యూ, స్టాంప్‌లు, రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ, 2012 బ్యాచ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ హనుమంతు ప్రయాణిస్తున్న కారు ఆంధ్రప్రదేశ్‌లో రోడ్డు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ఆయనతో పాటు కుటుంబసభ్యులు గాయపడ్డారు. నెల్లూరు జిల్లా అనంతసాగరం మండలం చాపరాళ్లపల్లి సమీపంలోని 565వ నంబర్ జాతీయ రహదారిపై ఈ ప్రమాదం చోటుచేసుకుంది.రాజీవ్ హనుమంతు తన కుటుంబసభ్యులతో కలిసి కారులో తిరుమల శ్రీవారి దర్శనం ముగించుకుని శ్రీశైలం వెళ్తుండగా, మార్గమధ్యంలో వారి కారు ఎదురుగా వచ్చిన ఓ స్కూల్ వ్యాన్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న రాజీవ్ హనుమంతు, ఆయన కుటుంబసభ్యులు గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, పోలీసులు స్పందించి క్షతగాత్రులను తొలుత ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు.

కొండగట్టులో భారీ కుంభకోణం.. రూ.23 కోట్ల నిధులు గోల్‌మాల్?

కొండగట్టు :ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో కోట్ల రూపాయల నిధులు పక్కదారి పట్టినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దాదాపు రూ.23 కోట్ల మేర అవకతవకలు జరిగినట్లు ఆడిట్ నివేదికలో తేలగా, ఈ వ్యవహారంపై ఏళ్ల తరబడి విచారణ ముందుకు సాగకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది.2013-14 నుంచి 2017-18 మధ్య కాలంలో జరిగిన ఆడిట్‌లో ఈ భారీ వ్యత్యాసాలు బయటపడ్డాయి. తొలుత రూ.2.26 కోట్లుగా ఉన్న అభ్యంతరాలు, తదుపరి ఆడిట్‌లలో రూ.23 కోట్లకు చేరినట్లు తెలిసింది. హుండీ ద్వారా వచ్చిన డబ్బులు, ఆర్జిత సేవల టికెట్ల ద్వారా వచ్చిన ఆదాయం పూర్తిగా ఖజానాకు జమ కాలేదని, ప్రసాదాల తయారీకి కొనుగోలు చేసిన సరుకుల లెక్కల్లోనూ భారీ తేడాలు ఉన్నాయని ఆడిట్ విభాగం స్పష్టం చేసింది. ఈ నిధుల దుర్వినియోగానికి ఆలయ ఉద్యోగులే బాధ్యులని తేల్చి చెప్పింది.ఈ అక్రమాలపై విచారణ జరపాలని 2022లోనే అప్పటి ఆలయ ఈవో ఉన్నతాధికారులకు లేఖ రాశారు. దీంతో వేములవాడ ఆలయ ఈవోను విచారణాధికారిగా నియమిస్తూ



అదే ఏడాది ఆగస్టులో ఆదేశాలు జారీ అయ్యాయి. 2025లో మరోసారి ఆదేశాలు ఇచ్చినా, విచారణ మాత్రం అంగుళం కూడా ముందుకు కదలలేదు. ఇటీవల విధుల్లో చేరిన ఓ కొత్త ఉద్యోగి ఈ ఫైల్‌ను గుర్తించి మళ్లీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది.విచారణ నత్తనడకన సాగుతుండగానే, ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉద్యోగుల్లో కొందరు పదోన్నతులు పొంది ఇతర ఆలయాలకు బదిలీ కావడం గమనార్హం. మరికొందరు ఎలాంటి చర్యలు లేకుండానే ఉద్యోగ విరమణ పొందారు. దేవాదాయ శాఖలోని కొందరు అధికారులు ఉద్దేశపూర్వకంగానే విచారణను ఆలస్యం చేస్తూ అవినీతిపరులను కాపాడుతున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.ఇదిలా ఉండగా, గత ఆగస్టులో ఇదే ఆలయంలో రూ.49.29 లక్షల నిధుల దుర్వినియోగానికి సంబంధించి నలుగురు ఉద్యోగులపై శాఖాపరమైన చర్యలు తీసుకున్నారు. ఒకరిని ఉద్యోగం నుంచి తొలగించి, ముగ్గురి ఇంక్రిమెంట్లను నిలిపివేశారు. ప్రస్తుతం ఆలయంలో 60 ఏళ్ల తర్వాత చారిత్రాత్మక చందనోత్సవం నవంబర్ 16 నుంచి జరగనున్న తరుణంలో ఈ భారీ కుంభకోణం మళ్లీ తెరపైకి రావడం చర్చనీయాంశంగా మారింది.

పంచాయతీ నామినేషన్ల వేళ.. అన్నమయ్య జిల్లాలో ఘర్షణలు, పలువురికి గాయాలు



అన్నమయ్య జిల్లా, నవంబర్ 15:
రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో అన్నమయ్య జిల్లాలో ఘర్షణలు చోటుచేసుకున్నాయి.రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో అన్నమయ్య జిల్లాలో ఘర్షణలు చోటుచేసుకున్నాయి. జిల్లాలోని రామాపురం మండలంలోని హసనాపురంలో రెండు వర్గాల మధ్య ఘర్షణలు తలెత్తాయి. సిబ్బాల గ్రామ పంచాయతీకి సంబంధించి.. నామినేషన్లు కొనసాగుతున్న వేళ.. ఇరు వర్గాలు కొట్టుకోవడంతో పలువురికి గాయాలయ్యాయి. అప్రమత్తమైన పోలీసులు.. రంగప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చి.. నామినేషన్ల ప్రక్రియను యథాతథంగా పూర్తి చేయించారు.

రామోజీరావు జయంతి - ఏపీ వ్యాప్తంగా బైక్ ర్యాలీలు

అమరావతి:అక్షర యోధుడు, రామోజీ గ్రూప్ సంస్థల వ్యవ స్థాపకులు, పద్మవిభూషణ్ స్వర్గీయ రామోజీ రావు జయంతి (నవంబర్ 16)ని ఏపీవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామోజీరావు ఆశయాలను స్మరించుకుంటూ ఈనాడు, ఈటీవీ, మార్గదర్శి, కళాంజలి సిబ్బంది ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలు జిల్లాల్లో బైక్ ర్యాలీలు నిర్వహిం చారు.రామోజీరావు జయంతి సందర్భంగా విశాఖపట్నంలో మార్గదర్శి సిబ్బంది, ఖాతాదారులు మారథాన్ నిర్వహి ంచారు. ఆర్కే బీచ్‌లోని కాళీమాత ఆలయం నుంచి వైఎంసీఏ వరకు ఇది సాగింది. ఏలూరులో అశోక స్తూపం నుంచి బైక్ ర్యాలీ నిర్వహించిన ఉద్యోగులు, ఫైర్ స్టేషన్, పాత బస్టాండ్ కూడళ్ల వద్ద మానవహారం చేపట్టారు. గుడివాడలో బైక్ ర్యాలీ అనంతరం బైపాస్ రోడ్డులోని మమత వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు.కొత్త పట్నం బస్టాండ్ నుంచి : ఒంగోలులో డీఎస్పీ రాయపాటి శ్రీనివాస్ జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. కర్నూలు రోడ్డులోని మార్గదర్శి కార్యాలయం నుంచి కొత్తపట్నం బస్టాండ్, కలెక్టరేట్ మీదుగా ఈ ర్యాలీ సాగింది. తెలుగు జాతి పట్ల అంకితభావంతో పనిచేసిన



రామోజీరావు సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని డీఎస్పీ కొనియాడారు. విజయవాడలో పోలీస్ కంట్రోల్ రూమ్ వద్ద ప్రముఖ న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్ బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ బెంజ్ సర్కిల్ మీదుగా కళాంజలి షోరూమ్ వరకు సాగింది.పశ్చిమగోదావరి జిల్లా భీమవరం, తాడేపల్లిగూడెం, తణుకు ప్రాంతాల్లో బైక్ ర్యాలీలు నిర్వహించారు. గుంటూరులో హిందూ కళాశాల మార్గదర్శి కార్యాలయం నుంచి కలెక్టరేట్, బృందావన్ గార్డెన్స్ మీదుగా ర్యాలీ సాగింది. మంగళగిరిలో బస్టాండ్ నుంచి నేతన్న సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురంలో బైక్ ర్యాలీలో పాల్గొన్న సిబ్బంది 'మార్గదర్శి మా విశ్వాసం' అని నినాదాలు చేశారు. తిరుపతిలో సుమారు 15 కిలోమీటర్ల మేర ర్యాలీ ఉత్సాహంగా సాగింది. పల్నాడు జిల్లా నరసరావుపేటలో సిబ్బందికి, ఖాతాదారులకు అల్పా హారం ఏర్పాటు చేశారు.రామోజీరావు అడుగుజాడల్లో : కడప, ప్రొద్దుటూరులో నిర్వహించిన ర్యాలీల్లో సిబ్బంది పాల్గొని రామోజీ రావు సేవలను స్మరించుకున్నారు. కాకినాడ, మచిలీపట్నం, మండపేట, నంద్యాల, అనంతపురం, శ్రీకాకుళం, నెల్లూరు, చిత్తూరు, విజయనగరం తదితర ప్రాంతాల్లో మార్గదర్శి సిబ్బంది భారీ ర్యాలీలు నిర్వహించారు. నీతి, నిజాయితీతో వ్యాపార సంస్థలను నడపటమే కాకుండా సమాజ శ్రేయస్సుకు పాటుపడిన వ్యక్తి రామోజీరావు అని సిబ్బంది కొనియాడారు. ఆయన ఎంతోమంది ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపారని, ఆయన ఆశయాలను, విలువలను భావితరాలకు అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

ఏపీకి జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం - యాక్సెస్ ఈక్వాలిటీలో నం.2

అమరావతి, :సంపదలోనే కాదు సామాన్యుడికి అందే అవకాశాల్లోనూ ఆంధ్రప్రదేశ్ సత్తా చాటుతోంది. ప్రజలకు సేవలు, సౌకర్యాలు అందించడంలో టాప్‌గా నిలిచింది. దేశవ్యా ప్తంగా యాక్సెస్ ఈక్వాలిటీ ఇండెక్స్‌లో రెండో ర్యాంక్‌తో రాష్ట్రం సరికొత్త రికార్డు సృష్టించింది. సామాజిక, ఆర్థిక భద్రతలో దేశంలోనే అగ్రగామిగా నిలిచి అభివృద్ధికి కేరాఫ్‌గా మారింది.ఆర్థిక పరిస్థితులను విశ్లేషించి : అభివృద్ధి అంటే కేవలం సంపద సృష్టి మాత్రమే కాదు ఆ సంపదను ప్రజలకు అందుబాటులో ఉన్న అవకాశాలుగా మలచాలి. ఈ అంశం ప్రాతిపదికగా ఓ.పీ. జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీకి చెందిన సెంటర్ ఫర్ న్యూ ఎకనామిక్ స్టడీస్ రూపొందించిన యాక్సెస్ ఈక్వాలిటీ ఇండెక్స్ ఏఈఐ-2026లో ఏపీ మెరుగైన పనితీరు కనబర్చింది. దేశంలోని 28 రాష్ట్రాల సామాజిక, ఆర్థిక పరిస్థితులను విశ్లేష ించి నివేదికను రూపొందించారు. రిపోర్ట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు 0.66 స్కోరు లభించింది. 0.68 స్కోరుతో గోవా తొలి స్థానంలో నిలవగా సిక్కిం 0.63, కేరళ 0.60, తమిళనాడు, తెలంగాణ 0.57 స్కోర్లతో తర్వాతి స్థానాల్లో



ఉన్నాయి.ఐదు కీలక అంశాలు పరిగణనలోకి : ఈ సూచీ ఆధారంగా ఏపీని ఫ్రంట్ రన్నర్ రాష్ట్రంగా సీఎన్ఇఎస్ గుర్తించింది. రాష్ట్రాల అభివృద్ధిని అంచనా వేయడంలో ఈ సూచీ ఐదు కీలక అంశాలను పరిగణనలోకి తీసుకుంది. ప్రాథమిక మౌలిక సదుపాయాలు, ఆరోగ్య సంరక్షణ, విద్య, సామాజిక-ఆర్థిక భద్రత, న్యాయ సేవల ఆధారంగా రాష్ట్రాల పనితీరును విశ్లేషించింది. ప్రాథమిక మౌలిక సదుపాయాలు, ఆరోగ్య సంరక్షణ, విద్య, సామాజిక-ఆర్థిక భద్రత విభాగంలో ఆంధ్రప్రదేశ్ 0.69 స్కోరుతో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. రెండో స్థానంలో ఉన్న గోవా 0.50 స్కోరుకే పరిమితమైంది. మిగిలిన నాలుగు విభాగాల్లోనూ ఏపీ అగ్రరాష్ట్రాల జాబితాలో చోటు దక్కించుకుంది.దేశంలో 13వ స్థానంలో ఆంధ్రప్రదేశ్ : తలసరి ఆదాయంలో ఆంధ్రప్రదేశ్ దేశంలో 13వ స్థానంలో ఉన్నప్ప టికీ ఆర్థిక స్థాయిని బట్టి అంచనా వేసిన యాక్సెస్ స్కోరు 0.51 మాత్రమే. ఐతే అంచనాలకు మించి 0.15 పాయింట్లు అధికం గా రాష్ట్రం నమోదు చేసింది.ప్రాథమిక మౌలిక సదుపాయాలు, ఆరోగ్య ఆదాయానికి, అవకాశాల కల్పనకు మధ్య ఉన్న ఈ సానుకూల వ్యత్యాసం దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఏపీలోనే అత్యధికంగా నమోదైంది. కేరళ 0.07, హిమాచల్ ప్రదేశ్ 0.06 పాయింట్లతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ప్రజలకు అవసరమైన సేవలు, సౌకర్యాలు ఎంతమేర అందుబాటులో ఉన్నాయన్నదే ఈ సూచీ ప్రధాన ఉద్దేశం. తాగునీరు, పారిశుద్ధ్యం, గృహవసతి, స్వచ్ఛమైన ఇంధనం, వైద్య సదుపాయాలు, విద్య, ఉపాధి, బ్యాంకింగ్, బీమా, పింఛన్లు, న్యాయ సేవల లభ్యతను ఇందులో పరిశీలించారు.

స్థానిక సంస్థల రెండో విడత ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యం: ఏపీ బీజేపీ చీఫ్

అమరావతి, నవంబర్15:
స్థానిక సంస్థల రెండో విడత ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యమని ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ స్పష్టం చేశారు. గతంలో సాధించిన విజయా లను పునరావృతం చేసేలా ఈ ఎన్నికలకు న మాయ త్తమవుతున్నామని తెలిపారు. ఆదివారం రాజధాని అమరావతిలో ఆయన మాట్లాడుతూ.. 2024 అసెంబ్లీ ఎన్నికలతో పాటు ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్ని కల్లో కూటమికి ప్రజలు మద్దతు ఇచ్చారని అన్నారు. ఈ మద్దతు ఈసారి కూడా కొనసాగుతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాలనపై ప్రజల్లో సానుకూల స్పందన తోపాటు విశ్వాసం కూడా పెరుగుతుందని పేర్కొన్నారు.రాష్ట్రాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని పీవీఎన్ మాధవ్ చెప్పారు. అన్ని ప్రాంతాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ నేతల సమన్వయంతో అభ్యర్థుల ఎంపిక, సీట్ల



పంపకాలపై చర్చలు జరిపామని వివరించారు. పంచాయతీ ఎన్నికల మొదటి విడతకు కూడా ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైందని అన్నారు. జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలతో కలిసి క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించామని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి అనే రెండు అంశాలకు సమాన ప్రాధాన్యతను ఇస్తూ డబుల్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ ధీమా వ్యక్తం చేశారు.

అనకాపల్లి జిల్లాలో ముగ్గురి యువకుల మృతి హోం మంత్రి అనిత విచారం

అనకాపల్లి జిల్లా , నవంబరు 15 :
అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం పెనుగొల్లులోని వరాహ నదిలో స్నానానికి దిగి ముగ్గురు యువకులు గల్లంతై, మృతి చెందిన విషయం తెలిసిందే. (ఆదివారం) ఉదయం యువకుల మృతదేహాలు లభ్యమయ్యా యి. యువకుల మృతిపై ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత విచారం వ్యక్తం చేశారు. శనివారం ఈతకు వెళ్లి వరాహ నదిలో యువకులు గల్లంతై, చనిపోయారని తెలిపారు. నిన్న సాయంత్రం నుంచి పోలీసులు, గ్రామస్థుల ఆధ్వర్యంలో గాలింపు చర్యలు కొనసాగాయని చెప్పుకొ చ్చారు. యువకులు మృతిచెందడం అత్యంత బాధాకరమని అన్నారు.



మృతుల కుటుంబాలకు హోం మంత్రి అనిత ప్రగాఢ సానుభూతి తెలిపారు.కాగా, యువకుల మృతి పట్ల బాధిత కుటుంబాలకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరుతూ వారి బంధువులు జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. వారి నిరసనతో పెనుగల్లు జాతీయ రహదారిపై కిలోమీటర్ల మేర వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.

గ్రామస్థాయిలోనూ కూటమి బలపరిచే అభ్యర్థులనే గెలిపించాలి

అమరావతి, :గ్రామస్థాయి ఎన్నికలను నాయకులు తేలిగ్గా తీసుకోవద్దని పార్టీ నేతలకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పంచాయ తీలతో పాటు 23 పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై టీడీపీ ముఖ్యనేతలతో శనివారం చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్రస్థాయిలో నేతల్ని తీర్చిదిద్దేందుకు ఈ ఎన్నికలు మంచి అవకాశమని సీఎం అన్నారు. కేంద్రం, రాష్ట్రం, పురపాలికలు, జిల్లా పరిషత్తుల్లో ఎన్డీయేనే ఉందని అన్నారు. పట్టణ, పరిషత్ ఎన్నికల్లో కూటమికి చారిత్రక విజయాన్ని ఇచ్చినట్లే, కూటమి బలపరిచే అభ్యర్థులనే సర్పంచులుగా గెలిపించాలని సీఎం చంద్రబాబు కోరారు. గ్రామస్థాయిలోనూ కూటమి బలపరిచే అభ్యర్థులు గెలవాలన్నారు. అప్పుడే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు సజావుగా సాగుతాయని చంద్రబాబు స్పష్టం చేశారు. నాలుగు నగరపాలక సంస్థలు, 19 పురపాలక సంఘాలు, నగర పంచాయతీలకు జరిగే ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థులు తిరుగులేని విజయం సాధించాలని దిశానిర్దేశం చేశారు.పుర, పరిషత్తు ఎన్నికల్లో కూటమికి ప్రజలు చరిత్రాత్మక విజయాన్ని కట్టబెట్టారని చంద్రబాబు పేర్కొన్నారు. 94 మున్సిపాలిటీలు, 3235 వార్డులు, 575 జడ్పీటీసీలు, 7,500కు పైగా ఎంపీటీసీ స్థానాల్లో కూటమి బలపరిచిన అభ్యర్థులు విజయభేరి మోగించారన్నారు. ఈవీఎం, బ్యాలెట్, పోస్టల్ బ్యాలెట్ ఇలా ఏ విధానమైనా కూటమిదే హవా అని చంద్రబాబు స్పష్టం చేశారు. "గతం కంటే 25 శాతం ఓటు



బ్యాంకు పెరిగింది. ఉద్యోగులంతా కూటమి ప్రభుత్వం వైపే నిలబడ్డారు. సుమారు 7 జిల్లాల్లో క్లీన్‌స్వీప్ చేశాం. అనకాపల్లి, మార్కాపురం జిల్లాల్లో 100 శాతం స్ట్రైక్‌రేట్ సాధించాం" అని చంద్రబాబు తెలిపారు. వైఎస్సార్సీపీ చేసిన తప్పుడు ప్రచారాల్ని ప్రజలు నమ్మలేదన్నారు.గొడవలకు పోవద్దని సూచన: త్వరలో జరిగే 23 పట్టణ ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థులు తిరుగులేని విజయం సాధించాలన్నారు. స్థానిక ఎన్నికల్లో విద్యావంతులు, యువతకు అవకాశంమిచ్చామని గుర్తుచేశారు. ప్రజల మనోభావాల ప్రకారం పని చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో చెడ్డ పేరు తెచ్చుకోవద్దని సూచించారు. గొడవలకు పోవొద్దన్న చంద్రబాబు కొందరు హింసనే నమ్ముకుంటారని, కూటమి మాత్రం ప్రజాస్వామ్యాన్ని నమ్ముతుందని అన్నారు. అధికారాన్ని మంచి చేయడానికి, ప్రజలకు దగ్గర కావడానికి ఉపయోగించుకోవాలని నిర్దేశించారు.ప్రజల మనోభావాలకు తగ్గట్లు పనిచేస్తే: తమ మనోభావాలకు తగ్గట్టు పనిచేసే నాయకులతో ప్రజలు ఉంటారని చంద్రబాబు తెలిపారు. మంచి చేయడానికి, ప్రజలకు దగ్గరవడానికి అధికారాన్ని ఉపయోగించాలని అన్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల్లో గెలిచినవారు క్రియాశీలకంగా పనిచేయాలన్నారు. రాబోయే 30 ఏళ్లకు ఉపయోగపడేలా నాయకత్వాన్ని నిర్మించుకుందాం అని చంద్రబాబు శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

'తుపాన్లతో 4.61 లక్షల హెక్టార్లలో పంట నష్టం' - వివరాలు వెంటనే నమోదు చేయాలి

అమరావతి:అర్నబ్, మురసు తుపాన్ల వల్ల దెబ్బతిన్న పంట నష్టాల నమోదును వేగవంతం చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నా యుడు అధికారులను ఆదేశించారు. అర్హులైన ఒక్క రైతు కూడా మిగిలిపోకుండా ఎన్యుమ రేషన్ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. రెండు తుపాన్ల ప్రభావంతో రాష్ట్రంలో మొత్తం 4,61,194 హెక్టార్లలో వ్యవసాయ పంటలు దెబ్బతిన్నాయని అధికారులు మంత్రికి వివరించారు.అర్నబ్ తుపానుతో భారీ నష్టం : అర్నబ్ తుపానుతో 3,27,843 హెక్టార్లలో పంట నష్టం జరిగింది. 5,23,136 మంది రైతులపై ప్రభావం పడింది. ఈ తుపాను వల్ల వ్యవసాయ పంటలకు ఏకంగా రూ. 2,392.84 కోట్ల నష్టం వాటిల్లినట్లు అధికారులు వెల్లడించారు. మురసు తుపానుతో 1,33,351 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. 1,86,269



మంది రైతులపై ప్రభావం పడింది. 29,960 హెక్టార్లలో నష్టం : రెండు తుపాన్లతో కలిపి 29,960 హెక్టార్లలో ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లింది. అర్నబ్ తుపాను ఉద్యాన పంటల నష్టాల ఎన్యుమరేషన్ 99.24 శాతం పూర్తయింది. కానీ, మురసు తుపాను నష్టాల నమోదు మాత్రం 32.77 శాతమే పూర్తయిందని అధికారులు తెలిపారు. దీనిపై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు.మురసు నష్టాల నమోదును వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది కొరత ఉంటే వెంటనే భర్తీ చేసి, నష్టపో యిన ప్రతి రైతును గుర్తించాలని సూచిం చారు. నష్టాల నమోదు పూర్తయిన వెంటనే పరిహారం అందేలా చర్యలు తీసుకుంటా మని అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు.

స్థానిక ఎన్నికల్లో ఓటమిని అంగీకరించలేకనే మాపై జగన్ అండ్ కో అసత్య ఆరోపణలు

నంద్యాల జిల్లా , నవంబరు 15 :



వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి (తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటమిని అంగీకరించలేక కూటమి ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. జగన్ అండ్ కో ఆధారాలు లేని ఆరోపణలతో ప్రజల్లో గందరగోళం సృష్టి ంచడాన్ని ఇప్పటికైనా మానుకోవాలని మంత్రి హితవు పలికారు. వైసీపీ నుంచి పోటీ చేసేం దుకు కనీసం అభ్యర్థులు కూడా ముందుకు రాని పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు.స్థానిక ఎన్నికలపై దిశానిర్దేశం..పంచాయతీ ఎన్నికలపై వైసీపీ నేతలు చేస్తున్న అసత్య ప్రచారాలను మంత్రి తీవ్రంగా ఖండించారు. (ఆదివారం) నంద్యాల జిల్లాలోని కొలిమిగుండ్లలో మండల ఎన్డీఏ కూటమి ముఖ్య నాయకులతో పంచాయతీ ఎన్నికల సన్నద్ధతపై మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేడర్‌కు స్థానిక ఎన్నికలపై దిశానిర్దేశం చేశారు. గ్రామస్థాయిలో కూటమి పార్టీల మధ్య సమన్వయం, ఎన్నికల కార్యాచరణపై నాయకులకు మార్గనిర్దేశం చేశారు. కూటమి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేస్తూ పంచాయతీ ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.పంచాయతీ ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థులదే విజయం..మున్సిపల్, పరిషత్ ఎన్నికల్లో సాధించిన అఖండ విజయాన్ని పంచాయతీ ఎన్నికల్లోనూ పునరావృతం చేస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. పంచాయతీ ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థులదే విజయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో భయాందోళనలు సృష్టించేందుకు వైసీపీ ప్రయత్నిస్తోందని దుయ్యబట్టారు.

సాంకేతిక ఆవిష్కరణల్లో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి: రాజ్‌నాథ్ సింగ్



న్యూ ఢిల్లీ అధునాతన సాంకేతికతను వినియోగించుకునే దేశంగా కాకుండా కీలక రంగాల్లో నూతన ఆవిష్కరణలు చేస్తూ ప్రపంచానికి నాయకత్వం వహించే స్థాయికి భారత్ ఎదగాలని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆదివారం పిలుపునిచ్చారు. దేశ భద్రతా సన్నద్ధత, ఆత్మనిర్భరత (స్వయం సమృద్ధి) కోసం దేశంలోని 'నాన్-డిస్ట్రక్టివ్ టెస్టింగ్' (చీణు) వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరముందని ఆయన నొక్కి చెప్పారు. నాన్-డిస్ట్రక్టివ్ ఎవాల్యుయేషన్, ఎనేబ్లింగ్ టెక్నాలజీస్‌పై జరిగిన 36వ వార్షిక సదస్సు, ఏరోస్పేస్‌లో నాన్-డిస్ట్రక్టివ్ టెస్టింగ్‌పై జరిగిన 15వ అంతర్జాతీయ సింపోజియంను ఉద్దేశించి వర్చువల్‌గా ప్రసంగించారు."ఆధునిక తనిఖీ సాంకేతికతలలో దేశీయ సామర్థ్యాలను పెంపొందించడం ఎంతో అవసరం. ముఖ్యంగా నాణ్యత ప్రమాణాలను ప్రోత్సహించడం, వ్యూహాత్మక రంగాల్లో పరీక్ష ఫలితాల కచ్చితత్వం, విశ్వసనీయత, సమగ్రతను కాపాడుకోవాల్సిన అవసరముంది. ఇందుకోసం ప్రత్యేక సెన్సార్లు, మూల్యాంకన పరికరాలు, సంబంధిత సాఫ్ట్‌వేర్‌లలో మన స్వదేశీ సామర్థ్యాలను బలోపేతం చేసుకోవాలి. అలాగే, రక్షణ రంగాల్లో దేశీయ సామర్థ్యాలను అభివృద్ధి చేయడం చాలా అవసరం."- రాజ్?నాథ్ సింగ్?, రక్షణమంత్రి'పరికరాలను విడదీయకుండా వాటి లోపాలను గుర్తించాలి'శస్త్రచికిత్స అవసరం లేకుండా మానవ శరీరంలోని సమస్యలను అల్ట్రాసౌండ్, ఎక్స్‌రేలు ఎలా గుర్తిస్తాయో, పరికరాలను విడదీయకుండా వాటి అంతర్గత లోపాలను గుర్తించేందుకు చీణు సాంకేతికత ఉపయోగపడుతుందని రాజ్?నాథ్? పేర్కొన్నారు. భారత రక్షణ వ్యవస్థలను ఆధునీకరిస్తున్న తరుణంలో ప్రతి విడిభాగం నాణ్యతతో ఉండాలని నొక్కి చెప్పారు. బయటకు కనిపించని లోపాల వల్ల పరికరాల జీవితకాలం తగ్గడమే కాకుండా, కీలక సమయాల్లో ఆపరేషన్ల విజయానికి ముప్పు వాటిల్లవచ్చని హెచ్చరించారు.'నాణ్యత అనేది జాతీయ భద్రతతో ముడిపడిన అంశం'ఒక దేశ పురోగతి కేవలం అది అభివృద్ధి చేసే సాంకేతికతలపైనే కాకుండా, అది నిర్మించే వ్యవస్థల నాణ్యత, విశ్వసనీయత, భద్రతపై కూడా ఆధారపడి ఉంటుందని రాజ్?నాథ్? సింగ్ నొక్కి చెప్పారు. భారత రక్షణ వ్యవస్థలు మరింత అధునాతనంగా మారుతున్నందున, తయారీలో ప్రతి దశలోనూ అత్యున్నత నాణ్యత, విశ్వసనీయత ప్రమాణాలను అందుకోవాలని అన్నారు. క్షిపణులు, యుద్ధ విమానాలు, నౌకలు, అంతరిక్ష నౌకల తయారీలో నాణ్యత కేవలం నిబంధన మాత్రమే కాదని, అది జాతీయ భద్రతతో ముడిపడిన అంశమని ఆయన స్పష్టం చేశారు. రక్షణ రంగంలో స్వయం సమృద్ధి సాధించడం కేవలం ఆర్థిక లక్ష్యం కాదని, అదొక వ్యూహాత్మక అవసరమని పేర్కొన్నారు. ఇందుకోసం ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేటు తయారీదారులు, స్టార్టప్‌లు, మీవీజులు ఇందులో కీలక పాత్ర పోషించాలని సూచించారు.'భద్రతా అవసరాలకు అనుగుణంగా సామర్థ్యాలను మెరుగుపరుచుకోవాలి'వేగంగా మారుతున్న భౌగోళిక వాతావరణానికి అనుగుణంగా అడుగులు వేయాల్సిన అవసరముందని రక్షణమంత్రి సూచించారు. ఇందుకోసం స్వదేశీ ఆయుధాలు, ప్లాట్‌ఫారమ్‌లు, సహాయక వ్యవస్థలు అన్ని వేళలా అత్యున్నత స్థాయి విశ్వసనీయతను, పనితీరును అందించాలని అన్నారు.

సీఎం సభలో మాట్లాడనివ్వలేదని మైక్ విసిరి కొట్టి, పోడియం పడేసిన ఎమ్మెల్యే



ఉత్తరాఖండ్: ఉత్తరాఖండ్‌లోని పితోరాగఢ్ జిల్లాలో శనివారం నిర్వహించిన ప్రతిష్ఠాత్మక జౌల్జీబీ జాతరలో తీవ్ర రాజకీయ దుమారం చెలరేగింది. వేదికపై మాట్లాడేందుకు తనకు అవకాశం ఇవ్వలేదంటూ ఆగ్రహంతో ఊగిపోయిన ధార్చుల నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే హరీశ్ సింగ్ ధామి మైక్‌ను విసిరికొట్టడం తీవ్ర చర్చనీయాంశమైంది.శనివారం జౌల్జీబీ జాతరకు ముఖ్య అతిథిగా హాజరైన ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి కార్యక్రమాన్ని ప్రారంభించి, కొంత సమయం తర్వాత అక్కడి నుంచి వెళ్లిపోయారు. సీఎం వెళ్లిపోయిన వెంటనే కాంగ్రెస్ ఎమ్మెల్యే హరీశ్ సింగ్ ధామి తన మద్దతుదారులతో కలిసి వేదికపైకి చేరుకుని గందరగోళం సృష్టించారు.జాతరకు అధ్యక్షుడిగా ఉన్న తనకు ముఖ్యమంత్రి సమక్షంలో మాట్లాడేందుకు అవకాశం ఇవ్వలేదని ఎమ్మెల్యే హరీశ్ సింగ్ ధామి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఆ తర్వాతైనా మాట్లాడేందుకు ప్రయత్నించగా నిర్వాహకులు మైక్‌ను ఆపేశారని ఆరోపిస్తూ, ఆగ్రహంతో మైక్‌ను విసిరికొట్టారు. అంతటితో ఆగకుండా వేదికపై ఉన్న పోడియాన్ని, కుర్చీలను కింద పడేసి రాష్ట్ర ప్రభుత్వంపై, సీఎం పుష్కర్ సింగ్ ధామిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎమ్మెల్యే హరీశ్ సింగ్ ధామి వేదికపై రసాభాస సృష్టించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ఘటనపై భారతీయ జనతా పార్టీ తీవ్రంగా స్పందించింది. బాధ్యతాయుతమైన ఎమ్మెల్యే స్థానంలో ఉన్న వ్యక్తి బహిరంగ వేదికపై ఈ విధంగా ప్రవర్తించడం సిగ్గుచేటని దీజీూ నేతలు మండిపడ్డారు

యూపీ ఎన్నికల్లో కాంగ్రెస్ 181 సీట్లు అడుగుతోంది: అఖిలేశ్ యాదవ్



ఉత్తరప్రదేశ్: వచ్చే ఏడాది ఉత్తరప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ కలిసి పోటీచేయాలని నిర్ణయించుకున్నాయి. అయితే విపక్ష కూటమిలో సీట్ల పంపకాల వ్యవహారం వివాదాస్పదంగా మారే అవకాశం కనబడుతోంది. యూపీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఏకంగా 181 అసెంబ్లీ స్థానాలను కోరుతున్నట్లు ఎస్పీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్ వెల్లడించారు. మొత్తం 403 స్థానాలున్న ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో దాదాపు సగం సీట్లు కాంగ్రెస్ అడుగుతున్నట్లు ఆయన పేర్కొన్నారుకాంగ్రెస్ అన్ని సీట్లు అడుగుతున్నప్పటికీ అఖిలేశ్ మాత్రం సానుకూల వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్‌తో తమ సంబంధాలు బాగున్నాయని, బీజేపీని ఓడించేందుకు ఇండియా కూటమి కలిసే పోరాడుతుందని అఖిలేశ్ ధీమా వ్యక్తం చేశారు. ఢిల్లీలో జరిగిన హిందుస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో అఖిలేశ్ యాదవ్ పాల్గొన్నారు. యూపీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎన్ని స్థానాలు కోరుతోందని అఖిలేశ్‌ను ప్రశ్నించగా.. ఆయన 181 సీట్లు అడుగుతోందని జవాబిచ్చారు. అఖిలేశ్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ కూడా స్పందించింది. నవంబర్ 17న సమాజ్‌వాదీ పార్టీతో సీట్ల పంపకాలపై చర్చలు ప్రారంభించనున్నట్లు వెల్లడించింది ఉత్తరప్రదేశ్ రాజకీయాల్లో ఒకప్పుడు కాంగ్రెస్ బలమైన శక్తిగా ఉండేది . ఈ ఫలితాలతో రాష్ట్రంలో తమ బలం పెరిగిందని కాంగ్రెస్ భావిస్తోంది. అందుకే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎక్కువ స్థానాల్లో పోటీ చేయాలని ప్రయత్నిస్తోంది.

వలస కార్మికులందరూ తిరిగి రండి.. బెంగాల్ సీఎం పిలుపు



బెంగాల్ : పొట్టకూటి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లిన కార్మికులు తిరిగి రావాలని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి పిలుపునిచ్చారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా అమలవుతున్న వీబీ జీ రామ్ జీ పథకం కింద కార్మికులందరికీ 125 రోజుల పాటు కచ్చితంగా ఉపాధి కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. 'ఇప్పుడు వీబీ జీ రామ్ జీ పథకం అమలవుతోంది. దీని కింద కార్మికులకు కచ్చితంగా ఉపాధి కల్పిస్తాం. కాబట్టి ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లిన కార్మికులంతా తిరిగి బెంగాల్‌కు రండి. సొంత రాష్ట్రంలో పని చేసుకుంటూ కుటుంబంతో కలిసి ఉండండి' అంటూ సువేందు అధికారి పేర్కొన్నారు. (బుధవారం) పంచాయతీ శాఖ సమావేశానికి హాజరైన ఆయన.. వలస కార్మికుల కోసం ఈ పిలుపునిచ్చారు.పంచాయతీ శాఖ సమావేశంలో బెంగాల్ సీఎం మాట్లాడుతూ.. వీబీ జీ రామ్ జీ పథకంలో రాష్ట్రవ్యాప్తంగా 22 కోట్ల పనిదినాలను నమోదు చేసే దిశగా పనిచేస్తున్నామని అన్నారు. కేంద్రం ఇచ్చిన ఈ టార్గెట్‌ను తాము త్వరలోనే అందుకుంటామని ఆయన ధీమాగా చెప్పారు. అలాగే ఈ పథకం కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సంయుక్తంగా రూ.12,000 కోట్ల నిధులు కేటాయించాయని వివరించారు. ఇప్పటి వరకు బెంగాల్‌లో 65.62 లక్షల పని దినాలు నమోదు చేశామని వెల్లడించారు.

సిద్దు స్టింగ్ వీడియో కేసులో కుమారస్వామి సహాయకుడి విచారణ



కర్ణాటక :కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి సిద్దరామయ్యను లక్ష్యంగా చేసుకుంటూ స్టింగ్ వీడియోలను ప్రసారం చేసిన కేసులో కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమార స్వామి కార్యాలయంతో సంబంధం ఉన్న మీడియా కన్సల్టెంట్ ప్రజ్వల్ ప్రసాద్‌ను బెంగళూరు సెంట్రల్ క్రైం బ్రాంచ్ (సీసీబీ) సైబర్ క్రైం పోలీసులు ప్రశ్నించారు. ప్రసాద్ మంగళవారం సీసీబీ ప్రధాన కార్యాలయానికి వచ్చి పోలీసుల ముందు హాజరయ్యాడు. విచారణకు హాజరు కావాలని పోలీసులు అంతకుముందు అతనికి నోటీసు పంపారు. ముందస్తు బెయిల్ పొందడానికి ముందు నిందితుడు తప్పించుకోవడంతో పోలీసులు ఆ నోటీసులు జారీ చేశారు. స్టింగ్ వీడియోల కేసులో ప్రసాద్ పాత్రతో పాటు అతని వెనుక ఎవరు ఉన్నారో గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు. సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేయడానికి ఉపయోగించిన మొబైల్ ఫోన్‌ను ఢిల్లీలో కొన్నారని, అక్కడే కుమారస్వామి అధికారిక నివాసంలో ప్రసాద్‌కు ఆ ఫోన్ ఇచ్చారని బెంగళూరు పోలీస్ కమిషనర్ సీమంత్ కుమార్ సింగ్ తెలిపారు.



Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email:prajaabalamnews@gmail.com